సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం | 29 ఆగస్టు 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 308
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం భాద్రపదం మాసం షష్ఠి సా.5.41 వరకు, స్వాతి ఉ.10.32 వరకు, వర్జ్యం సా.4.46 నుంచి 6.31 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.15 నుంచి 9.07 వరకు తిరిగి మ.12.32 నుంచి 1.23 వరకు

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



- 705 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్
- 211 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- డాలరుతో రూపాయి మారకం విలువ 87.63

5 లో

## పత్తిపై దిగుమతి పన్ను రద్దు



- రైతు - వినియోగదారులు ఇద్దరికీ లాభం
- కేంద్ర సర్కారు సంచల నిర్ణయం
- డిసెంబర్ 31, 2025 వరకు మినహాయింపు ఉంటుందని ప్రకటన

6 లో

### విదేశీ విద్యార్థుల నెత్తిన ట్రంప్
# మరో పిడుగు

- చదువు కోసం అమెరికాలో నాలుగేళ్లకు మించి ఉండొద్దు
- వీసాల జారీకి సోషల్ మీడియా వెట్టింగ్‌ను కఠినంగా అమలు
- ఎక్స్ఛేంజ్ విజిటర్లకు డ్యూరేషన్ ఆఫ్ స్టే వెసులుబాటు
- పరిమిత కాల నివాస అనుమతితో కూడిన వీసాల మంజూరుకు ప్రతిపాదనలు



6 లో

అమెరికాలో చదువుల కోసం ప్రయత్నిస్తున్న, అగ్రరాజ్యంలో ఉంటున్న విదేశీ విద్యార్థులపై మరో పిడుగు పడింది. ఇప్పటికే వీసాల జారీకి సోషల్ మీడియా వెట్టింగ్‌ను కఠినంగా అమలుచేస్తోన్న అగ్రరాజ్యం.. తాజాగా మరో మార్పు తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. విద్యార్థులు , ఎక్స్ఛేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీ చేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను ఆవిష్కరించింది.

### వాణిజ్యం యుద్ధం
# ఆరంభం



6 లో

- అమెరికా టారిఫ్‌లపై స్పందించిన ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్
- ఇది భారత్‌కు ఒక మేల్కొలుపు కావాలని వ్యాఖ్య
- అమెరికాతో మన సంబంధాలు స్పష్టంగా దెబ్బతిన్నాయని వెల్లడి
- ఒక్క దేశంపైనే ఆధారపడటం సరికాదంటూ కీలక సూచన
- ట్రంప్ ప్రభుత్వం భారత్‌నే లక్ష్యంగా చేసుకుందని ఆరోపణ

### పునరంకితమవుతున్న
# అణగారిన వర్గాలు



6 లో

- ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన అందిస్తున్న ప్రతిఫలాలు
- మహిళలు, యువత గౌరవాన్ని రెట్టింపు చేసిందని ప్రధాని ప్రశంసలు
- జన్ ధన్ యోజన 11 సంవత్సరాల వేడుకలు
- తన హర్షాతిరేకాలను ఎక్స్‌లో పోస్టు చేసిన ప్రధాని మోడీ

## భారత్‌పై ట్రంప్ సుంకాల ప్రభావం స్వల్పమే

- ఇతర దేశాల వస్తు,సేవలతో భారతీయ ఉత్పత్తులు పోటీపడటం కష్టతరం
- ట్రంప్ సుంకాల ప్రభావంపై నివేదికను విడుదల చేసిన ఆర్థిక వ్యవహారాల విభాగం



6 లో

### బెంగాలీ భాష లేకపోతే జాతీయ గీతం
# ఏ భాషలో రాసేవారు

- నేను బతికున్నంత వరకు ప్రజల ఓటు హక్కును హరించనివ్వను
- ఈసీ తమ అధికారులను భయపెడుతోందని ఆరోపణ
- కోల్కతాలో టీఎంసీ విద్యార్థి విభాగం చేపట్టిన ర్యాలీలో ప్రసంగించిన సీఎం మమతా బెనర్జీ



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ప్రతి కుటుంబానికి
# ఫ్యామిలీ కార్డు

- త్వరలో పాపులేషన్ పాలసీ... స్కీమ్‌ల రీ-డిజైన్
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి
- ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ స్కీమ్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



2 లో

రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామ్లీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు.

### అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ
# ఫించన్ అందాలి

- జిల్లా జువనైల్ జస్టిస్ కమిటీలు ఏర్పాటు
- అర్హత ఉండి ఫెన్షన్ రాలేదంటే కలక్టర్లదే బాధ్యత : సీఎస్



2 లో

రాష్ట్రంలో అర్హతగల ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఫించన్ అందించాలని ఎక్కడైనా అర్హత ఉండి ఫించన్ రాలేదని ఫిర్యాదు వస్తే అందుకు సంబంధిత జిల్లా కలక్టరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు.

### దివ్యాంగుల పింఛన్లపై
# వైసీపీ అసత్య ప్రచారాలు



- దేశంలో ఎక్కడాలేని విధంగా రూ. 33 వేల కోట్లతో 65 లక్షల మందికి పింఛన్లు
- ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కూటమి అమలు చేస్తోంది
- మంత్రి లోకేష్ హామీ ప్రకారమే మెగా డిఎస్సీతో పోస్టుల భర్తీ
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

వివరాలు-2లో

## అంతా ఇంతే!




రెండు ఫ్యామీలట సార్, రెండు కార్డులిస్తారా అని అడుగుతున్నారు

### ఓట్లను దొంగిలిస్తే బిహార్
# ప్రజలు ఊరుకోరు

- వారందరికీ తోడుగా నేనుంటా
- లోక్‌సభ ఎన్నికలు, హరియాణా ఎన్నికల్లో కూడా ఓట్ల చోరీ
- కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడింది
- సీతామఢీలో జరిగిన ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



బీజేపీ, ఎన్నికల సంఘం ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు ఊరుకోరని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. బిహార్ ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేదల పేర్లు తొలగించారని పేర్కొన్నారు. ఓట్ల చోరీ జరిగిందని నిరూపించేందుకు భవిష్యత్తో మరిన్ని ఆధారాలు చూపిస్తానని చెప్పారు.

### పెన్షన్లపై వైసీపీది
# అనవసర రాద్ధాంతం

- అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించం
- పార్టీని బతికించుకోడానికి వైసీపీ నాయకులు అబద్ధాలు ప్రచారం
- పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు
- పెనుకొండలో టీడీపీ కార్యాలయ నిర్మాణం
- ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన మంత్రి సవిత



2 లో

అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించే ప్రసక్తే లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. పెనుకొండ నియోజక వర్గంలోని రొద్దం మండలం పెదమంతురు పంచాయతీ పి.రొప్పాల గ్రామంలో రూ.2 కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ చేశారు.

### కార్యకర్తలు, వీర మహిళల
# త్యాగాలను మరువ వద్దు

- సంస్థాగతంగా పార్టీని బలోపేతలం చేయండి
- జనసేన లెజిస్లేటివ్ పార్టీ మీటింగ్‌లో 3 తీర్మానాల ప్రతిపాదన
- ఉప ముఖ్యమంత్రి, జన సేనాని పవన్ కళ్యాణ్



2 లో

రిజిస్టర్డ్ పార్టీ నుంచి రికగ్నైజ్డ్ పార్టీగా ఘన విజయంతో ఎదిగాం. ఇందుకు కార్యకర్తలు, వీర మహిళల త్యాగాలు మననం చేసుకుంటూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు క్షేత్ర స్థాయిలో శక్తి వంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. గురువారం విశాఖలో ఏర్పాటు చేసిన జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకే సేనతో సేనాని కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

# ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు



● త్వరలో పాపులేషన్ పాలసీ... స్కీంల రీ-డిజైన్ ● అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి ● ఫ్యామిలీ బెనిఫిట్ మానిటరింగ్ స్కీమ్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రతీ కుటుంబ సంక్షేమం, కనీస అవసరాలు తెలుసుకునేలా క్షేత్రస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్ట పరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఫ్యామ్లీ బెనిఫిట్ మానిటరింగ్ వ్యవస్థపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలను సంతృ్‌ప్తి స్థాయిలో అందించాలి. అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించాలి. ప్రతి కుటుంబానికి ఒక ఫ్యామిలీ స్కోరు కేటాయించాలి. ఆయా కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న ప్రయోజనాలపై పారదర్శకంగా ఉండాలి. దీని కోసం ఫ్యామిలీ కార్డును తీసుకురండి. ప్రతి కుటుంబానికి ఆ ఫ్యామిలీ కార్డు అందించాలి. ప్రభుత్వ పథకాలను ఆ ఫ్యామిలీ కార్డులో పొందుపర్చడంతో పాటు... పూర్తి వివరాలు ఆ కార్డులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అంతే కాకుండా... కుటుంబంలో ఎంత మంది ఉంటే.. వారందరికీ ఆ కార్డును ఇస్తే.. ఆధార్ కార్డు తరహాలో వారి అవసరాలకు ఉపయోగించుకుంటారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి. అని సీఎం సూచించారు.

**సమాచార అనుసంధానమే కీలకం :**

క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద పూర్తి స్థాయిలో ఉండాలి. ప్రతి శాఖకు సంబంధించిన సమాచారాన్ని క్రోడీకరించుకోవాలి.. వాటిని అనుసంధానం చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలం. పదే పదే డేటా గురించి, డేటా అనుసంధానం గురించి మాట్లాడ్డానికి బలమైన కారణం ఉంది. క్షేత్ర స్థాయికి సంబంధించిన పక్కా సమాచారం ప్రభుత్వం వద్ద ఉంటే.. దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చు. ఇప్పుడు సోషల్ రీ-ఇంజినీరింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. బీసీ, ఎస్సీల్లో ఉన్న కొన్ని కులాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వారికి లబ్ధి అందడం లేదు. ఓసీల్లో కూడా ఇంకా ఆర్థికంగా వెనుకబడి వారున్నారు. వారి అవసరాలను గుర్తించాలి. అలాంటి వారిని గుర్తించాలన్నా... వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపాలన్నా... సమాచారం అవసరం. రాజకీయంగా పార్టీ యంత్రాంగం నుంచి నేను చేయాల్సింది చేస్తున్నాను. వారిని ఆర్థికంగా, సామాజికంగా ఆదుకోవాలంటే ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పని చేయాలి. దాని కోసమే సమాచారాన్ని అనుసంధానించే అంశం మీద ఫోకస్ పెట్టాలని చెబుతున్నాను. అని చంద్రబాబు వెల్లడించారు.

**ఉమ్మడి కుటుంబాలే ఆస్తి :** ప్రజలే ఆస్తి. వారి ద్వారానే రాష్ట్రాభివృ్‌ద్ధి, దేశాభివృ్‌ద్ధి. జనాభా పెరిగితే... సంపద పెరిగే రోజులు వచ్చాయి. ఇది కొనసాగాలంటే.. చక్కటి కుటుంబ వ్యవస్థ ఉండాలి. కలిసి ఉంటే కలదు సుఖం అనే మన సంస్కృ్‌తిని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. కానీ ప్రభుత్వ పథకాల కోసం కుటుంబాలు విడిపోయే పరిస్థితి కొన్ని చోట్ల కనిపిస్తోంది.

అలా జరగడం బాధాకరం. ప్రతి కుటుంబ సంతోషాన్ని కోరుకుంటున్న ప్రభుత్వమిది. పథకాల కోసం కుటుంబాలు విచ్ఛిన్నమయ్యే పరిస్థితిని తప్పించాలని భావిస్తున్నాం. దీని కోసం పాపులేషన్ పాలసీని త్వరలో తెస్తాం. అధికారులు ఆ దిశగా కసరత్తు చేయాలి.

ఉమ్మడి కుటుంబాలు ఉంటే.. పథకాలు రావనే ఆందోళన లేకుండా ఉండేందుకు అవసరమైతే ప్రభుత్వ సంక్షేమ పథకాలను రీ-డిజైన్ చేస్తాం. లబ్దిదారులకు మరింత మేలు చేకూర్చడంతోపాటు... కుటుంబాలు విడిపోకుండా చూస్తాం. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉల్లి క్వింటా రూ.1200



● రైతుల నుంచి కొనుగోలు చేయనున్న ప్రభుత్వం ● ఉల్లి రైతులు నష్ట పోకూడదు...కష్ట పడకూడదు ● కొనుగోలు చేసిన ఉల్లిని రైతు బజార్లకు తరలించండి ● ఉల్లి రైతుల ఇబ్బందులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. గురువారం నుంచే క్వింటాకు రూ.1200 చెల్లించి ఉల్లిని కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై గురువారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, మార్కెటింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలు ఏ మేరకు ఉన్నాయనే అంశంపై చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఉల్లి పంటకు సంబంధించిన క్రయ విక్రయాలపై అంశంపై చర్చించారు. ఉల్లి పంట దెబ్బ తిన్న కారణంగా.. మహారాష్ట్ర ఉల్లి పంట ఎక్కువగా ఉన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు తెలిపారు. వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉందని సీఎంకు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లల్లో అద్దెకు తీసుకుని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉ ల్లి కొ ో ట ు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు.. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి. అని ముఖ్యమంత్రి అన్నారు.

**రైతు బజార్ల ఆధునీకరణకు చర్యలు**

రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సీఎం మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలని సూచించారు. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలని అన్నారు. దీనిపై సీఎం మాట్లాడుతూ రైతు బజార్లను నెక్ట్స లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 2-3 ఎకరాల భూమిని వినియోగించుకుని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు.. ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయి. అని సీఎం అన్నారు.

# దివ్యాంగుల పింఛన్లపై వైసీపీ అసత్య ప్రచారాలు

● దేశంలో ఎక్కడాలేని విధంగా రూ. 33 వేల కోట్లతో 65 లక్షల మందికి పింఛన్లు ● ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను కూటమి అమలు చేస్తోంది ● మంత్రి లోకేష్ హామీ ప్రకారమే మెగా డిఎస్సీతో పోస్టుల భర్తీ ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



అద్దంకి: దివ్యాంగులకు ఇచ్చే పింఛన్ల విషయంలో వైసీపీ నేతలు అసత్యాలు చెబుతూ విష ప్రచారం చేస్తున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అద్దంకి నియోజకవర్గంలో గురువారం నాడు మంత్రి గొట్టిపాటి వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు అభివృ్‌ద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న రోడ్లను ప్రారంభించారు. ముందుగా జార్లపాలెం చెరువుకొమ్ముపాలెం తారురోడ్డును రూ. కోటి వ్యయంతో నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లు, అలాగే అద్దంకి కొణికి రోడ్డు నుంచి దాసుల కాలనీ వరకు రూ.30 లక్షల సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం 35 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... గత 15 నెలల్లో అభివృ్‌ద్ధి అంటే ఏంటో కూటమి ప్రభుత్వం చూపించిందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అమలు చేయకుండా వదిలేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తోందన్నారు. దివ్యాంగుల పింఛన్ల విషయంలో అసలైన లబ్ధిదారులకు నష్టం కలిగేలా వైసీపీ నేతలు అసత్యాలతో విష ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పింఛన్లపై తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అర్హులైన దివ్యాంగులు ఎవరికీ పింఛన్లు ఆగలేదని, ఎవరివీ తొలగించలేదని స్పష్టం చేశారు. పింఛన్ల పెంపు విషయంలో రూ.2 వేల నుంచి రూ.3 వేల పెంచడానికి జగన్ కు 5 ఏళ్లు పట్టిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఒక్క సంతకంతోనే రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెన్షన్ పెంచారని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి రూ.33 వేల కోట్లతో పింఛన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఇంత పెద్ద సంఖ్యలో పింఛన్లను పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇప్పటికే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం, స్త్రీ శక్తి వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి పేదలకు ఐదు రూపాయిలకే పౌష్టిక ఆహారం అందిస్తున్నామన్నారు. మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ ప్రకారం మెగా డీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఫించన్ అందాలి

● జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీలు ఏర్పాటు ● అర్హత ఉండి ఫెన్షన్ రాలేదంటే కలక్టర్లదే బాధ్యత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో అర్హతగల ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా ఫించన్ అందించాలని ఎక్కడైనా అర్హత ఉండి ఫించన్ రాలేదని ఫిర్యాదు వస్తే అందుకు సంబంధిత జిల్లా కలక్టరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ స్పష్టం చేశారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు,భుగర్భ జలాలు,పియం కుసుమ్ పధకానికి భూ సంబంధిత అంశాలు,పింఛన్లు, జిల్లా జువెనైల్ జస్టిస్ కమిటీల ఏర్పాటు వాటి అమలు, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సంబంధిత అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. ముందుగా పింఛన్లు పంపిణీపై సిఎస్ మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్కరికీ తప్పనిసరిగా పెన్షన్ అందేలా చూడాలని కలెక్టర్లుకు స్పష్టం చేశారు.ప్రతినెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు,జిల్లా,మండల ప్రత్యేక అధికారులు తప్పక పాల్గొనాలని ఆదేశించారు.పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకుని అర్హత గలవారందరికీ తప్పనిసరిగా ఫించన్ అందేలా చూడలాని అర్హత ఉన్నా ఫించన్ రాలేదని మీడియా,సోషల్ మీడియా లేదా మరే ఇతర మార్గాల్లోనైనా ఫిర్యాదులు వస్తే అందుకు ఆయా జిల్లా కలక్టర్లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని సిఎస్ విజయానంద్ పునరుద్ఘాటించారు.

# పెన్షన్లపై వైసీపీది అనవసర రాద్ధాంతం

● అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించం ● పార్టీని బతికించుకోడానికి వైసీపీ నాయకులు అబద్ధాలు ప్రచారం ● పంచాయతీ కేంద్రాల్లో ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటు ● పెనుకొండలో టీడీపీ కార్యాలయ నిర్మాణం ● పి.రొప్పాలలో రూ.2 కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణం ● ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన మంత్రి సవిత



పెనుకొండ/శ్రీసత్యసాయి : అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించే ప్రసక్తే లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని మండిపడ్డారు. పెనుకొండ నియోజక వర్గంలోని రొద్దం మండలం పెదమంతురు పంచాయతీ పి.రొప్పాల గ్రామంలో రూ.2 కోట్లతో పీహెచ్సీ భవన నిర్మాణానికి మంత్రి సవిత భూమి పూజ చేశారు. అనంతరం అదే గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, సీఎం చంద్రబాబునాయుడు నేతృ్‌త్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందేలా పాలన సాగిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మంటపాలకు ఉచిత విద్యుత్ కూడా అందజేస్తున్నామన్నారు. ప్రజాభీష్టం మేరకు సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని మంత్రి సవిత కొనియాడారు.

**అర్హుల పెన్షన్లు తొలగించడం లేదు**

అర్హులైన దివ్యాంగుల పెన్షన్లు తొలగించడంలేదని మంత్రి సవిత తెలిపారు. వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని, పార్టీని బతికించుకోడానికి ఆ పార్టీ నాయకులు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. త్వరలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కూడా అందజేయనున్నామని, ఇప్పటికే రేషన్ కార్డులు అందజేశామని మంత్రి సవిత తెలిపారు.

**ప్రతి పంచాయతీలోనూ ఎన్టీఆర్ విగ్రహం**

నియోజక వర్గంలో ఉన్న ప్రతి పంచాయతీ కేంద్రంలోనూ అన్న ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగానే అన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు కూడా భూమి పూజ చేశామన్నారు. సోమందేపల్లిలో ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృ్‌ష్ణ చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. పెనుకొండలో ప్రస్తుతం తన సొంత నిధులతో అన్న క్యాంటీన్ ను నిర్వహిస్తున్నానని, త్వరలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. నియోజక వర్గ కేంద్రం పెనుకొండలో టీడీపీ కార్యాలయం నిర్మించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**త్వరలో కందుకూరు పల్లి నుంచి చెనుకొండపల్లి రహదారికి భూమి పూజ**

రాష్ట్రంలో అభివృ్‌ద్ధి పరుగులు పెడుతోందని, నియోజక వర్గంలోనూ పెద్ద ఎత్తున అభివృ్‌ద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి సవిత తెలిపారు. రొద్దం మండలంలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. రూ.2 కోట్లతో పీహెచ్సీ భవనాన్ని నిర్మించబోతున్నామన్నారు. తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నామని, రెండు తాగునీటి బోర్లు కూడా మంజూరు చేశామని వెల్లడించారు. మండల కేంద్రంలో బీసీ కమ్యూనిటీ హాల్, అదనంగా మరో బీసీ హాస్టల్ ను కూడా నిర్మింబచోతున్నట్లు తెలిపారు. త్వరలో కందుకూరు పల్లి నుంచి చెనుకొండపల్లి రహదారి నిర్మించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించి భూమి పూజ కూడా త్వరలో చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు అభివృ్‌ద్ధి కార్యక్రమంలో పాల్గొనడానికి మంత్రి సవితకు పి.రొప్పాల గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగవరం పోర్టుకు చేరిన10,350 మెట్రిక్ టన్నుల యూరియా



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ శాఖ్ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు ప్రోక శుభ్వార్త తెలిపారు. యూరియా సరఫరా విషయంపై కేంద్ర వ్యవసాయ ఎరువుల రసాయనిక మంత్రితో మాట్లాడటంతో నేడు రాష్ట్రానికి 10,350 మెట్రిక్ టన్నుల యూరియా గంగవరం పోర్టునకు చేరుకుంటున్నదని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనకు సత్వరమే సానుకూలంగా స్పందించి రాబోయే సెప్టెంబర్ నెల 6 వ తేదీనాడు రావలసిన యూరియా సరుకును వారం ముందుగానే రాష్ట్రానికి సరఫరా చేసినందుకు కేంద్రానికి మంత్రి అచ్చెన్న్ ప్రత్యేక కృ్‌తజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో త్ర్విత్గిన యూరియా రాష్ట్రానికి చేరుకుంటుంద్ని అన్నారు. ఇండియన్ పొటాష్ లిమిటెడ్ ( ఐ పి యల్) కంపెనీ ద్వారా ఈ ఎరువులను గంగవరం పోర్టులో దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు . రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ పంటల సాగు పరిస్థితి, వాటి దశలను బట్టి యూరియా అవ్సాల్ను శాస్త్రీయంగా బేరీజు చేసుకుంటూ,ప్రణాళిక బద్ధంగా అత్యంత అవసరం ఉన్న ప్రాంతాల్కు, తక్షణ పంట అవసరాలకు అనుగుణంగా మాత్రమే ,వ్యవసాయ అధికారుల పూర్తి పర్యవేక్షణలో రైతులకు యూరియా ను సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ క్మీష్న్ డిల్లీ రావుకు మంత్రి ఆదేశించారు. సెప్టెంబర్ నెల మొదటి వారంలో కాకినాడ పోర్ట్ కు సుమారు మరొక 25000 మెట్రిక్ టన్నుల యూరియాకు తక్కువ కాకుండా సరఫరాకు కేంద్రం హామీ ఇచ్చిందని మంత్రి తెలిపారు . రైతులు యూరియా సరఫరా విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఈ ఖరీఫ్ సీజన్ కి యూరియా పుష్కలంగా లభిస్తుందని హామీ ఇచ్చారు . రైతులు వారి పంట తక్షణ అవసరాలకు మాత్రమే యూరియాను కొనుగోలు చేయాలని, వచ్చే రబీ సీజన్ కు ముందుస్తు కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని రైతుల్ను మంత్రి విజ్ఞ్సి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువులను ఇతర రాష్ట్రాలకు , పక్కదారి మళ్ళకుండా,అధిక ధరలకు అమ్మకుండా , నిఘా ఎన్ఫోర్స్మెంట్ ను మరింత కట్టుదిట్టం చేసి ,కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు . ప్రతి జిల్లాలో కలెక్టర్ , ఎస్పీల్ ఆధ్వర్యంలో వ్యవసాయ , పోలీసు ,విజిలెన్స్ ,రెవెన్యూ ,పరిశ్రమల అధికారులతో సంయుక్త టీమ్ లను ఏర్పరిచి తనిఖీలను చేస్తున్నామని తెలిపారు.

## అమరావతిపై దుష్ప్రచారం తగదు

సదస్సులో నిపుణుల అభిప్రాయం




విజయవాడ : అమరావతిపై జరుగుతున్న తప్పుడు ప్రచారం రాష్ట్ర సమగ్రాభివృ్‌ద్ధికి ఆటంకం కలిగిస్తోందని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. గురువారం విజయవాడలోని శ్రీరామ ఫంక్షన్ హాల్‌లో సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అమరావతిపై అబద్ధపు ప్రచారం భావప్రకటన స్వేచ్ఛ అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వక్తగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టీ. సునీల్ చౌదరి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన భావప్రకటన స్వేచ్ఛతో పాటు దానికి సంబంధించిన బాధ్యతలను కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అబద్ధపు వార్తల ద్వారా సమాజంలో విద్వేషాలు రాకూడదని, పత్రికా రంగంలో విలువలను నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని సూచించారు. ముట్నూరి కృ్‌ష్ణారావు, నార్ల వెంకటేశ్వరరావు, సి. రాఘవాచారి, ఎబికె ప్రసాద్ వంటి ప్రముఖులు పాటించిన విలువలు నేటి జర్నలిజంలో మరిచిపోతున్నాయన్న ఆవేదన వ్యక్తం చేశారు. సభకు అధ్యక్షత వహించిన సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కి రాజధాని అవసరం ఏర్పడిందని, అప్పుడు అమరావతిని రాజధానిగా ప్రకటించినప్పుడు ఎవరూ అభ్యంతరం చెప్పలేదన్నారు. అయితే 2019 తర్వాత అమరావతిపై దుష్ప్రచారం మొదలైందని, వర్షాలతో మునిగిపోయిందనే తప్పుడు ప్రచారం కూడా ఇప్పుడు కొనసాగుతోందని విమర్శించారు. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో అబద్ధపు ప్రచారం చేయడం రాజ్యాంగ పరిమితులకు విరుద్ధమని స్పష్టం చేశారు. నీటిపారుదల నిపుణుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వర్షాలు, వరదలు సహజసిద్ధమని, కేరళ, చెన్నై, హైదరాబాదు, బెంగళూరు వంటి నగరాల్లో కూడా ఇలాంటి సమస్యలు వస్తాయని అన్నారు. అమరావతి ప్రాంతంలో వర్షపు నీటిని నిల్వ చేసుకోవడానికి ఆనకట్టలు, ప్రాజెక్టులు నిర్మించడం అవసరమని సూచించారు.

## కార్యకర్తలు, వీర మహిళల త్యాగాలను మరువ వద్దు




సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి : రిజిస్టర్డ్ పార్టీ నుంచి రికగ్నైజ్డ్ పార్టీగా ఘన విజయంతో ఎదిగాం. ఇందుకు కార్యకర్తలు, వీర మహిళల త్యాగాలు మననం చేసుకుంటూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు క్షేత్ర స్థాయిలో శక్తి వంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. గురువారం విశాఖలో ఏర్పాటు చేసిన జనసేన లెజిస్లేటివ్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకే సేనతో సేనాని కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున జన సైనికులు 30 నాటి సభకు తరలివస్తున్నారని వారికి 14నెలల కూటమి పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో సభ్యులతో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై చర్చ చేపట్టారు. జనసేన పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాలలో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను ఆరా తీసిన పార్టీ అధ్యక్షులు ఎన్నో పోరాటాలు చేసి అడ్డంకులు అధిగమించి బలమైన శక్తిగా ఎదిగామని, ఇందుకు మనకు అండగా నిలిచి, కేసులు ఎదుర్కొన్న కార్యకర్తలు, వీర మహిళల త్యాగాలను విస్మరించవద్దు అని హితవుపలికారు. ఈ సందర్భంగా గతంలో విశాఖ వచ్చినప్పుడు అప్పటి ప్రభుత్వం సృష్టించిన అడ్డంకులు, నోవోటెల్ లో నిర్బంధం, పార్టీ నాయకుల అరెస్టు ప్రస్తావన, ఆ రోజు బీచ్ రోడ్డులో ఓ మహిళ తన మూడేళ్ల బిడ్డతో అర్ధరాత్రి సంఘీభావంగా కూర్చొన్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్యేలు, ఎంపీలతో వేరు వేరుగా ప్రత్యేకంగా సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టత, ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయం, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు తదితర అంశాలపై చర్చించారు. అదే సమయంలో శాసన సభ్యులు, ఎంపీలపై తన దృష్టికి వచ్చిన సర్వే ఫలితాలపై కూడా జనసేనాని చర్చించినట్టు సమాచారం. అనంతరం జనసేన లెజిస్టేటివ్ పార్టీ సమావేశంలో మూడు తీర్మానాలను ప్రతిపాదించారు. ప్రతి కార్యకర్తకు ఎమ్మెల్యే స్థాయి నేతలు అండగా ఉండాలని, ప్రతిపక్ష వైసీపీ పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న ఫేక్ ప్రచారాలను దీటుగా ఎదుర్కోవాలని అదే విధంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని తీర్మానించారు.



మనలోని లోపాలను
ఎత్తి చూపేవాడే
నిజమైన మిత్రుడు.
- చాణక్యుడు



చిరునవ్వును మించిన
అందం, వినయాన్ని
మించిన ఆభరణం
మరొకటి లేదు.
- మదర్ థెరిసా



వినడానికి కటువుగా ఉన్నా...... మీ గురించి వాస్తవాలు చెప్పే వారి సలహాలు తీసుకోండి. - స్వామి వివేకానంద



# ఫాస్ట్ ట్రాక్‌లో పారిశ్రామిక ప్రాజెక్టులు పూర్తవ్వాలి

- ఏరో స్పేస్, ఐటీ, ఇంధనం, ఫుడ్ ప్రాసెసింగ్, ఎంఎస్ఎంఈ రంగాల్లో పెట్టుబడులు
- రూ.53,922 కోట్ల మేర పెట్టుబడులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టులతో 83,437 మందికి ఉద్యోగ అవకాశాలు
- నవంబర్ 15లోగా ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు
- బిజినెస్ సెంటర్ల తరహాలో పారిశ్రామిక పార్కులతో ఎకో సిస్టం
- 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న పారిశ్రామిక ప్రాజెక్టులు ఫాస్ట్ ట్రాక్ లో పూర్తి కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో త్వరగా అనుమతులిస్తున్నామని... అదే తరహాలో ప్రాజెక్టుల గ్రౌండింగ్ కూడా అంతే వేగంగా జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. సచివాలయంలో గురువారం సీఎం అధ్యక్షతన 10వ పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశమైంది. రూ. 53922 కోట్ల మేర పెట్టుబడులు పెట్టే 30 ప్రాజెక్టులకు సీఎం ఆధ్వర్యంలోని ఎస్ఐపీబీ ఆమోదించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా 83,437 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పాటు అవుతున్న ప్రాజెక్టుల పురోగతిపై ఇక నుంచి ప్రతీ నెలా సమీక్షస్తానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుల్లో స్థితిగతులపై క్షేత్రస్థాయిలో మంత్రులు కూడా పరిశీలించాలని సీఎం స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ అనుమతులిచ్చిన ప్రాజెక్టుల వివరాలను, ఉత్పత్తి ప్రారంభించేందుకు ఎంత సమయం పట్టిందన్న అంశాలను విశ్లేషించాలని సీఎం సూచించారు. ఏ ప్రాజెక్టు అయినా ఆలస్యం అవుతుంటే సంబంధిత సంస్థల ప్రతినిధులతో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేసేలా చూడాలన్నారు.

రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని.. అధికారులు కూడా అదే వేగంతో పనిచేయాలని సూచించారు. మహింద్రా ఈవీ వాహనాల ఉత్పత్తి ప్లాంట్ ను ఏపీలో ఏర్పాటు చేసేలా తానే స్వయంగా సంప్రదిస్తున్నానని.. దీనికి అనుగుణంగా అధికారులూ స్పందించాలని సీఎం అన్నారు.

**ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలదే ప్రధాన భూమిక**

వ్యవసాయ ఆధారిత రాష్ట్రమైన ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలే కీలకమని.. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపుతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇవి ప్రధాన భూమిక పోషిస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్టీకల్చర్ హబ్ గా రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు పుష్కలంగా అవకాశాలున్నాయని అన్నారు. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అధికారులు ప్రముఖ కంపెనీలతో సంప్రదింపులు చేయాలని సీఎం సూచించారు. చిత్తూరు, అన్నమయ్య తదితర జిల్లాల్లో స్థానికంగా ఉన్న మ్యాంగో ప్రాసెసింగ్ పరిశ్రమల వల్లే రైతులకు ఎక్కువ ఇబ్బంది లేకుండా చూడగలిగామని అన్నారు. పొరుగున తమిళనాడు, కర్ణాటకలలో ఈ తరహా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు లేవన్నారు.

**బిజినెస్ సెంటర్ల తరహాలో ఎంఎస్ఎంఈ పార్కులతో ఎకోసిస్టం :** రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించిన ప్రాంతాల్లో మినహా మిగతా నియోజకవర్గాల్లో 3 నెలల్లో ఈ పార్కులు అందుబాటులోకి రావాలన్నారు. ఈ పారిశ్రామిక పార్కులన్నీ బిజినెస్ సెంటర్లలా చేసి.. ఒక ఎకో సిస్టంను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతులు, భూ యజమానుల్ని కూడా ఈ పారిశ్రామిక పార్కుల్లో భాగస్వాములను చేయాలని సీఎం స్పష్టం చేశారు. తద్వారా వారికి ఆదాయం వచ్చేలా చేయాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో మెగా, మీడియం స్థాయిలో పారిశ్రామిక పార్కులను నియోజకవర్గాల వారీగా మ్యాపింగ్ చేయాలని ఆదేశించారు. ఈ పారిశ్రామిక పార్కులకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లను అనుసంధానించటంతో పాటు వాటికి ప్రామాణిక మార్గదర్శకాలను నిర్దేశించాలన్నారు. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో ఆర్టీజిహెచ్ ద్వారా జరిగే కార్యకలాపాలను సమీక్షించాలని సీఎం సూచించారు. మరోవైపు రాష్ట్రంలోని ఆటోనగర్ లలో రెడ్, ఆరెంజ్ కేటగిరీ పరిశ్రమలకు తదుపరి అనుమతులు రాకపోవటంపై సమీక్షించిన సీఎం దీనికి తగిన కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఏపీకి పరిశ్రమలు రావటం

**10వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన ప్రాజెక్టులు**

1. మథర్ డెయిరీ లిమిటెడ్ రూ.427 కోట్లు పెట్టుబడులు, 180 మందికి ఉద్యోగాలు, చిత్తూరు జిల్లా. 2.ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్ రూ.786 కోట్ల పెట్టుబడులు, 1000 మందికి ఉద్యోగాలు, చిత్తూరు జిల్లా. 3. అపోలో టైర్స్ రూ.1110 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు, చిత్తూరు జిల్లా.

4. స్కై రూట్ ఎరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.400 కోట్ల పెట్టుబడులు, 300 మందికి ఉద్యోగాలు, తిరుపతి. 5. హెచ్ఎఫ్‌సీఎల్ రూ.1197 కోట్ల పెట్టుబడులు, 870 మందికి ఉద్యోగాలు, మడకశిర. 6.వరాహ ఆక్వా ఫార్మ్స్ రూ.32 కోట్ల పెట్టుబడులు, 3,500 మందికి ఉద్యోగాలు, అనకాపల్లి. 7.జె.కుమార్ ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.237 కోట్ల పెట్టుబడులు, 5000 మందికి ఉద్యోగాలు, విశాఖపట్నం. 8.అలీప్ సంస్థ, రూ.45 కోట్ల పెటు

టబడులు, 2,500 మందికి ఉద్యోగాలు, చిత్తూరు. 9.ఇఫ్కో కిసాన్ సెజ్ రూ.870 కోట్ల పెట్టుబడులు, 25,000 మందికి ఉద్యోగాలు, నెల్లూరు. 10.ధీరూభాయ్ అంబానీ గ్రీన్ టెక్ పార్క్ రూ.1843 కోట్ల పెట్టుబడులు, 19,000 ఉద్యోగాలు, కృష్ణపట్నం. 11.ఎన్.కామ్ వైజాగ్ హోటల్ రూ.178 కోట్ల పెట్టుబడులు, 250 మందికి ఉద్యోగాలు, భోగాపురం. 12.మంజీరా హాస్పిటాలిటీ, రూ.276 కోట్ల పెట్టుబడులు, 225 మందికి ఉద్యోగాలు, అమరావతి. 13.శ్రీ వెంకటేశ్వర లాడ్జి రూ.96 కోట్ల పెట్టుబడులు, 300 మందికి ఉద్యోగాలు, మంత్రాలయం. 14.సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ) రూ.1500 కోట్ల పెట్టుబడులు, 950 మందికి ఉద్యోగాలు, కొలిమిగుండ్ల, నంద్యాల జిల్లా. 15.సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రూ.800 కోట్లు, 200 మందికి ఉద్యోగాలు, రామగిరి, ముత్తవకుంట్ల, సత్యసాయి జిల్లా. 16.సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా రూ.2000 కోట్లు పెట్టుబడులు, 320 మందికి ఉద్యోగాలు, అనంతపురం. 17.సెరెంటికా రెన్యూవబుల్స్ ఆఫ్ ఇండియా రూ.2,400 కోట్ల పెట్టుబడులు, 380 మందికి ఉద్యోగాలు, కర్నూలు. 18.హెక్సా ఎనర్జీ బీహెచ్ ఫైవ్ ప్రైవేట్ లిమిటెడ్, రూ.1,200 కోట్ల పెట్టుబడులు, 400 మందికి ఉద్యోగాలు, కడప. 19.రెఫెక్స్ సోలార్ ఎస్పీవీ ఫైవ్ లిమిటెడ్, రూ.480 కోట్ల పెట్టుబడులు, 345 మందికి ఉద్యోగాలు, శ్రీ సత్యసాయి జిల్లా. 20.బ్రైట్ ఫ్యూచర్ పవర్ లిమిటెడ్, రూ.3,286 కోట్ల పెట్టుబడులు, 440 మందికి ఉద్యోగాలు, అనంతపురం.

21.నవయుగ ఇంజనీరింగ్ లిమిటెడ్, రూ.15,455 కోట్ల పెట్టుబడులు, 8,400 మందికి ఉద్యోగాలు, పాడేరు. 22.చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్, రూ.15,050 కోట్ల పెట్టుబడులు, 8,400 మందికి ఉద్యోగాలు, కడప. 23.సిర్మా ఎస్జీఎస్ టెక్నాలజీ రూ.1595 కోట్ల పెట్టుబడులు, 2,170 మందికి ఉద్యోగాలు, నాయుడుపేట. 24.హిందాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ రూ.586 కోట్ల పెట్టుబడులు, 613 మందికి ఉద్యోగాలు, కుప్పం. 25.బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్, రూ.485 కోట్ల పెట్టుబడులు, 500 ఉద్యోగాలు, అనకాపల్లి.

26 అదాని విల్మర్ లిమిటెడ్, రూ.578 కోట్లు, 285 మందికి ఉద్యోగాలు, నెల్లూరు జిల్లా. 27.టైరోమెర్ టెక్నాలజీ లిమిటెడ్, రూ.85 కోట్లు పెట్టుబడులు, 120 మందికి ఉద్యోగాలు, చిత్తూరు. 28.ర్యామ్ శీ బయో ప్రైవేట్ లిమిటెడ్, రూ. 356 కోట్ల పెట్టుబడులు, 600 ఉద్యోగాలు, కడప జిల్లా. 29.శ్రీ సర్వారాయా షుగర్స్ లిమిటెడ్, రూ.161 కోట్ల పెట్టుబడులు, 189 మందికి ఉద్యోగాలు, కోనసీమ. 30.పట్టాభి అగ్రోఫుడ్స్, రూ.408 కోట్ల పెట్టుబడులు, 500 మందికి ఉద్యోగాలు, కాకినాడ.

## ELECTRONICS MART INDIA LIMITED

CIN-L52605TG2018PLC126593

**నమోదిత కార్యాలయం:** డో.నం.6-1-91, షాప్ నెం. 10, గ్రౌండ్ ఫ్లోర్, టెలీఫోన్ భవన్ తరువాత సెక్రటేరియల్ రోడ్, సైఫాబాద్, హైదరాబాద్, తెలంగాణ - 500 004, టెలి: 040-23230244

Email: communications@bajajelectronics.in Website: www.electronicsmartindia.com

### సభ్యులకు ఏడవ (7వ) వార్షిక సాధారణ సమావేశం

ప్రియమైన సభ్యులారా,

కంపెనీ యొక్క ఏడవ (07వ) వార్షిక సర్వసభ్య సమావేశం ("**AGM**") గురువారం, 25 సెప్టెంబర్ 2025న మధ్యాహ్నం 12:30 గంటలకు (IST) వీడియో కాన్ఫరెన్స్ ("**VC**") / ఇతర ఆడియో-విజువల్ మీన్స్ ("**OAVM**") ద్వారా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("**MCA**") మరియు SEBI సర్క్యులర్ నంబర్ SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2024/133 మరియు కంపెనీల చట్టం, 2013 ("చట్టం") మరియు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు బహిర్గత అవసరాలు) నిబంధనలు 2015 ("**SEBI లిస్టింగ్ నిబంధనలు**") జారీ చేసిన సర్క్యులర్ నంబర్లు 14/2020, 17/2020, 20/2020, 09/2023, మరియు 09/2024 ప్రకారం AGM నోటీసులో పేర్కొన్న విధంగా వ్యాపార అంశాలను లావాదేవీలు చేయడానికి జరగనుంది.

ఇంటిగ్రేటెడ్ వార్షిక నివేదిక కాపీలు, ఆర్థిక నివేదికలు మరియు AGM నోటీసుతో సహా, కంపెనీ/డిపాజిటరీ పార్టిసిపెంట్(లు)/RTAతో ఈమెయిల్ చిరునామాలు నమోదు చేసుకున్న సభ్యులందరికీ ఇమెయిల్ ద్వారా పంచుకోబడతాయి. ఇంటిగ్రేటెడ్ వార్షిక నివేదిక యొక్క హార్డ్ కాపీని ప్రత్యేకంగా అభ్యర్థించే సభ్యులకు einward.ris@kfintech.com లేదా cs@bajajelectronics.in కు ఈమెయిల్ పంపడం ద్వారా వారి క్లయింట్ ID/ఫోలియో వివరాలతో పాటు అందించబడుతుంది. AGM నోటీసు మరియు ఇంటిగ్రేటెడ్ వార్షిక నివేదిక యొక్క సాఫ్ట్ కాపీ కంపెనీ వెబ్‌సైట్ https://investors.electronicsmartindia.com/, KFin టెక్నాలజీస్ లిమిటెడ్ వెబ్‌సైట్ https://emeetings.kfin-tech.com/ మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్‌లు, అంటే www.nseindia.com వద్ద NSE మరియు www.bseindia.com వద్ద BSE లలో కూడా అందుబాటులో ఉంటుంది.

SEBI, 16 మార్చి 2023 మరియు 03 నవంబర్ 2021 తేదీల సర్క్యులర్‌ల ద్వారా, భౌతిక సెక్యూరిటీలను కలిగి ఉన్నవారు వారి PAN, ఈమెయిల్ చిరునామా, మొబైల్ నంబర్ మరియు బ్యాంక్ వివరాలను అందించడం మరియు కంపెనీలో ఉన్న షేర్లపై నామినేషన్ సౌకర్యాన్ని నమోదు చేసుకోవడం లేదా నిలిపివేసినట్లు ప్రకటించడం తప్పనిసరి చేసింది. కంపెనీ/RTAతో తమ ఈమెయిల్ చిరునామాను నమోదు చేసుకోని భౌతిక రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు, ఇమెయిల్ చిరునామా, వారి ఈమెయిల్ చిరునామాను పేర్కొన్న అభ్యర్థన లేఖ యొక్క సంతకం చేసిన కాపీ మరియు మొబైల్ నంబర్‌తో పాటు స్వీయ-ధృవీకరించబడిన PAN కాపీ, చిరునామా రుజువు మరియు షేర్ సర్టిఫికేట్(ల) కాపీతో సహా KYC వివరాలను నవీకరించడానికి ఫారమ్ ISR-1ని సమర్పించాలని అభ్యర్థించారు. "వ్యక్తిగత ధృవీకరణ" ద్వారా లేదా KFIN టెక్నాలజీస్ లిమిటెడ్ (యూనిట్: ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్), సెలీనియం బిల్డింగ్, టవర్-బి, ప్లాట్ నం 31 & 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ - 500032 లేదా einward.ris@kfintech.com లేదా cs@bajajelectronics.in కు ఈ-సైన్ ద్వారా RTA/కంపెనీకి పోస్ట్ ద్వారా పంపాలి. అందువల్ల, భౌతిక రీతిలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు నోటీసు మరియు ఇంటిగ్రేటెడ్ వార్షిక నివేదికను ఎలక్ట్రానిక్‌గా స్వీకరించడానికి పైన పేర్కొన్న ఫార్మాలిటీలను పూర్తి చేయాలి.

డీమ్యాట్ రూపంలో వాటాలను కలిగి ఉన్న సభ్యులు, తమ ఈమెయిల్ చిరునామాలను నమోదు చేసుకోకపోతే, AGM నోటీసు మరియు ఇంటిగ్రేటెడ్ వార్షిక నివేదికను స్వీకరించడానికి వారి సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్(ల) వద్ద వాటిని నమోదు చేసుకోవాలని అభ్యర్థించబడింది.

AGM ముందు మరియు సమయంలో నోటీసులో పేర్కొన్న అన్ని తీర్మానాలపై ఎలక్ట్రానిక్‌గా ఓటు వేయడానికి సభ్యులకు రిమోట్ ఈ-ఓటింగ్ సౌకర్యం కల్పించబడుతుంది. ఈ-ఓటింగ్ విధానం మరియు పద్ధతికి సంబంధించి సభ్యులకు వివరణాత్మక సూచనలు AGM నోటీసులో నిర్దేశించబడతాయి, ఇది కంపెనీ వెబ్‌సైట్ https://investors.electronicsmartindia.com/లో కూడా అందుబాటులో ఉంటుంది.

పైన పేర్కొన్న సమాచారం కంపెనీ సభ్యులందరి సమాచారం కోసం మరియు పైన పేర్కొన్న విధంగా MCA మరియు SEBI జారీ చేసిన సర్క్యులర్‌లకు అనుగుణంగా జారీ చేయబడుతోంది.

**ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్**
**సం/-**
**రాజీవ్ కుమార్**
**కంపెనీ సెక్రటరీ**

**తేది:** 28 ఆగస్టు 2025
**స్థలం:** హైదరాబాద్

## AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

**అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ | మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|---|
| (Loan A/C No.) 21660000643122, కె ఖాజా, యం షహీన, యం ఖాదర్ వలి | 15-మే-25 | Rs. 2,48,498/- 15-మే-25 నాటికి రెండు లక్షల నలభై ఎనమిది వేల నాలుగు వందల తొంబై ఎనిమిది రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆ మొత్తం ఆస్తి భాగం మరియు పార్శిల్, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జెడ్.పి.పి. పుంగనూరు ఉప జిల్లా, పెద్దపంజాణి మండలం & ఎం.పి.పి. రాయలపేట గ్రామ పంచాయతీ ప్రాంతం, రాయలపేట రెవెన్యూ గ్రామ ఖాతాలు, డ్రై సర్వే నెం. 126/3 మొత్తం విస్తీర్ణం 1.86 సెంట్లు నుండి ఒక విస్తీర్ణం 10 సెంట్లు, రాయలపేట గ్రామ బస్తీ ఖాళీ స్థలం 1760 చదరపు అడుగులు లేదా 195.56 గజాల కొలతల మధ్య ఉన్న ఖాళీ స్థలం పూర్తిగా ఆ స్థలంలో కొత్తగా నిర్మించిన ఆర్‌సిసి ఇంటి తలుపు నెం. 5-77 ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం. 477 విద్యుత్ సేవ నెం. 5234212001452, మరియు ఆ ఇంటిపై ఉన్న అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు. తూర్పు: కామన్ లేన్., పశ్చిమం: మహమ్మద్ షేక్ అరీఫ్ ఖాళీ స్థలం, ఉత్తరం: ఎస్. మోబీనా ఖాళీ స్థలం, దక్షిణం: అమీన్ ఖాళీ స్థలం. | | | |
| (Loan A/C No.) 22660000818512, యం మంజునాథ్, వి అశ్వని | 28-మే-25 | Rs. 3,75,832/- 27-మే-25 నాటికి మూడు లక్షల డెబ్బై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే | 23-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** చిత్తూరు జిల్లా, పలమనేరు ఉప జిల్లా, చిత్తూరు జిల్లా, వెంకటగిరి కోట మండలం మరియు మండలం పరిసత్, జౌనిపల్లి పంచాయతీ, జౌనిపల్లి గ్రామ ఖాతాలు, జౌనిపల్లి గ్రామం గ్రామ కంఠం సర్వే నెం.232/1 సరిహద్దులో ఉన్న ఖాళీ స్థలంలో. తూర్పు - పడమర 30 అడుగులు లేదా 9.144 మీటర్లు: ఉత్తరం - దక్షిణం 43 అడుగులు లేదా 13.106 మీటర్లు, 1290 చదరపు అడుగులు లేదా 143.33 చదరపు గజాల విస్తీర్ణంలో, పూర్తిగా నిర్మించిన స్థలం మరియు ప్రస్తుతం నిర్మించిన ఇంటి తలుపు నెం.1-1-1A1-178, ఆస్తి పన్ను అసెస్‌మెంట్ నెం.178, విద్యుత్ సర్వీస్ నెం. 5622507000910 మరియు దానిపై అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లను నిర్మించడం. 1020 చదరపు అడుగులు లేదా 113.33 చదరపు గజాల ఖాళీ స్థలం. తూర్పు: మునెప్ప ఖాళీ స్థలం, పశ్చిమం: మావతురుకు దారితీసే రహదారి, ఉత్తరం: చిన్న మునెప్ప ఇల్లు, దక్షిణం: శంకర్ రెడ్డి ఇల్లు | | | |
| (Loan A/C No.) 22660001351342, యల్ భూపతి రెడ్డి, యల్ చంద్రకళ | 27-మే-25 | Rs. 5,96,170/- 26-మే-25 నాటికి ఐదు లక్షల తొంబై ఆరు వేల నూట డెబ్బై రూపాయలు మాత్రమే | 23-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కుప్పం సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, వి. కోట మండలం, కొంగటం గ్రామ పంచాయతీ ప్రాంతం, 63. పడిగలకుప్పం రెవెన్యూ గ్రామ ఖాతాలు డ్రై సర్వే నెం.46-3D/2 విస్తీర్ణం 290.4 చదరపు గజాలు లేదా 0.06 సెంట్లు సరిహద్దులో ఉన్నాయి. ఈ నిర్మించిన డోర్ నెం.5-46లో 290.4 చదరపు గజాలు ఖాళీ స్థలం కొలతల మధ్య, అసెస్‌మెంట్ నెం.484 RCC గ్రౌండ్ ఫ్లోర్ తూర్పు-పడమర 39 అడుగులు లేదా 11.89 మీటర్లు, ఉత్తరం-దక్షిణం 18 అడుగులు లేదా 5.48 మీటర్లు 702 చదరపు అడుగులు తూర్పు: ఎల్. మునినారాయణ రెడ్డి భూమి, పశ్చిమం: ఎల్. సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం: ఎల్. సరోజమ్మ భూమి, దక్షిణం: ఇ. కృష్ణ రెడ్డి భూమి | | | |
| (Loan A/C No.) 23660000767385, గద్వాల మధులత, గద్వాల రవి | 28-మే-25 | Rs. 5,96,188/- 27-మే-25 నాటికి ఐదు లక్షల తొంబై ఆరు వేల నూట ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నం. 1653/2 ఇం. నెం.24/206 24వ వార్డు హరిజనవాడ నివాస ప్రాంతం నంద్యాల మునుపాలిటీ & మండలం నంద్యాల జిల్లా నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల నమోదు జిల్లా నంద్యాల జిల్లా కవర్ ఇం. నెం. 24/206 అసెస్‌మెంట్ నెం. 09041701 నం. 1653/2 విస్తీర్ణం 77.77 చ. యార్డ్‌లు బిల్ అప్ ఏరియా Gf+ Ff : 1039.9 చదరపు అడుగులు మొత్తం విస్తీర్ణం 77.77 చ. గజాలు. తూర్పు: 12 లింకులు విస్తృత రాస్తా, పడమర: బాత్ నాగాంజి ఇల్లు, ఉత్తరం: పెద్ద మాతంగి కొండమ్మ ఇల్లు, దక్షిణం: గద్వాల లక్ష్మీదేవి ఇల్లు | | | |
| (Loan A/C No.) 23660000979206, నక్కా సుహాసిని, నక్కా ప్రకాశం | 28-నవంబర్-24 | Rs. 6,75,923/- 13-నవంబర్-24 నాటికి ఆరు లక్షల డెబ్బై ఐదు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం 77 ఇం. నెం 9-255-ఎ 9వ వార్డ్ అసెస్‌మెంట్ నెం 1675 గోవిందపల్లె గ్రామ పంచాయతీ మరియు గ్రామం సిర్వెల్ల మండలం నందాయల్ జిల్లా సిర్వెల్ల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా కవర్ చేయబడింది ఇం. నెం 9-255-ఎ సర్వేనెం 77 విస్తీర్ణం 66.44 చదరపు గజాలు బిల్ట్ అప్ ఏరియా Gf 450 చదరపు అడుగుల కొలతలు తూర్పు నుండి పడమర 23 అడుగులు లేదా 7.015 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 26 అడుగులు లేదా 7.930 మీటర్లు మొత్తం వైశాల్యం విస్తీర్ణం 66.44 చదరపు గజాలు తూర్పు: ప్రవీణ్ ఇల్లు, పశ్చిమం: రాస్తా, ఉత్తరం: రాస్తా, దక్షిణం: మద్దాసు వెంకటయ్య స్థలం | | | |
| (Loan A/C No.) 22660001166331, ముల్లా తాజుద్దీన్, ముల్లా అహ్మద్ బీ, ముల్లా ఖలీల్ | 28-నవంబర్-24 | Rs. 7,42,012/- 13-నవంబర్-24 నాటికి ఏడు లక్షల నలభై రెండు వేల పన్నెండు రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం 215 ఇం. నెం 2-12 బోయలకుంట్ల గ్రామ పంచాయతీ మరియు గ్రామం సిర్వెల్ల మండలం నంద్యాల జిల్లా సిర్వెల్ల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా ఇం. నెం 2-12 సర్వే నెం 215 ద్వారా కవర్ చేయబడింది 135 చదరపు గజాల విస్తీర్ణం 985.8 చదరపు అడుగులు తూర్పు: ముల్ లా గౌస్ మొహిద్దీన్ స్థలం, పశ్చిమం: షేక్ జాకీర్ బాషా బేస్మెంట్, ఉత్తరం: సిసి రోడ్, దక్షిణం: కుల్సుమ్ రహీం ఇల్లు | | | |
| (Loan A/C No.) 23660001619258, సుబ్బగల్ల బాల సుబ్బన్న, సుబ్బగల్ల మనోహరమ్మ | 28-నవంబర్-24 | Rs. 7,45,966/- 13-నవంబర్-24 నాటికి ఏడు లక్షల నలభై ఐదు వేల తొమ్మిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఇంటి నెం. 5-69 ఆస్తి నంద్యాల జిల్లాలో ఉంది నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా చాబోలు గ్రామం నంద్యాల మండలం మరియు జిల్లా పరిమితుల పరిధిలో ఈ క్రింది వివరాలతో ఉంది. సర్వే నెం. 212 విస్తీర్ణం 80.03 చదరపు గజాలు కొలతలు తూర్పు నుండి పడమర వరకు 14.7 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు 49 అడుగులు ఇంటి కొలతలు తూర్పు నుండి పడమర వరకు 14.7 అడుగులు ఉత్తరం నుండి దక్షిణం వరకు 36 అడుగులు తూర్పు వరకు: సుబ్బగల్ల సతీష్ కుమార్ ఇల్లు, పడమర వరకు: కడియం పెద్ద దస్తగిరి ఇల్లు, ఉత్తరం వరకు: సిసి రోడ్, దక్షిణం వరకు: కడియం పెద్ద దస్తగిరి స్థలం | | | |
| (Loan A/C No.) 24660000114404, దూదేకుల అక్బర్, దూదేకుల హుసేనమ్మ | 28-మే-25 | Rs. 8,96,832/- 27-మే-25 నాటికి ఎనిమిది లక్షల తొంబై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం. 566A ఇం. నెం. 276-340-6-1 27వ వార్డ్ అసెస్‌మెంట్ నెం. 1017027565 నంద్యాల మునిసిపాలిటీ & మండలం నంద్యాల జిల్లా నంద్యాల సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల జిల్లా ద్వారా కవర్ చేయబడింది నం. 27/340-6-1 అసెస్‌మెంట్ నెం. 1017027565 సర్వే నెం. 566A విస్తీర్ణం Ac. 0-01 సెంట్లు లేదా 48.4 చదరపు గజాలు నిర్మించబడిన ప్రాంతం Gf+ 2: 1000 చదరపు అడుగులు కొలత: తూర్పు - పడమర వైపు 59 లింకులు. ఉత్తరం - దక్షిణం వైపు 17 లింకులు. మొత్తం వైశాల్యం Ac. 0-01 సెంట్లు లేదా 48.4 చదరపు గజాలు. తూర్పు: 18 లింక్‌లు ప్రవేశం మరియు ఎగ్రెస్ కోసం విస్తృత రాస్తా, పశ్చిమం: వడ్డే తిరుపాలు మరియు ఇతర ప్రాంతాలకు రాస్తా, ఉత్తరం: షేక్ ఇదర్వలీ స్థలం, దక్షిణం: దూదేకులే చిన్న కాసిం సైట్ | | | |
| (Loan A/C No.) 21630000008509, మేద కుమారి, మేద శ్రీహరి, మేద వెంకటేశ్వర రావు | 13-నవంబర్-24 | Rs. 6,47,548/- 14-అక్టోబర్-24 నాటికి ఆరు లక్షల నలభై ఏడు వేల ఐదు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** కృష్ణా జిల్లా విస్సన్నపేట సరో విస్సన్నపేట మండలం తాటగుంట్ల గ్రామ పంచాయతీ ప్రాంతం తాటగుంట్ల గ్రామం R.s. నెం. 84/17 ఈ ప్రాంతంలో 387.2 చదరపు గజాల ఆస్తి ఉంది, అన్ని సౌలభ్య హక్కులతో తూర్పు: రోడ్డు 69 లింకులు, పశ్చిమం: కొక్కెరగడ్డ లక్ష్మయ్య స్థలం 69 లింకులు, ఉత్తరం: బుజ్జం సుశీల స్థలం 110 లింకులు, దక్షిణం: కార్యనిర్వాహక స్థలం 122 లింకులు | | | |
| (Loan A/C No.) 23660000072543, కొంద్రు హరి బాబు, కొంద్రు నాగమణి, కొంద్రు పద్మ | 21-జనవరి-25 | Rs. 4,63,576/- 16-జనవరి-25 నాటికి నాలుగు లక్షల అరవై మూడు వేల ఐదు వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఐటెమ్ నెం.1. డో.నెం. 567/996 కోసం నం. A-షెడ్యూల్ ఉన్న స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్: 42.-0 చదరపు గజాల విస్తీర్ణం, డోర్ నెం. 17/111A నూజ్వీడు, నూజివీడు మండలం, నూజివీడు సబ్-రిజిస్ట్రీ, కృష్ణ జిల్లా కింది సరిహద్దుల లోపల Rs 457. ఐటెమ్ నెం. 2. షెడ్యూల్ బి, డోర్ నెం. Bని కలిగి ఉన్న స్థిరాస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ డాక్యుమెంట్ నెం. 755/1996 కోసం షెడ్యూల్: 45-0 చదరపు గజాల విస్తీర్ణం, డోర్ నెం. 17/111A నూజివీడు, కొత్తపేట, నూజివీడు మునిసిపాలిటీ నూజివీడు సబ్-రిజిస్ట్రీ, కృష్ణ జిల్లా సమీపంలోని డోర్ నెం. 17/111A వద్ద ఉన్న 45-0 చదరపు గజాల విస్తీర్ణం, పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మరియు 87-0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. గజాలు మరియు కొత్తగా నిర్మించిన RCC రూఫ్డ్ షీట్ దానిలో అన్ని సౌకర్యాలతో కుడివైపు. తూర్పు: 5 అడుగుల వెడల్పు ఉమ్మడి మార్గం, పశ్చిమం: మద్దిరాల కోటమ్మ ఆస్తికి స్వంత మార్గం, ఉత్తరం: ఇల్లు, స్థలం మద్దిరాల కోటమ్మ, దక్షిణం: బోజా మల్లిఖార్జునరావు స్థలం | | | |
| (Loan A/C No.) 23660002403557, పంజగుల రామ, పంజగుల వెంకటరావు | 29-మార్చి-25 | Rs. 7,49,674/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల నలభై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 145-2 చదరపు గజాలు R.S.No 201/3Aలో, డోర్ నెం.5-7 వద్ద ఉంది, వీరపనేని గూడెం గ్రామం, వీరపనేని గూడెం పంచాయత్, గన్నవరం మండలం, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, కింది సరిహద్దులలో: పై సరిహద్దులలో మొత్తం 145 చ.మీ. అన్ని సౌలభ్య హక్కులతో యార్డ్‌లు. తూర్పు: కొదమల కమల ఆస్తి, పడమర: శ్రీరాములు నాని నిష్పత్తి, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మానుగంటి శ్రీనివాస్ ఆస్తి | | | |
| (Loan A/C No.) 23660001291813, ముద్రబోయిన దుర్గాప్రసాద్, ముద్రబోయిన వరలక్ష్మీ | 04-ఏప్రియల్-25 | Rs. 8,80,562/- 26-మార్చి-25 నాటికి ఎనిమిది లక్షల ఎనభై వేల ఐదు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 230-0 చదరపు గజాల R. S. No. 201/3Aలోని గజాలు డోర్ నంబర్ 5-145 వద్ద వీరపనేని గూడెం గ్రామం వీరపనేని గూడెం పంచాయతీ గన్నవరం మండలం గన్నవరం శ్రీ కృష్ణ జిల్లా కింది పరిధిలో ఉంది. ఎగువ సరిహద్దులలో మరియు 230-0 చదరపు విస్తీర్ణంలో. అన్ని సౌలభ్య హక్కులతో యార్డ్‌లు. తూర్పు: జలసూత్రం నాగరాజు ఆస్తి కొంత విస్తీర్ణం మరియు జలసూత్రం సురేష్ కొంత విస్తీర్ణం, పశ్చిమం: పంచాయితీ రోడ్డు, ఉత్తరం: గుర్రం కృష్ణ ఆస్తి, దక్షిణం: పంచాయతీ రోడ్డు | | | |
| (Loan A/C No.) 22660001375177, గుండల నారాయణ, గుండల విమల | 29-ఏప్రియల్-25 | Rs. 7,30,850/- 25-ఏప్రియల్-25 నాటికి ఏడు లక్షల ముప్పై వేల ఎనిమిది వందల యాభై రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆ మొత్తం భాగం మరియు స్థిరాస్తి పార్శిల్ 97-22 చదరపు గజాల విస్తీర్ణంలో లేదు, R.S.No.53/2 & 53/6లో, నుగొండపల్లి గ్రామంలో, ఆగిరిపల్లి మండలం, నూజివీడు-సబ్-రిజిస్ట్రీ, ఏలూరు జిల్లా వద్ద, కింది వాటి లోపల, పైన పేర్కొన్న సరిహద్దులలో మరియు 97-22 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని సౌలభ్య హక్కులతో. తూర్పు: 12-0 అడుగుల వెడల్పు విక్రేత వదిలిపెట్టిన ఉమ్మడి మార్గం, పశ్చిమం: మిగిలిన విక్రేత స్థలం, ఉత్తరం: మిగిలిన విక్రేత స్థలం, దక్షిణం: తోమ్మంద్రు వీరస్వామి భూమి | | | |
| (Loan A/C No.) 23630000075837, వల్లభనేని రవికిరణ్, వల్లభనేని శాంతి | 29-ఏప్రియల్-25 | Rs. 14,17,491/- 25-ఏప్రియల్-25 నాటికి పద్నాలుగు లక్షల పదిహేడు వేల నాలుగు వందల తొంబై ఒక్క రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** నూజివీడు మండలం నూజివీడు సబ్ రిజిస్ట్రీ ఏలూరు జిల్లా పోలసానిపల్లి గ్రామం పోలసానిపల్లి పంచాయతీ వద్ద ఉన్న 240-00 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంతం తూర్పున అన్ని సౌకర్య హక్కులతో 340-0 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది: ముక్కా సుబ్బారావు ఇల్లు, పశ్చిమం: మార్గం మరియు రామాలయం ఆలయం, ఉత్తరం: ముక్కా గోపాలరావు ఇల్లు, దక్షిణం: సిసి రోడ్ | | | |
| (Loan A/C No.) 24660000741733, అజ్మీర శివ, అజ్మీర దేవి | 08-మే-25 | Rs. 7,41,310/- 08-మే-25 నాటికి ఏడు లక్షల నలభై ఒక్క వేల మూడు వందల పది రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 387-2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న R S నెం. 85/2, డోర్ నెం. 5-46 వద్ద ఉంది. వెదురుబీడం గ్రామం వెదురుబీడం పంచాయతీ మైల వరం మండలం మైల వరం సబ్ రిజిస్ట్రీ ఉత్తరప్రదేశ్ జిల్లా. పేర్కొన్న సరిహద్దుల లోపల మరియు అన్ని సౌలభ్య హక్కులతో 387-2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది. తూర్పు: రోడ్డు, పడమర: చందవతు నానిక్య ఆస్తి, ఉత్తరం: అన్మిర బాలాజీ ఆస్తి, దక్షిణం: చందవతు నానిక్య ఆస్తి | | | |
| (Loan A/C No.) 23660001983841, షేక్ ఆరిఫ్, షేక్ హబీబ్ | 29-ఏప్రియల్-25 | Rs. 10,33,746/- 25-ఏప్రియల్-25 నాటికి పది లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R S నం. 167/4 లో 121-0 చదరపు గజాల విస్తీర్ణం డోర్ నెం. 16-3 నదీమ్ తిరువూరు రెవెన్యూ గ్రామం తిరువూరు పంచాయతీ తిరువూరు మమదళ్ తిరువూరు సబ్ డి ఎన్టిఆర్ జిల్లా పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మరియు అన్ని సౌలభ్య హక్కులతో 121.0 చదరపు గజాల విస్తీర్ణం తూర్పు: షేక్ పర్వానా బేగం ఇంటి స్థలం, పశ్చిమం: షేక్ సుల్తాన్ మొహమ్మద్ ఇంటి స్థలం, ఉత్తరం: ఉమ్మడి మార్గం, దక్షిణం: బడుగు సుబ్బారావు ఇంటి స్థలం | | | |
| (Loan A/C No.) 24630000038556, దేవబత్తిన కొండలరావు, దేవబత్తిన పద్మావతి | 29-ఏప్రియల్-25 | Rs. 5,08,517/- 25-ఏప్రియల్-25 నాటికి ఐదు లక్షల ఎనిమిది వేల ఐదు వందల పదిహేడు రూపాయలు మాత్రమే | 25-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R S నెం 565-1లో 132-0 చదరపు గజాల విస్తీర్ణం, ప్లింత్ ఏరియా 210 చదరపు అడుగుల డోర్ నెం 10-64 చీమలపాడు గ్రామం చీమలపాడు పంచాయతీలో ఉంది ఎ కొండూరు మండలం మైలవరం సబ్ రిజిస్ట్రీ ఎన్టీఆర్ జిల్లా తూర్పు: వనమా లిఖిత ఇల్లు, పశ్చిమం: జంగా మనోజ్ ఇల్లు, ఉత్తరం: 6-0 అడుగుల వెడల్పు బ్రదర్స్ పాసేజ్, దక్షిణం: మేకల ప్రమీల ఇల్లు | | | |
| (Loan A/C No.) 23660002083197, నాగెల్ల రవికుమార్, నాగెల్ల భ్రమరాంబ | 28-నవంబర్-24 | Rs. 8,97,937/- 13-నవంబర్-24 నాటికి ఎనిమిది లక్షల తొంబై ఏడు వేల తొమ్మిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే | 26-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** సర్వే నెం. 550/A, ఇం. నం. 22-232/1, అసెస్‌మెంట్ నంబర్. 6025, 22వ వార్డ్ వెల్గోడు గ్రామ పంచాయతీ & గ్రామం, బండి ఆత్మకూర్ మండలం, నంద్యాల జిల్లా బండిఆత్మకూర్ సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా నంద్యాల నమోదు జిల్లా నంద్యాల జిల్లా కవరేజీ నెం.50 ద్వారా 88.73 చ. గజాల బిల్ట్ విస్తీర్ణం 504 చదరపు అడుగుల కొలతలు : తూర్పు-పశ్చిమ 20 అడుగులు ఉత్తరం-దక్షిణం 39.93 అడుగుల తూర్పు: ఇం. నెం. 22-232/1 హౌస్ ఆఫ్ నాగెల్ల బ్రమరాంభ, పశ్చిమం: గద్వాల వెంకటేశ్వర్లు ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: తెలుగు రంగస్వామి ఇల్లు. | | | |
| (Loan A/C No.) 23660000354463, షేక్ మలన్ బీ, షేక్ ఖాదర్ భాష | 28-నవంబర్-24 | Rs. 9,22,617/- 13-నవంబర్-24 నాటికి తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల ఆరు వందల పదిహేడు రూపాయలు మాత్రమే | 26-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి సర్వే నం. 375, ఇంటి నం. 17- 165/1A, అసెస్‌మెంట్ నం. 6319, 17వ బ్లాక్, చెంచు కాలనీ, వెంగోడు గ్రామం మరియు మండలం, నంద్యాల జిల్లా, బండియాత్మకూర్ ఉప- రిజిస్ట్రేషన్ జిల్లా, నందాయల్ రిజిస్ట్రేషన్ జిల్లా, నంద్యాల జిల్లా, ఇంటి నం. 17-165/1A పరిధిలో ఉంది, అసెస్‌మెంట్ నం. 6319, సర్వే నం. 375, విస్తీర్ణం Ac.0.03.50 సెంట్లు లేదా 169.44 చదరపు గజాలు నిర్మించబడిన ప్రాంతం 800 చదరపు అడుగుల RCC కొలతలు తూర్పు నుండి పడమర వరకు ఉత్తరం వైపు 61 అడుగులు తూర్పు నుండి పడమర వరకు దక్షిణం వైపు 25 అడుగులు మొత్తం వైశాల్యం Ac. 0.03.500 సెంట్లు లేదా 169.44 చదరపు అడుగులు, గజాలు తూర్పు: రాస్తా, పడమర: రాస్తా, ఉత్తరం: నాగభూషణమయ్య బహిరంగ స్థలం, దక్షిణం: సుబ్రహ్మణ్యం ఇల్లు | | | |
| (Loan A/C No.) 22660001283790, సకినాల యెర్రక్క, కుక్కల కీర్తన, మసపోగు చంటి | 28-మే-25 | Rs. 5,07,780/- 27-మే-25 నాటికి ఐదు లక్షల ఏడు వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రమే | 26-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** పత్రం ప్రకారం ఇంటి ఆస్తి ఇం. నం. 1 -102-A Sc కాలనీ వార్డ్ నం. -1 Abm పాలెం గూడూరు గ్రామం మరియు మండలం కర్నూలు జిల్లా Ap 518466 గూడూరు సబ్ రిజిస్ట్రేషన్ కర్నూలు రిజిస్ట్రేషన్ జిల్లా కింది వివరాలను కలిగి ఉంది 1 పత్రం ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ ఇం. నం. 1-102-RA Sc కాలనీ వార్డ్ నం. 1 Abm పాలెం సర్వే నం. 777/B వార్డ్ నం. 1 మొత్తం విస్తీర్ణం 57.00 చదరపు గజాలు కొలతలు ఇంటి ఆస్తి (నేల అంతస్తు) తూర్పు వైపున 19 అడుగులు పడమర వైపున 19 అడుగులు ఉత్తరం వైపున 27 అడుగులు దక్షిణం వైపున 27 అడుగులు మొత్తం వైశాల్యం A. 57.00 చదరపు గజాలు మరియు తూర్పున 513 చదరపు అడుగులు: రాస్తా, పశ్చిమం: ఇల్లు కుక్కల అచ్చన్న, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: కుక్కల యల్లప్ప ఇల్లు | | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి. సం/-

తేది : 28/08/2025 స్థలం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సూర్య
విజయవాడ
శుక్రవారం
29 ఆగస్టు 2025



సంపాదకీయం
suryaeditpage@gmail.com

# రెండవ ఆర్థిక దిగ్గజంగా అవతరించబోతున్న భారత్!

భారతదేశం ఆర్థిక చరిత్రలో అనేక మలుపులకి సాక్షిగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశ ఆర్థిక స్థితి బలహీనంగా ఉండేది. వ్యవసాయాధారిత ఆర్థిక వ్యవస్థ, తక్కువ పరిశ్రమలు, విదేశీ కరెన్సీ నిల్వలు అతి తక్కువగా ఉండటం, పెద్ద సంఖ్యలో ప్రజలు పేదరికంలో జీవించడం వంటి సమస్యలు అప్పట్లో మామూలే. కానీ, 1991లో ఆర్థిక పరిమితులను తొలగించి స్వేచ్ఛా మార్కెట్ వైపు అడుగులు వేయడంతో భారత్లో వృద్ధి కొత్త దశను ప్రారంభించింది. ఇప్పుడు, మూడు దశాబ్దాల తర్వాత, ప్రపంచంలోని అతి పెద్ద ఆర్థిక శక్తుల్లో ఒకటిగా మారే దిశగా ముందుకు సాగుతోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వేగంగా ముందుకు సాగుతోంది. అంతర్జాతీయ సంస్థ ఈవై ఎకానమీ వాచ్ తాజా నివేదిక ప్రకారం, కొనుగోలు శక్తి సమానత (పిపిపి) పరంగా భారత్ 2038 నాటికి అమెరికాను అధిగమించి ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోంది. ఇది వచ్చే 13 ఏళ్లలో భారత ఆర్థిక వృద్ధి ఎంత బలంగా ఉండబోతోందో సూచించే కీలక అంచనా.

అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) అంచనాల ప్రకారం, 2028 నుండి 2030 మధ్య భారత్ సగటు వార్షిక వృద్ధి రేటు 6.5%గా ఉండనుంది. ఇదే సమయంలో అమెరికా వృద్ధి రేటు మాత్రం 2.1%గా ఉంటుందని వెల్లడైంది. ఈ వేగం కొనసాగితే, 2038 నాటికి భారత జీడీపీ (పిపిపి ప్రమాణంలో) $34.2 ట్రిలియన్లు చేరుకుంటుంది. 2030 నాటికే భారత ఆర్థిక పరిమాణం $20.7 ట్రిలియన్లు చేరుతుందని అంచనా. ఇది అమెరికా, చైనా, జర్మనీ వంటి దేశాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ను నిలబెడుతుంది. 2024లోనే భారత వృద్ధి రేటు అమెరికా కంటే 2.3 రెట్లు ఎక్కువ. 2030 వరకు ఈ వ్యత్యాసం 3.1 నుండి 3.6 రెట్లువరకు పెరగనుంది. ఈ నివేదిక ప్రకారం, రాబోయే కొన్ని సంవత్సరాలలో భారత్ తన స్థానాన్ని గణనీయంగా మార్చుకోనుంది. 2025 నాటికి జపాన్ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. ఆ తర్వాత 2028 నాటికి జర్మనీని అధిగమించి మూడో స్థానంలోకి వస్తుంది. చివరికి 2038 నాటికి అమెరికాను అధిగమించి రెండవ స్థానాన్ని సంపాదిస్తుంది.

2020 నుండి 2023 ఆర్థిక సంవత్సరాల వరకు భారత తుది వినియోగ వ్యయం స్థూల దేశీయ ఉత్పత్తిలో 71% -73%శాతం వరకు ఉంది. ఇది దేశీయ మార్కెట్ శక్తికి నిదర్శనం. పెట్టుబడుల విషయంలో కూడా భారత్ ముందంజలోనే ఉంది. స్థూల మూలధన నిర్మా ణం ముప్పై శాతం కంటే ఎక్కువగా కొనసాగుతోంది. (కోవిడ్-19 ప్రభావం ఉన్న 2021 ఆర్థిక సంవత్సరంమినహా.) ప్రపంచంలోని ఐదు పెద్ద ఆర్థిక వ్యవస్థలలో భారత్ మరి యు జర్మనీకి ప్రభుత్వ అప్పు నిష్పత్తి తక్కువగా ఉంది. 2024లో భారత్ అప్పు-స్థూల దేశీయ ఉత్పత్తి నిష్పత్తి 81.3% గా ఉండగా, 2030 నాటికి ఇది 75.8%కి పడిపోతుందని అంచనా. అమెరికా, చైనా, జర్మనీలలో అయితే ఈనిష్పత్తి పెరుగుతుందని నివేదిక చెబు తోంది. జపాన్లో అప్పు-స్థూల దేశీయ ఉత్పత్తి నిష్పత్తి ఇప్పటికే 236.7% కి పైగా ఉంది.

భారత్లో వినియోగదారుల సంఖ్య ప్రపంచంలోనే అత్యధికం. మధ్య తరగతి విస్తరణ, పట్టణీకరణ, యువ జనాభా పెరుగుదల బీఇవన్నీ అంతర్గత డిమాండ్ను పెంచుతున్నాయి. 2020 నుండి 2023 మధ్య తుది వినియోగ వ్యయం స్థూల దేశీయ ఉత్పత్తిలో డెబ్బై ఒకటి నుండి డెబ్బై మూడు శాతం వరకు పెరగడం దీని సంకేతం. పెట్టుబడుల విషయంలో కూడా భారత్ ముందంజలో ఉంది. స్థూల మూలధన నిర్మాణం (గ్రాస్ కాపిటల్ ఫార్మేషన్ ) 30% కి పైగా ఉంది. రోడ్లు, రైల్వేలు, మెట్రో రైలు, హైస్పీడ్ రైలు, పోర్టులు, విమానా శ్రయాలు వంటి మౌలిక వసతుల నిర్మాణంలో కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృతంగా పెట్టుబడులు పెడుతున్నాయి.

తాజాగా అమెరికా భారత్పై 50 శాతం దిగుమతి సుంకాలు విధించింది. కానీ ఈవై నివేదిక ప్రకారం, దీని ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై అతి తక్కువగా, సుమారు పది వంతు శాతం లోపే ఉంటుంది. అమెరికాకు మాత్రం అధిక అప్పు భారం, పెరుగుతున్న వడ్డీ రేట్లు, రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో అప్పు పునరుద్ధరణ వంటి సమస్యలు ఎక్కువ. వృద్ధిని వేగవంతం చేసే రంగాలలో సాంకేతికత, తయారీ, వ్యవసాయం, పునరుత్పాదక ఇంధనం ముఖ్యమైనవి. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫిన్టెక్, సాఫ్ట్వేర్ సేవలు ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్నాయి. తయారీ రంగంలో మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ద్వారా ఎలక్ట్రా నిక్స్, ఆటోమొబైల్, రక్షణ పరికరాల ఉత్పత్తి పెరుగుతోంది. వ్యవసాయ రంగంలో ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి, ఎగుమతుల పెరుగుదల కనిపిస్తోంది. సౌర, గాలి శక్తి ప్రాజెక్టుల ద్వారా ఇంధన స్వావలంబన సాధిస్తోంది.

భారత్ ఎదుగుదలకు కొన్ని సవాళ్లు ఉన్నాయి. ఆదాయ అసమానతలు, నిరుద్యోగ సమస్యలు, నైపుణ్యాభివృద్ధి లోపాలు, వాతావరణ మార్పుల ప్రభావం, మౌలిక వసతుల లోటు వంటి సమస్యలు వృద్ధి మార్గంలో అడ్డంకులు. కానీ, వ్యూహాత్మక నిర్ణయాలు, పెట్టుబడులు, సాంకేతికతలో పురోగతి, ప్రభుత్వ విధానాల స్థిరత్వం ద్వారా ఈ సవాళ్లను అధిగమించగల సామర్థ్యం భారత్ కలిగి ఉంది. భారత్ 2038 నాటికి రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగే అవకాశంతో ఉండటం కేవలం సంఖ్యల విజయం మాత్రమే కాదు. ఇది కోట్లాది భారతీయుల కృషి, ఆవిష్కరణలు, పెట్టుబడులు, విధానాల స్థిరత్వం కలయిక. సరైన వ్యూహాలు అమలు చేస్తే, భారత్ కేవలం రెండో స్థానంతో ఆగకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాయకత్వం వహించే దిశగా కూడా అడుగులు వేస్తుంది.

తయారీ రంగంలో మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, రక్షణ పరికరాల ఉత్పత్తి పెరుగుతూ, దేశీయ అవసరాలను మాత్రమే కాదు, విదేశీ మార్కెట్లను కూడా చేరుకుంటోంది. కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు, సాంకేతికత అనుసరణ, నాణ్యత నియంత్రణలు భారత్ను పరిశ్రమల పరంగా సౌరభవంతం చేస్తాయి. ఈ రంగం ద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి, నైపుణ్యావృద్ధి జరుగుతుంది, జిడిపి పై స్థిరమైన ప్రభావం వస్తుంది. వ్యవసాయ రంగంలో కూడా సాంకేతికత మరియు పెట్టుబడులు వృద్ధి రేటును వేగవంతం చేస్తున్నారు. స్మార్ట్ వ్యవసాయం, అధునాతన పంట సంరక్షణ పద్ధతులు, నీటి వనరుల సమర్థవంతమైన వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల పెరుగుదల దేశ ఆర్థికాన్ని బలపరిస్తుంది. ఆహార ఉత్పత్తిలో స్వయం సమృద్ధి, ఎగుమతుల విస్తరణ దేశానికి అంతర్జాతీయ గుర్తింపును తెచ్చింది. పునరుత్పాదక ఇంధన రంగంలో సౌర, గాలి, హైడ్రోజన్ శక్తి ప్రాజెక్టులు భారత్ను శక్తివంతమైన భవిష్యత్ దిశలో నడిపిస్తున్నాయి. ఫాజిల్ ఫ్యూయల్స్ పై ఆధారపడటం తగ్గించి, పునరుత్పాదక శక్తిని విస్తరించడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ ఎక్కువ స్థిరత్వాన్ని పొందుతుంది. ఇది పరిశ్రమలకు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలకు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుంది.

అంతర్జాతీయంగా, భారత్ మూడవ అతిపెద్ద మార్కెట్గా గుర్తింపు పొందుతోంది. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్లతో పోలిస్తే, భారత పెట్టుబడి-జీడీపీ నిష్పత్తి, తక్కువ అప్పు, అధిక వినియోగం వృద్ధిని సమర్థవంతంగా కలిపి వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాయి. అమెరికా విధించిన సుంకాలు, గ్లోబల్ ఆర్థిక సంక్షోభాల ప్రభావం కూడా భారత్ వృద్ధిని గణనీయంగా మందగింపచేయదు.

భారత్ ఎదుగుదలలో ప్రధానంగా యువత, నూతన ఆవిష్కరణలు, సాంకేతికత, పెట్టుబడులు, మౌలిక వసతుల విస్తరణ, అంతర్జాతీయ వ్యాపార సంబంధాలు, వ్యూహాత్మక విధానాలు కలిసివున్నాయి. కానీ, ఆదాయ అసమానతలు, నిరుద్యోగ సమస్యలు, వాతావరణ మార్పులు, మౌలిక వసతుల లోటు వంటి సవాళ్లు సమర్థవంతంగా పరిష్కరించుకోవాల్సి ఉంది. ఈ సవాళ్లను అధిగమిస్తే, 2038 నాటికి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని నిర్ధారణ ఉంటుంది.

ఇప్పుడు మనం భవిష్యత్ వ్యూహాలపై దృష్టి సారించాలి. విద్య, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణ, పరిశ్రమల విస్తరణ, మౌలిక వసతుల పునర్నిర్మాణం, పునరుత్పాదక శక్తి విస్తరణ, ఆరోగ్య మరియు సామాజిక రక్షణలపై పెట్టుబడులు, పెట్టుబడి సౌకర్యాలు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ వంటి అంశాలను సమగ్రంగా అమలు చేస్తే భారత్ 2038 వరకు రెండో స్థానానికి సులభంగా చేరుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నాయకత్వ స్థానాన్ని కూడా సంపాదించగలదు.

భారతదేశం 2038 నాటికి రెండవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించే అవకాశం ఉండటం కేవలం గణాంకాల విజయం మాత్రమే కాదు. ఇది దేశ యువత, సాంకేతిక ఆవిష్కరణలు, పెట్టుబడులు, మౌలిక వసతుల అభివృద్ధి, సుదీర్ఘ విధానాల స్థిరత్వం కలయిక ఫలితం. వచ్చే పదమూడు సంవత్సరాల్లో కొనసాగే వృద్ధి ధోరణి, మధ్యతరగతి విస్తరణ, పరిశ్రమలు, వ్యవసాయం, సాంకేతిక రంగాలలో వేగవంతమైన ప్రగతి దేశాన్ని ప్రపంచ ఆర్థిక పటంలో ప్రత్యేక స్థానానికి తీసుకువెళ్తుంది. సవాళ్లు, అంతర్గత అసమానతలు, వాతావరణ మార్పుల ప్రభావం ఉన్నప్పటికీ, వ్యూహాత్మక నిర్ణయాలు, పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించడం ద్వారా భారత్ శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా మారి ప్రపంచంలో రెండవ స్థానాన్ని సంపాదిస్తుంది. ఇది కేవలం భవిష్యత్తుకి శక్తివంతమైన దిశా మార్గం మాత్రమే కాకుండా, దేశ అభివృద్ధి, స్థిరత్వం, అంతర్జాతీయ గుర్తింపు కోసం ప్రేరణాత్మక ఉదాహరణ అవుతుంది.

# జపాన్ పర్యటనతో భారత్ ముందంజ!

తేజస్వి
హైదరాబాద్

■ సాంకేతిక, భద్రతా రంగాల్లో ప్రపంచ వేదికపై దూకుడు ■ ట్రంప్ విధించిన టారిఫ్ల నేపథ్యంలో భారత్-జపాన్ బలమైన ఆర్థిక సంబంధాలు ■ రక్షణ మరియు భద్రతా రంగంలో భారత్-జపాన్ మిలిటరీ సహకారం ■ జపాన్‌లో కొత్త పెట్టుబడులు, పరిశ్రమలు, సాంకేతిక భాగస్వామ్యం ■ ప్రాంతీయ శాంతి మరియుఅంతర్జాతీయ వ్యూహంలో భారత్కి ప్రధాన స్థానం

భారతదేశం ఆర్థిక, సాంకేతిక, భద్రతా రంగాల్లో ప్రపంచ వేదికపై దూకుడు చూపిస్తున్నది. అలాంటి సందర్భంలో, జపాన్ వంటి దేశంతో ఉన్న ప్రత్యేక సంబంధాలు భారత్ విషయాలో ప్రాధాన్యత కలిగిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2025 ఆగస్టు 29-30 తేదీల్లో జపాన్ కి చేస్తున్న పర్యటన కేవలం చర్చల కోసం మాత్రమే కాదుబీ ఇది భారత్ భవిష్యత్తును నిర్ణయించే ఒక వ్యూహాత్మక దశ. ఏడు సంవత్సరాల తర్వాత స్వతంత్రంగా జరిగే ఈ వార్షిక సదస్సులో, రెండు దేశాలు వాణిజ్యం, పెట్టుబడులు, క్షణ, సాంకే తిక త, పరిశ్రమ, ప్రజల పరస్పర సంబంధాల వంటి అన్ని రంగాల్లో తమ సంబంధాలను సమీక్షించనున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్ల నేపథ్యంలో, భారత్%-%జపాన్ బలమైన ఆర్థిక సంబంధాలు మరింత ప్రాముఖ్యత పొందుతున్నాయి. ఈ పర్యటన ద్వారా భారత్ కొత్త పెట్టుబడులు, బుల్లెట్ రైలు, ఏఐ, సెమీకండక్టర్లు, క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, క్వాడ్ భద్రతా మేథడంలో కీలకమైన వ్యూహాత్మక భాగస్వామ్యాలు వంటి అంశాలను ముందుకు తీసుకువెళ్ళే అవకాశం ఉంది.

భారతదేశం మరియు జపాన్ మధ్య ఉన్న సంబంధాలు కేవలం స్నేహానికి పరి మితం కాలేదు. ఇవి వ్యూహాత్మకంగా, ఆర్థికంగా, సాంకేతికంగా, రక్షణ రం గాల్లో బలంగా ఉన్నాయి. రెండు దేశాలు ఆసియాలో ప్రజాస్వామ్యాన్ని పాటించే అగ్రగామి దేశాలు. అలాగే, ప్రపంచంలో పెద్ద ఆర్థిక వ్యవస్థలుగా ఉన్నాయి. ఇలాంటి నేపథ్యంతో, వారి ప్రత్యేక భాగస్వామ్యం భారత భవిష్యత్తుకు ముఖ్యమే. రక్షణ మరియు భద్రతా రంగంలో, భారత్-జపాన్ మిలిటరీ సహకారం మరియు నావికా సహకారం ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి మరియు భద్రత కోసం కీలకంగా ఉంది. క్వాడ్ దేశాల భాగస్వామ్యంతో, చైనా వ్యూహ లకు వ్యతిరేకంగా, రెండు దేశాలు భవిష్యత్తులో మాకు మంచి వ్యూహాత్మక మద్దతును అందిస్తాయి. ఆర్థికంగా, జపాన్ కంపెనీలు భారతదేశంలో భారీ పెట్టు బడులు పెడుతున్నాయి. ఉదాహరణకు, సుజుకి ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి, సెమీకండక్టర్ పరిశ్రమలు, స్మార్ట్ ఫ్యాక్టరీలుబీ ఇవి భారత ఆర్థిక వ్యవస్థకు బలాన్ని ఇస్తాయి. ఇలాంటి పెట్టుబడులు దేశంలో కొత్త ఉద్యోగాలు సృష్టించ డంలో మరియు కొత్త సాంకేతికతను తీసుకురావడంలో సహాయపడతాయి.

సాంకేతికత, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో కూడా జపాన్ తో భాగస్వామ్యం భారత్ కి కీలకం. బుల్లెట్ రైళ్లు, కృత్రిమ మేధ, క్లీన్ ఎనర్జీ , టెలికాం రంగాల్లో జపాన్ సహకారం భారత్కి సుదీర్ఘ ప్రయోజనాలను ఇస్తుంది. భవిష్యత్తులో దేశం గ్లోబల్ మార్కెట్లో మరింత శక్తివంతంగా నిలవగలదు. ప్రజల పరస్పర సంబంధాలు కూడా ముఖ్యమే. విద్య, సాంస్కృతిక మార్పిడి, పరిశోధన రంగాల్లో సహకారం, యువతలో నైపుణ్యాన్ని పెంచుతుంది. ఇది దేశాల మధ్య నమ్మకాన్ని బలపరిచే మార్గం. మోడీ-ఇషిబా సమావేశంలో గత కొన్ని సంవత్సరాలలో రెండు దేశాలు సాధించిన ప్రగతిని సమీక్షించి, భవిష్యత్తులో కొత్త వ్యూహాలు, పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యాలను ఏర్పరిచే అవకా శం ఉంది. భారత%-%జపాన్ ప్రత్యేక భాగస్వామ్యం కేవలం వ్యాపారం లేదా రక్షణలో మాత్రమే కాకుండా, భారతదేశం భవిష్యత్తులో స్వతంత్ర, శక్తివంతమైన దేశంగా ఎదగడానికి బలమైన పునాదిని ఇస్తుంది.

భారత-జపాన్ సంబంధాల్లో ఆర్థిక భాగస్వామ్యం చాలా కీలకం. మోడీ పర్యటన సందర్భంగా, రెండు దేశాలు వాణిజ్య, పెట్టుబడులు, పరిశ్రమల విస్తరణపై దృష్టి పెట్టబోతున్నాయి. జపాన్ కంపెనీలు భారతదేశంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నాయి. ఉదాహరణకు, సుజుకి కంపెనీ ఏలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి ప్రారంభించింది. ఈ ప్రాజెక్టులో సుమారు 8 బిలియన్ డాలర్ల పెట్టుబడి ఉంటుంది. దీని ద్వారా భారతంలో కొత్త ఉద్యోగాలు వస్తాయి, పరిశ్రమలకు ఆధునిక సాంకేతికత వస్తుంది.

బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కూడా ఒక ముఖ్యమైన ఆర్థికభాగస్వామ్యం. ముంబై-అహ్మ దాబాద్ హైస్పీడ్ రైలు ప్రాజెక్టుకు జపాన్ ఈ10 సిరీస్ బుల్లెట్ రైళ్లు అందించబోతోంది. ఈ రైళ్లు భూకంప పరిస్థితుల్లో సురక్షితంగా నడుస్తాయి ,అలాగే భవిష్యత్తులో డ్రైవర్ లేకుండా నడిచే సాంకేతికతతో ఉన్నాయి. ఈ మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు సుమారు 1,08,000 కోట్ల రూపాయలు, దాంట్లో 81 శాతం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జేఐసిఏ) ఫైనాన్స్ చేస్తుంది. మిగిలినవి ఆ ప్రాజెక్టు సంబంధిత రాష్ట్రాలు పెడతాయి. సెమీకండక్టర్ పరిశ్రమలో జపాన్ తో భాగస్వామ్యం భారత్కి పెద్ద అవకాశం. టోక్యో ఎలక్ట్రాన్ ఫ్యాక్టరీల ద్వారా ఆధునిక సాంకే తికతను దేశంలోకి తీసుకురావచ్చు. అలాగే, కృత్రిమ మేధ, టెలికాం, క్లీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టు బడులు, నూతన పరిశ్రమలను సృష్టిస్తాయి.



ఈ పర్యటన, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్ల నేపథ్యం లో మరింత ప్రాముఖ్యత కలిగి ఉంది. భారత్-జపాన్ ఆర్థిక సంబంధాలు బలంగా ఉంటే, భారత్ అమెరికా-భారత సంబంధాల ఒత్తిడి లో కూడా ప్రోత్సాహం పొందవచ్చు. జపాన్తో కొత్త పెట్టు బడులు, పరిశ్రమలు, సాంకేతిక భాగస్వామ్యం భారత్కి భవిష్యత్తులో స్థిరమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించడానికి దోహదం చేస్తాయి.

మోడీ-ఇషిబా సదస్సు, వాణిజ్య, పరిశ్రమ, సాంకేతిక రంగాల్లో నూతన ప్రాజెక్టులను ప్రారంభించడానికి, వ్యాపార నాయకులతో డైలాగ్ నిర్వహించ డానికి ఒక ముఖ్యమైన వేదిక అవుతుంది. ఇది భవిష్యత్తులో భారత ఆర్థిక సామర్థ్యాన్ని మరింత పెంచే అవకాశం ఇస్తుంది. భారత-జపాన్ సంబం ధాల్లో రక్షణ మరియు భద్రతా రంగం కూడా ముఖ్యమైన భాగం. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి మరియు స్థిరత్వాన్ని కాపాడటంలో రెండు దేశాలు కలిసి పనిచేస్తున్నాయి. ప్రధానమంత్రి మోడీ జపాన్ ప్రధాని షిగెరు ఇషిబా తో ఈ అంశాలను సమీక్షించి, భవిష్యత్తులో భద్రతా భాగస్వామ్యాలను మరింత బలపరుస్తారు. భారతదేశం, జపాన్, అమెరికా మరియు ఆస్ట్రేలియా కలిసి క్వాడ్ అనే చతుర్ధ దేశ సమూహంలో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి.

ఈ సమూహం చైనా వ్యూహ నికి వ్యతిరేకంగా, ప్రాంతీయ భద్రతను పెంచడానికి ఉపయోగపడుతుంది. ట్రంప్ విధించిన భారీ టారిఫ్లు, అమెరికాతో ఉన్న కొంత ఒత్తిడి కారణంగా, భారత్కి క్వాడ్ సహకారం మరింత ప్రాముఖ్యత పొందింది. రక్షణ రంగంలో, రెండు దేశాలు సైనిక వ్యాయామాలు, నావికా సహకారం, సాంకేతిక మరియు రక్షణ సామర్థ్యాన్ని పెంపు చేయడానికి కొత్త ఒప్పందాలు చేసుకుంటాయి. దీని ద్వారా భారత్ భద్రతా స్వాతంత్ర్యం పెరుగుతుంది, ఇండో-పసిఫిక్లో ప్రభావం బలపడుతుంది. భవిష్యత్తులో క్వాడ్ లోని ఇతర దేశాలతో కలిసి, భారత్-జపాన్ వ్యూహాలు, ప్రాజెక్టులు, సైనిక సహకారం ప్రాంతీయ శాంతి మరియు అంతర్జా తీయ వ్యూహంలో భారత్కి ప్రధాన స్థానాన్ని అందిస్తాయి. ఈ పర్యటన, భారత్-జపాన్ భద్రతా సంబంధాలను మరింత బలపరుస్తూ, భవ్యిత్తులో కొత్త వ్యూహాత్మక అవకాశాలను సృష్టించడానికి కీలకంగా ఉంటుంది.

భారత-జపాన్ భాగస్వామ్యంలో సాంకేతికత, పరిశ్రమ, ఇన్నోవేషన్ రంగాలు చాలా ముఖ్యమైనవి. బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, సెమీకండక్టర్ పరిశ్రమ, ఏఐ,క్లీన్ ఎనర్జీ , టెలికాంబీ ఇవి భారతదేశం సాంకేతిక రంగంలో ఎదుగుదలకు బల మైన మద్దతు ఇస్తాయి. మోడీ పర్యటనలో ప్రధానంగా జపాన్ సహకారంతో భవిష్యత్తులో కొత్త బుల్లెట్ రైలు ప్రాజెక్టులు, ఎ10 సిరీస్ రైళ్లు, భూకంప నిరోధక టెక్నాలజీ, డ్రైవర్లెస్ ఆపరేషన్ వంటి అంశాలను చర్చించనున్నారు. దీని ద్వారా రైలు వ్యవస్థ ఆధునికంగా, సురక్షితంగా మారుతుంది.

సెమీకండక్టర్ పరిశ్రమలో జపాన్తో భాగస్వామ్యం, భారత్కి ఆధునిక ఫ్యాక్టరీలు, పరిశోధనా కేంద్రాలు, నూతన ఉద్యోగాలు తీసుకురావడానికి దోహదం చేస్తుం ది. ఏఐ మరియు టెలికాం రంగంలో జపాన్ సహకారం దేశంలో కొత్త పరిశో ధనలకు, సాంకేతిక ఆవిష్కరణలకు దారి చూపుతుంది. క్లీన్ ఎనర్జీ రంగంలో కూడా జపాన్ పెట్టుబడులు, సాంకేతికత, అనుభవం భారత్కి సహకారం అందిస్తాయి. ఇది పర్యావరణ పరిరక్షణతో పాటు, భవిష్యత్తులో తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేయడానికి అవకాశాన్ని ఇస్తుంది. భారత%-%జపాన్ భాగస్వామ్యం సాంకేతిక, పరిశ్రమ, ఇన్నోవేషన్ రంగాల్లో దేశాన్ని గ్లోబల్ మార్కెట్లో బలవంతం చేస్తుంది. కొత్త సాంకేతికత, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాలుబీ ఇవి భారత్ ప్రగతికి మరింత వేగం ఇస్తాయి.

భారత-జపాన్ భాగస్వామ్యం కేవలం రెండు దేశాల మధ్యనే పరిమితం కాదు. ఇది ప్రాంతీయ మరియు ప్రపంచ స్థాయిలో వ్యూహాత్మక ప్రాధాన్యతను కలిగింది. ముఖ్యంగా ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పని చేస్తున్నాయి. క్వాడ్ సమూహం (భారతదేశం, జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా)లో భాగస్వామ్యం, చైనా వ్యూహాలకు వ్యతిరేకం గా, ప్రాంతీయ స్థిరత్వానికి సహాయపడుతుంది. భవిష్యత్తులో భారత్-జపాన్ వ్యూహాలు, ప్రాజెక్టులు, సైనిక మరియు ఆర్థిక భాగస్వామ్యం ద్వారా ఈ ప్రాంతంలో భారత ప్రభావం బలపడుతుంది.

జపాన్ తో ఉన్న మిళిత వ్యూహాత్మక, ఆర్థిక, సాంకేతిక సంబంధాలు ప్రపంచ వ్యూహంలో భారత్కి ప్రధాన స్థానాన్ని ఇస్తాయి. ట్రంప్ విధించిన టారిఫ్ల ప్రభావం, అమెరికా-భారత సంబంధాల ఒత్తిడి ఉన్నప్పటికీ, జపాన్-భారత బలమైన భాగస్వామ్యం దేశానికి వ్యూహాత్మక సౌలభ్యాన్ని ఇస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా భారత్ ప్రపంచ వ్యూహంలో ముఖ్యమైన మద్దతు, స్థిరమైన ఆర్థిక, సాంకేతిక, భద్రతా భాగస్వామ్యాలను పొందుతుంది. అలాగే, భవిష్యత్తులో భారత్కి గ్లోబల్ స్థాయిలో మరింత గుర్తింపు, ప్రభావం, వాణిజ్య, సాంకేతిక, రక్షణ రంగాల్లో ఆధిపత్యాన్ని ఇస్తుంది. ప్రధాని నరేంద్ర మోడీ 2025 ఆగస్టు 29-30లో జపాన్ పర్యటన భారత్కి ఎంతో ప్రాముఖ్యత కలిగినది. ఇది కేవలం అధికారిక సదస్సు మాత్రమే కాదు, భవిష్యత్తులో దేశ ప్రగతికి దిశ నిర్ధారించే ఒక కీలక దశ. భారత-జపాన్ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వా మ్యం, వాణిజ్య, పెట్టుబడులు, రక్షణ, సాంకేతికత, పరిశ్రమ, ప్రజల పరస్పర సంబంధాల ద్వారా భారతదేశ భవిష్యత్తును బలపరిచేలా ఉంటుంది. బుల్లెట్ రైళ్లు, సెమీకండక్టర్ పరిశ్రమ, కృత్రిమ మేధ, క్లీన్ ఎనర్జీ , టెలికాంబీ ఇవి దేశాన్ని ఆధునిక, సాంకేతికంగా శక్తివంతం చేస్తాయి. అంతేకాదు, క్వాడ్ భాగస్వామ్యం, ఇండో-పసిఫిక్ భద్రతా వ్యూహాలు, వ్యూహాత్మక ప్రాధాన్యతలు, భవిష్యత్తులో భారత్కి గ్లోబల్ స్థాయిలో గుర్తింపు, ప్రభావం ఇస్తాయి. ట్రంప్ విధించిన టారిఫ్ల నేపథ్యంలో, జపాన్%-%భారత బలమైన ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలు మరింత ప్రాముఖ్యతను పొందాయి.

మొత్తం మీద, ఈ పర్యటన ద్వారా భారత్ కొత్త అవకాశాలను, పెట్టుబడులను, సాంకేతికతను పొందుతూ భవిష్యత్తులో స్వతంత్ర, శక్తివంతమైన, గ్లోబల్ స్థాయిలో ప్రధాన దేశంగా ఎదగడానికి మరింత బలమైన పునాది ఏర్పడుతుంది. నరేంద్ర మోడీ జపాన్ పర్యటన భారత్ ప్రగతికి, ఆర్థిక, సాంకేతిక, భద్రతా రంగాల్లో కొత్త దశను తీసుకురావడానికి కీలకంగా మారుతోంది. రక్షణ, భద్రతా రంగంలో, క్వాడ్ భాగస్వామ్యం, ఇండో-పసిఫిక్ వ్యూహాలు భారత్ భద్రతా స్థిరత్వాన్ని పెంచుతూ, ప్రాంతీయ మరియు ప్రపంచ వ్యూహాల్లో దాని స్థానాన్ని బలపరుస్తాయి.

ట్రంప్ విధించిన టారిఫ్ల ప్రభావంలో కూడా, జపాన్-భారత బలమైన భాగస్వామ్యం భారత్కు వ్యూహాత్మక స్థిరత్వాన్ని ఇస్తుందిమొత్తం మీద, ఈ పర్యటన భారత్కి ఒక కొత్త దశ, ఒక కొత్త దిశను తెస్తుంది. దేశం భవిష్యత్తులో స్థిరమైన, శక్తివంతమైన, ఆధునిక దేశంగా ఎదగడానికి ఈ పర్యటన ఒక పునాది. మోడీ-జపాన్ భాగస్వామ్యం ద్వారా భారత్ మాత్రమే కాదు, ఆసియా మొత్తం ప్రగతికి దారితీస్తుంది.

# భారత్ పై "డీప్ స్టేట్ " ప్రభావం వాస్తవమా లేక భ్రమనా!?

■ ఇటీవల మీడియాలో తరచుగా వినిపిస్తోన్న డీప్ స్టేట్" ■ ప్రభుత్వ అధికారులు, ప్రైవేట్ ఎంటిటీలు కలిసి రహస్యంగా పాలసీలు నిర్ణయించే నెట్వర్క్ ■ చట్టబద్ధంగా ఎన్నికైన నాయకుల పై బయట నడిచే పవర్ స్ట్రక్చర్ నియంత్రణ ■ రాజ్యాంగేతర శక్తుల ప్రభావంతో ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిర పర్చటం. ■ ఉదాహరణకు బంగ్లాదేశ్లో షేఖ్ హసీనా ప్రభుత్వం పతనం



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496

"డీప్ స్టేట్" అనే పదం ఇటీవల మీడియాలో తరచుగా వినిపిస్తోంది. ముఖ్యంగా రిపబ్లిక్ టీవీ యాంకర్ అర్నబ్ గోస్వామి దీన్ని పదేపదే ప్రస్తావిస్తున్నారు. అసలు "డీప్ స్టేట్ " అంటే ఏమిటి ? 'డీప్ స్టేట్' అంటే...ప్రభుత్వంలోని రహస్యమైన, అధికారేతర నెట్వర్క్లు, బ్యూరోక్రాట్స్, మిలిటరీ, ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు, ప్రైవేట్ సంస్థలు మొదలైనవి చట్టబద్ధంగా ఎన్నికైన నాయకుల పై బయట నడిచే పవర్ స్ట్రక్చర్ నియంత్రణ చేస్తుంది. అంటే రాజ్యాంగేతర శక్తుల ప్రభావంతో ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిర పర్చటం.

ఉదాహరణకు మొదట టర్కీలో (1990లలో) ఉద్భవించింది. తర్వాత అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ హయాంలో పాపులర్ అయింది. ట్రంప్ తన వ్యతిరేకులను 'డీప్ స్టేట్' అని విమర్శించాడు. ఇది సిఐఏ (సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ), ఎఫ్బిఐ (ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) వంటి ఏజెన్సీలు తన ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి కుట్రలు చేస్తున్నాయని ఆరోపించాడు. మెర్రియమ్-వెబ్బర్ డిక్షనరీ ప్రకారం...ఇది "ప్రభుత్వ అధికారులు, ప్రైవేట్ ఎంటిటీలు కలిసి రహస్యంగా పాలసీలు నిర్ణయించే నెట్వర్క్" అనే అర్థాన్ని చెపుతుంది. డీప్ స్టేట్ లక్షణాలు: (1) రహస్యంగా (బహిరంగంగా బయటకు కనిపించకుండా ) పని చేయడం. (2) స్వతంత్రత ... ఎన్నికైన నాయకులకు జవాబుదారీ లేకపోవడం. (3) ప్రభావం... పాలసీలు, ఎలక్షన్లు, ఆర్థిక వ్యవస్థలపై నియంత్రణ కలిగి ఉంటుంది (4) కుట్రలు ... జార్జ్ సోరోస్ వంటి బిలియనీర్లు, యూఎస్ఏఐడీ (యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్) వంటి ఏజెన్సీలు ఇందులో భాగమని ఆరోపణలు వచ్చాయి .

**"డీప్ స్టేట్" ప్రభావాలు:** ఇది డెమాక్రసీని, చట్టబద్ధ మైన ప్రభుత్వ వ్యవస్థలను, సంస్థలను బలహీనపరుస్తుంది. కాన్స్పిరసీ థియరీలను ప్రమోట్ చేస్తుంది. ప్రజల్లో ప్రభుత్వంపై అపనమ్మకం సృష్టిస్తుంది. అమెరికాలో ట్రంప్ సపోర్టర్స్ దీన్ని విమర్శించారు. కానీ విమర్శకులు దీన్ని "స్టేట్ సెక్రసీ నుండి ఉద్భవించిన మిస్ఇన్ఫర్మేషన్" అంటారు. గ్లోబల్గా, ఇది దేశాలను అస్థిరపరచడానికి ఉపయోగపడుతుందని ఆరోపణలు ఉన్నాయి. ఉదాహరణకు బంగ్లాదేశ్లో షేఖ్ హసీనా ప్రభుత్వం పతనం.

**భారతదేశంపై " డీప్ స్టేట్" ప్రభావం ఉందా!?:** భారత్లో డీప్ స్టేట్ భావన ముఖ్యంగా అమెరికన్ 'డీప్ స్టేట్'గా చర్చించబడుతుంది. ఇది మోడీ ప్రభుత్వాన్ని అస్థిరపరచడానికి ప్రయత్నిస్తుందని. అర్నబ్ గోస్వామి తనడిబేట్లో దీన్ని తరచు ప్రస్తావిస్తున్నారు. ఉదాహరణకు:ఫార్మర్స్ ప్రొటెస్ట్లో గ్రెటా థన్బర్గ్ 'టూల్కిట్', హిండెన్బర్గ్ రిపోర్ట్, ఖలిస్తాన్ ఉద్యమం, బంగ్లాదేశ్ అల్లర్లు వంటివి అమెరికన్ డీప్ స్టేట్ కుట్రలని ఆయన ఆరోపిస్తున్నారు. అర్నబ్ గోస్వామి ప్రకారం, సిఐఏ, యూఎస్ఏఐడీ వంటివి రాహుల్ గాంధీ ఎలక్షన్ క్యాంపెయిన్ కు ఫండింగ్ చేస్తున్నాయి అని ఆయన అన్నారు. దీని కోసం రిహాన్నా, పన్నున్ వంటి వారిని ఉపయోగిస్తున్నాయి అని అర్నబ్ గోస్వామి అభిప్రాయం. రిపబ్లిక్ టీవీ పోస్టులు దీన్ని "ఇండియాను డెస్టబిలైజ్ చేసే కుట్ర" గా ఆయన చెబుతున్నారు. ముఖ్యంగా ట్రంప్ టారిఫ్స్, కెనడా ఆరోపణలనూ ఆయన ఇందుకు ఉదాహరణలుగా చూపిస్తున్నారు. విశ్లేషణాత్మకంగా, విమర్శనాత్మకంగా చూస్తే... భారత్పై " డీప్ స్టేట్" ప్రభావం ఉందా? ఆయన భావాలు, అనుమానాలు నిజమా? లేక ఆయన ఈ విషయంలో అతిగా "భ్రమ" పడుతున్నారా!? . వాస్తవం ఏమిటంటే భారత బ్యూరోక్రసీలో బలమైన స్వతంత్రత కలిగి ఉంది. ఇది పాలసీలను ఆలస్యం చేస్తుంది. అమెరికా ఇంటెలిజెన్స్ గ్లోబల్ ఇంటర్ఫియరెన్స్ చరిత్ర ఉంది (ఉదా., బంగ్లాదేశ్లో యూనుస్ సపోర్ట్). కానీ అర్నబ్ ఆరోపణలు తరచు ఆధారాలు లేకుండా, ప్రమోట్ చేసే కాన్స్పిరసీలు. విమర్శకులు దీన్ని "పాలిటికల్ టూల్" అంటున్నారు. మోడీ సపోర్టర్స్ వ్యతిరేకులను డిస్క్రెడిట్ చేయడానికి ఈ "డీప్ స్టేట్" అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తున్నారు అంటున్నారు. అర్నబ్ దీన్ని ఊహాగానాలతో మిక్స్ చేసి ఆంగ్ల భాషలో ఆయనకు ఉన్న వాదనా పటిమతో పెద్ద గొంతుతో టీవీ చర్చల్లో అరుస్తూ...ప్రెజెంట్ చేస్తారు. ఆయన మాటల్లో నిజం లేకున్నా తన మొండి వాదనతో నిజమే అనిపించేలా తన వాదనలు ఉంటాయి. అర్నబ్ గోస్వామి ఉదాహరించిన "ట్రుడో ఆరోపణలు" సిఐఏ కుట్ర అని. ఇది మీడియా సెన్సేషనలిజం, ప్రజల్లో భయాన్ని సృష్టిస్తుంది. అంటారు. కానీ వీటికి నిర్దిష్ట ఆధారాలు పరిమితం. భారత్లో డీప్ స్టేట్ ఉందని చెప్పడం ఓవర్ సింప్లిఫికేషన్. ఎందుకంటే భారత డెమాక్రసీ బలమైంది. కానీ, ఫారిన్ ఇన్ఫ్లుయెన్స్ (సోరోస్, యూఎస్ఏఐడీ) ఉంది అని చెప్పినా ఆధారాలు లేవు.

**"డీప్ స్టేట్" ను గురించి భవిష్యత్తు అంచనా:** భవిష్యత్తులో, భారత్ ఆర్థిక వృద్ధి (జీడీపీ (గ్రాస్ డొమెస్టిక్ ప్రాడక్ట్) 5 ట్రిలియన్ టార్గెట్)తో గ్లోబల్ పవర్ అవుతుంది. కాబట్టి అమెరికా వంటి దేశాలు ఇంటర్ఫియర్ పెంచవచ్చు. ముఖ్యంగా చైనా-రష్యా అలయన్స్లో భారత్ పాత్ర వల్ల. అర్నబ్ గోస్వామి నేతృత్వంలోని "రిపబ్లిక్" మీడియా సంస్థ దీన్ని హైలైట్ చేస్తుంది. కానీ, భారత్ డిప్లమసీ (క్వాడ్, బ్రిక్స్)తో కౌంటర్ చేస్తుంది. ఎలక్షన్ ఇర్రెగ్యులారిటీలు, సోషల్ మీడియా డిస్ఇన్ఫర్మేషన్ పెరగవచ్చు. కానీ, భారత్ స్ట్రాంగ్ ఇన్స్టిట్యూషన్స్తో స్టేబుల్ ఉంటుంది. మొత్తంగా, డీప్ స్టేట్ భయం రాజకీయ టూల్గా మిగిలిపోతుంది. సరే ఏది ఏమైనా ఈ "డీప్ స్టేట్" విషయంలో భారత్ ప్రభుత్వం,ప్రజలు విజిలెన్స్ తో అప్రమత్తంగా ఉండటంలో తప్పు లేదు. అవసరం కూడా.

# రాజకీయ నైతికత: ఆశ లావు, పీక సన్నం

మొన్నటి సమావేశాల్లో పార్లమెంట్ లో ప్రవేశ పెట్టబడి ,ఆనక మరింత లోతు పరిశీలనకై జాయింట్ పార్లమెంటరీ కమిటీ కి పంపబడ్డ రాజ్యాంగం 130 వ సవరణ బిల్లు ప్రత్యేకమైనది. రాజకీయాల్లో,ముఖ్యంగా పాలనలో పై స్థాయిలో నైతికత ప్రోది చెయ్యడానికి ఉద్దేశించ బడింది. దాని ప్రకారం ప్రధాన మంత్రి గానీ,కేంద్ర,రాష్ట్ర మంత్రులు గానీ,ముఖ్యమంత్రి గానీ ఏదైనా క్రిమినల్ కేసులో, అదీ ఐదేళ్లకు పైగా శిక్షార్హమైన కేసులో అరెస్ట్ అయ్యి ముప్పై రోజులు జైలు లేదా కస్టడీ జీవితం గడిపితే వారిని వెంటనే తొలగించాలి అని. అంటే 31 వ రోజుకి ఆటోమేటిక్ గా పదవి కోల్పోతారు. ఒక వేళ తర్వాత బెయిల్ పొందితే మళ్లీ పదవి చేపట్టవచ్చు. అది వేరే విషయం. ఈ చట్టం స్ఫూర్తి వినడానికి ఎంతో బాగుంది. ఆదర్శం కళ్లకు కట్టినట్లుగా ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అంత ఆదర్శాన్ని జీర్ణం చేసుకోడానికి కడుపు వరకూ పంపే పీక సన్నం. ప్రయత్నించినా ప్రమాదం. ఎందుకంటే మొదటిది. ఆయా ఉన్నత స్థానాల్లో ఉన్నవారు సందేహాలకు అతీతంగా నైతికత కలిగి ఉండాలి. నిజమే. కానీ పార్లమెంట్ సభ్యుల్లో నలభై ఆరు శాతం మంది పై క్రిమినల్ కేసులున్నాయి. వారంతా నేరస్తులు కాకపోవచ్చు కానీ ఆరోపణలు,కేసులు ఆ స్థాయిలో ఉన్నాయి. శాసన సభల పరిస్థితీ భిన్నం కాదు.

రెండోది. అరెస్టు అయినంత మాత్రాన ముద్దాయి కాదు. నిరూపించబడే వరకూ నిరపరాధి అన్నది సహజ న్యాయం. ఈ చట్టం అలా కాకుండా అరెస్టు అయ్యావు కాబట్టి కుర్చీలో ఉండడానికి వీల్లేదు అనడం న్యాయం కాదు. పైగా ఒక వ్యక్తి నేరం నిరూపించబడి,జైలు శిక్ష పడిన మరుక్షణం చట్టసభలకు అనర్హుడవుతాడు తప్పించి ముందే కాదు.

మూడోది రాజకీయ ప్రేరేపిత వాతావరణం నుండి బయట పడని దర్యాప్తు సంస్థలు. పోలీసు శాఖ. ఎక్కువగా కేసులు కేంద్రంలో ఉన్న పార్టీ కి వ్యతిరేకంగా ఉన్న వారిపైనే నమోదవుతుంటాయి. తప్పేం కాదు గానీ అధికార పార్టీలో మాత్రం చాలా తక్కువ స్థాయిలో ఉంటాయి. ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ 400 కేసులు నమోదు చేస్తే అందులో 10 మాత్రమే రుజువయ్యాయి. ఇలాంటి



వాతావరణం లో ఈ చట్టం నిష్పక్షపాతంగా తన పని తాను చేసుకుపోతుంది అంటే నమ్మడం కష్టం.

అయితే ఆదర్శం అక్కరలేదా అంటే కావాలి. ఆ చట్టం ప్రభావవంతమైన రీతికి ఎన్నికల విధానం ఎదగాలి. అవినీతి రహిత ఎన్నికలు,రాజకీయాల కోసం దశల వారీ సంస్కరణలు రావాలి. ఆ దిశగా ప్రయాణం ఇంకా మొదటి దశలోనే ఉంది. అది కూడా ఒక అడుగు ముందుకు,రెండడుగులు వెనక్కి.

డా.డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
: 9440836931.

సూర్య
విజయవాడ
శుక్రవారం
29 ఆగస్టు 2025



# బిజినెస్

## హైదరాబాద్‌లో డోమిసిల్ జర్మనీ సిగ్నేచర్ సోఫాలు ప్రారంభం

### ఫెస్టివల్ సీజన్‌కు స్టైల్, కంఫర్ట్‌తో కొత్త సోఫా కలెక్షన్

డోమిసిల్ జర్మనీ ఈ పండుగ కాలాన్ని మరింత శోభాయమానంగా మార్చేందుకు తన సిగ్నేచర్ సోఫాల కలెక్షన్‌ను హైదరాబాద్‌లోని క్వాడ్రో లివింగ్ వద్ద ప్రారంభించింది. ఈ సోఫాలు ఆధునిక జీవితశైలికి తగ్గట్టు రూపొందించబడి, అధిక నాణ్యత, కంఫర్ట్, మరియు వ్యక్తిగతీకరణను సమ్మిళితం చేస్తాయి. 30కి పైగా లెదర్ మరియు 75 ఫ్యాబ్రిక్ ఆప్షన్లలో, విస్తృత రంగుల ఎంపికలతో వీటిని సొంత ఇంటి డిజైన్‌కు అనుగుణంగా తయారు చేసుకోవచ్చు.ఈ కలెక్షన్‌లోని ముఖ్య ఆకర్షణలుగా కుబో, బిల్బావో, ఆర్డియా, బైలీ, రైన్‌హోల్డ్, డుయో, బూమరాంగ్, సిరియస్, సండౌన్, మరియు బాస్కో వంటి డిజైన్‌లు ఉన్నాయి. ప్రతి సోఫా ప్రత్యేక లక్షణాలతో రూపొందించబడి, పండుగ వేళ వేడుకలకు అనుగుణంగా ఫంక్షనాలిటీ మరియు స్టైలిష్ లుక్‌ను అందిస్తుంది. బైలీ మరియు బాస్కో వంటి డ్యూయల్ మోటార్ రీక్లైనర్లు యుఎస్‌బీ పోర్ట్స్, వైర్‌లెస్ చార్జింగ్, జీరో గ్రావిటీ రీక్లైనింగ్ వంటి ఆధునిక ఫీచర్లతో ఆకట్టుకుంటున్నాయి. ఈ సీజన్‌లో ఇంటీరియర్‌ను అందంగా, సౌకర్యవంతంగా మార్చుకోవాలనుకునే వారికి డోమిసిల్ సిగ్నేచర్ సోఫా కలెక్షన్ చక్కటి ఎంపిక. జూబ్లీ హిల్స్‌లోని క్వాడ్రో లివింగ్‌లో అందుబాటులో ఉన్న ఈ కలెక్షన్ ద్వారా మ్యూచువల్ గ్యాథరింగ్స్‌కు తగిన చక్కటి కూర్చునే వాతావరణం సృష్టించుకోవచ్చు.



ఈ సిగ్నేచర్ కలెక్షన్‌లో ప్రతి సోఫా వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా ప్రత్యేకంగా మోడ్యూలర్ డిజైన్లు, చేంజ్ చేయగల బ్యాక్ రెస్టులు, స్టోరేజ్ ఎంపికలు, మరియు హై-టెక్ ఫీచర్లతో అందుబాటులో ఉంది. గదికి సరిపడే పరిమాణం, రంగు, మరియు ఆకృతి ఎంపిక చేసుకునే స్వేచ్ఛ ఉండటంతో ఇంటీరియర్ డిజైన్ ప్రేమికులకు ఇది గొప్ప అవకాశం. డోమిసిల్ సోఫాలు ఫర్నిచర్‌ను కేవలం వినియోగ వస్తువుగా కాకుండా, ఒక ఆత్మీయతతో కూడిన జీవితశైలిగా మార్చే లక్ష్యంతో రూపకల్పన చేయబడ్డాయి.

## ఎరిస్ లైఫ్సైన్సెస్ స్టెరైల్ ఇంజెక్టబుల్స్‌కు అన్విసా ఆమోదం

### అహ్మదాబాద్ యూనిట్‌కు బ్రెజిల్ అన్విసా ఆమోదం లభించింది

ఎరిస్ లైఫ్సైన్సెస్ లిమిటెడ్‌కు చెందిన స్టెరైల్ ఇంజెక్టబుల్స్ తయారీ యూనిట్‌కు బ్రెజిల్ జాతీయ ఆరోగ్య నియంత్రణ సంస్థ అన్విసా నుండి ఆమోదం లభించింది. ఇది సంస్థ 2024లో స్విస్ పరెంటరల్స్‌ను స్వాధీనం చేసుకున్న తరువాత వచ్చిన కీలక పురోగతిగా పేర్కొనబడుతోంది. ఈ యూనిట్ ఇప్పటికే యూరోపియన్ యూనియన్ జిఎంపి మరియు పిఐసి/ఎస్ ప్రమాణాలను అందుకుంది. స్విస్ పరెంటరల్స్ యూనిట్లు మెక్సికో, చిలీ, అర్జెంటినా, పెరూ వంటి లాటిన్ అమెరికా దేశాలకు ఉత్పత్తులను ఇప్పటికే సరఫరా చేస్తున్నాయి.

ఈ ఆమోదం సంస్థకు బ్రెజిల్ మార్కెట్లో ఉత్పత్తుల ప్రారంభానికి దారితీస్తుంది మరియు లాటిన్ అమెరికా ఫార్మా మార్కెట్‌ను సమగ్రంగా చేరుకునే అవకాశం కల్పిస్తుంది. సంస్థ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ అమిత్ బక్షీ ఈ విజయాన్ని సంస్థ నాణ్యత ప్రమాణాలకు వచ్చిన గుర్తింపుగా అభివర్ణించారు. కంపెనీ గత సంవత్సరం చేసిన పెట్టుబడులు మంచి ఫలితాలు ఇస్తున్నాయని, రాబోయే త్రైమాసికాల్లో మరిన్ని అభివృద్ధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## 360 వన్ అసెట్ పుణేలో 50% వాటా సాధించింది

### బ్రూక్‌ఫీల్డ్ ఆస్తిలో 2400 కోట్ల పెట్టుబడి పెట్టింది

360 వన్ అసెట్ తమ రియల్ అసెట్స్ ఫండ్ ద్వారా పుణేలోని కల్యాణి నగర్‌లో ఉన్న బ్లూగ్రాస్ బిజినెస్ పార్క్‌లో 50 శాతం వాటా సంపాదించింది. ఇది 2 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్-ఏ మిక్స్‌డ్ యూజ్ ఆఫీస్ ప్రాజెక్ట్‌గా ఉండగా, మొత్తం విలువ సుమారు 2400 కోట్ల రూపాయలు (280 మిలియన్ డాలర్లు)గా ఉంది. ప్రాజెక్టులో ఇప్పటికే మాస్టర్‌కార్డ్‌కు లీజుకు ఇచ్చిన టవర్ ఉండగా, మరో టవర్ నిర్మాణంలో ఉంది. ఈ ఒప్పందం భారతదేశంలోని కార్పొరేట్ రియల్ ఎస్టేట్ రంగంలో గ్లోబల్ ఇన్వెస్టర్లు మరియు దేశీయ ఫండ్ల మధ్య మొదటి రకమైన భాగస్వామ్యంగా నిలిచింది.ఈ పెట్టుబడి ద్వారా 360 వన్ అసెట్, దేశంలోని ప్రధాన నగరాల్లో స్థిరాస్తి రంగంలో తాము చేసిన బలమైన అడుగును మరింతగా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. బ్రూక్‌ఫీల్డ్ ఈ ఆస్తి నిర్వహణ, అభివృద్ధి, లీజింగ్ బాధ్యతలను కొనసాగించనుంది. రెండు సంస్థల ప్రతినిధులు ఈ భాగస్వామ్యంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ దీన్ని భారతీయ ఆఫీస్ మార్కెట్‌పై ఉన్న మద్దతుగా పేర్కొన్నారు. శార్దూల్ అమర్‌చంద్ మంగళదాస్ బ్రూక్‌ఫీల్డ్‌కు, వెరిటాస్ లీగల్ 360 వన్ అసెట్‌కు న్యాయసలహాదారులుగా వ్యవహరించారు.

## మొల్బియో ఐపీవో కోసం సెబీకి డీఆర్హెచ్పీ దాఖలు

### రూ. 200 కోట్ల తాజా మూలధనం సమీకరించనుంది



పాయింట్-ఆఫ్-కేర్ డయాగ్నస్టిక్ కంపెనీ అయిన మొల్బియో డయాగ్నస్టిక్స్ లిమిటెడ్ తమ మొదటి పబ్లిక్ ఇష్యూకోసం క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్హెచ్పీ)ను దాఖలు చేసింది. ఈ ఐపీవోలో భాగంగా రూ. 200 కోట్ల విలువైన తాజా షేర్ల జారీ చేయబోతుండగా, 1.25 కోట్ల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా విక్రయం జరగనుంది. తాజా మూలధనంలో రూ. 172.8 కోట్లు క్యాపెక్స్ అవసరాలకు కేటాయించబడ్డాయి, ఇందులో ఆరోఅండి సదుపాయాల కోసం రూ. 99.3 కోట్లు, ప్లాంట్, మెషినరీ కోసం రూ. 73.5 కోట్లు ఉన్నాయి.

మొల్బియో యొక్క 'ట్రూనాట్' ప్లాట్‌ఫామ్ 100కి పైగా దేశాలలో పేటెంట్ పొందినదిగా ఉంది, బ్యాటరీతో నడిచే పీసీఆర్ టెస్టింగ్ వ్యవస్థగా గ్రామీణ ప్రాంతాల్లో వేగంగా నిర్ధారణ చేసే సామర్థ్యం కలిగి ఉంది. సంస్థకు గోవా, విశాఖపట్నం, బెంగళూరులో మొత్తం ఐదు తయారీ కేంద్రాలు ఉన్నాయి. మార్చ్‌లోని యూనిట్‌లో తక్కువ బరువుతో ఉండే ఎక్స్-రే పరికరాలు, మొబైల్ డిజిటల్ ఎక్స్-రేలు తయారు అవుతున్నాయి. 2025 మార్చి 31 నాటికి, సంస్థ వార్షికంగా 3,600 పరికరాలు, 3.9 కోట్ల ట్రూనాట్ టెస్ట్ కిట్లు ఉత్పత్తి చేయగలిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొల్బియో రూ. 1020 కోట్ల ఆదాయం, రూ. 138.5 కోట్ల నికర లాభాన్ని సాధించింది.

## ఈ-కామర్స్, టెక్ స్టార్టప్‌లు ఫ్రెషర్ హైరింగ్‌లో ముందున్నారు

### 2025 జూలై-డిసెంబరులో 88% హైరింగ్ ఉద్దేశం వెల్లడించారు





టీమ్‌లీజ్ ఎడ్టెక్ తాజా కెరీర్ అవుట్‌లుక్ రిపోర్ట్ ప్రకారం, 2025 జూలై-డిసెంబరు కాలానికి ఈ-కామర్స్ %ఆ% టెక్నాలజీ స్టార్టప్ రంగాలు అత్యధికంగా 88% ఫ్రెషర్ హైరింగ్ ఉద్దేశాన్ని చూపిస్తున్నాయి. రిటైల్ (87%) మరియు మాన్యుఫ్యాక్చరింగ్ (82%) రంగాలు కూడా నూతన ఉద్యోగార్థులకు బలమైన అవకాశాలు కల్పించనున్నాయి. నగరాల వరంగా బెంగళూరు 81%తో అగ్రస్థానంలో ఉండగా, ముంబయి (67%) మరియు చెన్నై (59%) తర్వాత ఉన్నాయి. మొత్తం ఫ్రెషర్ హైరింగ్ ఉద్దేశం జనవరి-%జూన్ 2025తో పోల్చితే 4% తగ్గి 70%కు చేరింది, ఇది కొన్ని రంగాల్లో అనుభవం ఉన్న ఉద్యోగులను నియమించాలనే ప్రాధాన్యతను సూచిస్తుంది.

డిగ్రీ అప్రెంటిస్‌షిప్‌పై డిమాండ్ పెరుగుతుండగా, మాన్యుఫ్యాక్చరింగ్ (37%), ఇంజనీరింగ్ %ఆ% ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (29%), ఐటీ (18%) రంగాలు ముందున్నాయి. బెంగళూరు, చెన్నై, పుణె అప్రెంటిస్ హైరింగ్‌లో అగ్రస్థానాల్లో ఉన్నాయి. చిన్న సంస్థలు పెద్ద సంస్థల కంటే ఫ్రెషర్లను నియమించేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి, వారి సామర్థ్యం పరిమితంగానే ఉంది. ఐటీ ఇంజనీర్, క్లౌడ్ ఇంజనీర్, ప్రాసెస్ ఆటోమేషన్ అనలిస్ట్ వంటి టెక్నికల్ రోల్స్‌కు డిమాండ్ ఉన్నట్టే, కమ్యూనికేషన్, సమస్య పరిష్కారం, డిజిటల్ ఫ్లూయెన్సీ వంటి వ్యవహార నైపుణ్యాలు కూడా కీలకంగా మారాయి. పరిశ్రమలు మార్పుతో, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ నైపుణ్యాలను కలగలిపిన ఫ్రెషర్లు మంచి అవకాశాలను పొందగలరని సంస్థ సీఈఓ శంతను రూజ్ పేర్కొన్నారు.

## అమెరికా 50% టారిఫ్ ప్రభావం: భారత రప్తానులపై దెబ్బ

### రూ. 45 బిలియన్ల భారత ఎగుమతులపై ప్రభావం పడనుంది

2025 ఆగస్ట్ 27 నుండి అమలులోకి రానున్న అమెరికా టారిఫ్ ఆదేశాల ప్రకారం, సుమారు 45 బిలియన్ల విలువైన భారత ఎగుమతులు గణనీయమైన దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వస్త్ర పరిశ్రమ, రత్నాల మరియు ఆభరణాల రంగాలు ఇవి ఎక్కువగా కార్మిక ఆధారిత రంగాలు కావడంతో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. అయితే, ఔషధాలు, స్మార్ట్‌ఫోన్లు మరియు ఉక్కు వంటి రంగాలు మినహాయింపుల, ప్రస్తుత టారిఫ్ నిర్మాణం మరియు దేశీయ వినియోగం వలన తక్కువ ప్రభావాన్ని కలిగి ఉన్నాయి. భారతదేశం ప్రస్తుతం అమెరికాతో సుమారు %ఆ%41 బిలియన్ ట్రేడ్ సర్ప్లస్‌ను కలిగి ఉంది, కానీ ఈ టారిఫ్‌ల వలన అది డెఫిసిట్‌గా మారే ప్రమాదం ఉంది.

**ప్రత్యర్థుల లాభం - భారత్ పోటీకి తక్కువగా మారే అవకాశం:**

చైనా, వియత్నాం వంటి దేశాలపై టారిఫ్‌లు తక్కువగా ఉండటంతో (చైనా 30%, వియత్నాం 20%), భారత ఉత్పత్తులు అమెరికాలో పోటీకి లోనవుతాయి. వస్త్రరంగంలో భారత్ గత ఐదేళ్లలో అమెరికాలో మార్కెట్ షేర్ పెంచుకున్నా, ఇప్పుడు టారిఫ్‌లు 50%కు పెరగడం వలన అది తిరిగి తగ్గే అవకాశం ఉంది. మత్స్యకారులు ముఖ్యంగా రొయ్యలు ఎగుమతి చేసేవారు గణనీయమైన నష్టాలను ఎదుర్కొంటారు. ఇదే సమయంలో, అమెరికా వినియోగదారులకు ధరలు పెరగడం, అక్కడి పరిశ్రమల ఖర్చులు పెరగడం వంటి ప్రభావాలు కనిపించనున్నాయి. టారిఫ్‌ల దీర్ఘకాలంలో అమెరికా జీడీపీపై 40-50 బిపిఎస్ ప్రభావం చూపించి, ఇన్ఫ్లేషన్ ఖర్చులను పెంచే అవకాశం ఉంది.ఇటీవలి సంధానం పోస్ట్-ట్రంప్ ప్రభావాలు మరియు బలహీనమైన డాలర్ కారణంగా - ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఆటోలు మరియు కమ్యూనర్ డ్యూరబుల్స్ వంటి దిగుమతి-సున్నితమైన రంగాలలో - యుఎస్ ద్రవ్యోల్బణ ఒత్తిడిని పునరుద్ధరించే సంకేతాలను చూపించడం ప్రారంభించింది.

## భారీ నష్టాల్లో సూచీలు.. 24,500 స్థాయికి నిఫ్టీ

### టారిఫ్ ఎఫెక్ట్ గాపేర్కొన్న మార్కెట్ వర్గాలు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలు అమల్లోకి రావడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీనికితోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాల కొనసాగుతుండడం వంటి కారణాలు ఆజ్యం పోశాయి. ముఖ్యంగా బ్యాంక్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలను పడేశాయి. దీంతో సెన్సెక్స్ దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 24,500 స్థాయికి చేరింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4 లక్షల కోట్ల మేర ఆవిరై రూ.445 లక్షల కోట్లకు చేరింది.



సెన్సెక్స్ ఉదయం 80,754.66 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,786.54) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 80,013.02 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 705.97 పాయింట్ల నష్టంతో 80,080.57 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 211.15 పాయింట్ల నష్టంతో 24,500.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 87.63గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ప్రధానంగా నష్టాలు చవిచూశాయి. టైటాన్, ఎల్‌అండ్‌టీ, మారుతీ సుజుకీ, యాక్సిస్ బ్యాంక్, రిలయన్స్ షేర్లు లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ముగియగా.. యూరప్ మార్కెట్లలోనూ అదే ధోరణి కనిపిస్తోంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.79 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,397 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

కారణాలు ఇవీ..

ట్రంప్ విధించిన 25 శాతం అదనపు సుంకాలు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. మన ఎగుమతులపై దీని ప్రభావం ఉండడంతో మన మార్కెట్లు నష్టపోయాయి.విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఆగస్టు 26న రూ.6500 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. గడిచిన మూడు వరుస సెషన్లలో వీరు సెల్లర్లుగా కొనసాగుతుండడం మన మార్కెట్లపై ప్రభావం చూపింది.

## అశ్రయ ఆకృతి - ఆప్టమ్ ఇండియా 'మొబైల్ హియరింగ్ క్లినిక్'

హైదరాబాద్ : సమగ్ర ఆరోగ్య సంరక్షణ దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా, వికలాంగులను సాధికారత చేయడంలో కృషి చేస్తున్న అశ్రయ ఆకృతి అనే స్వచ్ఛంద సంస్థ, ఆప్టమ్ ఇండియాతో భాగస్వామ్యాన్ని మరింత బలపరుస్తూ అశ్రయ ఆకృతి మొబైల్ హియరింగ్ క్లినిక్‌ను ఆవిష్కరించింది. పూర్తిగా సకల సదుపాయాలతో సిద్ధమైన ఈ మొబైల్ యూనిట్, హైదరాబాద్‌లోని వెనుకబడిన వర్గాలకు నేరుగా చేరుకొని సమగ్ర చెవి-%ముక్కు%-%గొంతు ఆరోగ్య సేవలను అందించనుంది. ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక వైద్య పరికరాలు, శ్రవణ పరీక్షలు, తొందరగా గుర్తింపు, సకాలంలో చికిత్సలు లాంటి కీలక సేవలు అందుబాటులోకి వస్తాయి. వెనుకబడిన సమాజాల గడప వద్దకే ఆరోగ్య సేవలను తీసుకెళ్లడం ద్వారా, ఈ మొబైల్ క్లినిక్ ఆరోగ్య లోటుపాట్లను పూడ్చి వినికిడి సమస్యలతో బాధపడుతున్న వారి జీవిత నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మొబైల్ హియరింగ్ క్లినిక్ను అశ్రయ ఆకృతి వ్యవస్థాపకుడు డి.పి.కె. బాబు , ఆప్టమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఉమ రత్నం కృష్ణన్ తో కలిసి ఆప్టమ్ హైదరాబాద్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రారంభోత్సవంతోపాటు పలు కమ్యూనిటీ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించబడతాయి. వీటిలో లబ్ధిదారులు ఉచిత పరీక్షలు, నిపుణులైన ఈఎంటి వైద్యుల సలహాలు పొందవచ్చు.



ఈ సందర్భంగా అశ్రయ ఆకృతి వ్యవస్థాపకుడు డి.పి.కె. బాబు గారు మాట్లాడుతూ "%-% "అశ్రయ ఆకృతిలో, ఒక చిన్నారి వినికిడి పొందినప్పుడు వారి లోకమే ఎలా మారిపోతుందో మేము చూశాం. విద్య, స్నేహాలు, భవిష్యత్తు అవకాశాలకై కొత్త తలుపులు తెరుచుకుంటాయి. ఆప్టమ్ ఇండియాతో భాగస్వామ్యంలో ప్రారంభిస్తున్న మొబైల్ హియరింగ్ క్లినిక్ ఈ వాస్తవాన్ని మార్చడానికి హృదయపూర్వకమైన అడుగు. వెనుకబడిన వర్గాలకు నేరుగా చేరుకొని, వినికిడి సమస్యలను తొందరగా గుర్తించి చికిత్స చేయడం మాత్రమే కాదు, ఆశ, గౌరవం, ఆత్మవిశ్వాసం పునరుద్ధరించడం కూడా మా లక్ష్యం" అని అన్నారు.

## హీరోస్ ఆఫ్ హైదరాబాద్ 2025 పురస్కారాలకు ఘన ఆరంభం

### సహజత, సేవా భావం, ప్రతిభను ఘనంగా సత్కరించిన వేడుక





హైదరాబాద్ నగరంలో ఆగస్టు 28న ప్రతిభ విజయాలు నిర్వహించిన "హీరోస్ ఆఫ్ హైదరాబాద్ 2025" అవార్డుల నగర ప్రతిభావంతులకు, సేవా నిబద్ధత గలవారికి ఘనంగా ప్రదానం చేశారు. ఈ వేడుకకు నిర ఆనంద్ (హైదరాబాద్ పోలీస్ కమిషనర్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రముఖ సంస్థల నేతలు, ప్రజాప్రతినిధులు గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. 13 విభాగాల్లో 75 మందికి పైగా అవార్డులు ప్రదానం చేయగా, కొలొనెల్ ఎస్‌ఎంకె ఖాన్ (1971 యుద్ధ వేతరన్), రీసైకల్ సహ వ్యవస్థాపకులు ఏక్తా నరైన్, ఉదై ఇట్ చెందిన సయంతన్ బోస్ లాంటి ప్రఖ్యాతులు సత్కారం పొందారు.ఈ వేడుకలో డిక్షిక డిబిఐసి (టీటీజాక్స్), సప్నీ అండ్ ది వైట్ (ఇండీ బ్యాండ్), నిరంతర్ ఘంటా ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. బోట్ వ్యవస్థాపకుడు మొహమ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ, "ఇది సాధారణ అవార్డ్ వేడుక కాదు, ఇది హైదరాబాద్ ప్రజల కథ" అన్నారు. ఈ అవార్డుల నామినేషన్ ఫీజు లేకుండా, స్పాన్సర్ ప్రాధాన్యత లేకుండా, పూర్తి స్థాయి జ్యూరీ ఆధారంగా జరుగుతుండటంతో, నిజమైన ప్రతిభకు న్యాయం చేస్తూ నగరంలోని విశ్వసనీయ పురస్కారాలుగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ నగర సేవా గాథలు, సామాజిక ప్రభావం కలిగిన వ్యక్తుల కృషి మరింత వెలుగులోకి వచ్చింది.

## అబ్రిల్ పేపర్ టెక్ ఐపిఓకు ఆహ్వానం, ఆగస్టు 29న ప్రారంభం

### రూ.13.42 కోట్లు సేకరణకు అబ్రిల్ పబ్లిక్ ఇష్యూ ప్రారంభం

సబ్లిమేషన్ హీట్ ట్రాన్స్‌ఫర్ పేపర్ తయారీలో ప్రత్యేకంగా ఉన్న సూరత్‌కు చెందిన అబ్రిల్ పేపర్ టెక్ లిమిటెడ్, బీఎస్ఈ-చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాల ప్లాట్‌ఫామ్‌లో తన మొదటి పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ. 13.42 కోట్ల వరకు నిధులను సేకరించేందుకు సిద్ధమైంది. ఈ పబ్లిక్ ఇష్యూ ఆగస్టు 29న ప్రారంభమై సెప్టెంబర్ 2న ముగుస్తుంది. ఒక్కో షేరు ₹10 ముఖ విలువతో ₹61 స్థిర ధరకు విడుదల కానుంది. మొత్తం 22 లక్షల షేర్లను ఇష్యూ చేయబోతున్నారు.ఇష్యూ ద్వారా వచ్చిన నిధులను కంపెనీ రెండు ఆటోమేటిక్ సబ్లిమేషన్ పేపర్ యంత్రాల కొనుగోలుకు, వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాలకు, మరియు ఐపిఒ సంబంధిత ఖర్చులకు వినియోగించనుంది. కంపెనీ ప్రస్తుతం ఏడాదికి 600 లక్షల మీటర్ల సామర్థ్యం కలిగి ఉండగా, విస్తరణ అనంతరం అది 1,450 లక్షల మీటర్లకు చేరుకోనుంది. మల్టీ-జీఎస్ఎం సెన్సిటైజేషన్‌తో పాటు, కటింగ్, ప్యాకేజింగ్, రెడీమేడ్ దుస్తుల ప్రింటింగ్‌కు బలమైన దృష్టితో బీ2బీ మరియు బీ2సీ విస్తరణపై కంపెనీ దృష్టి పెట్టింది.





## ఫ్లిప్‌కార్ట్-ఎస్‌బీఐ కార్డు సహయోగా కొత్త క్రెడిట్ కార్డు

### ఫ్లిప్‌కార్ట్, ఎస్‌బీఐ కార్డు కొత్త క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ప్రారంభం



ఎస్‌బీఐ కార్డు మరియు ఫ్లిప్‌కార్ట్ సంయుక్తంగా 'ఫ్లిప్‌కార్ట్ ఎస్‌బీఐ క్రెడిట్ కార్డ్'ను విడుదల చేశాయి. ఈ కార్డు వినియోగదారులకు షాపింగ్ అనుభవాన్ని మెరుగుపరచే విధంగా ప్రత్యేకమైన క్యాష్‌బ్యాక్ ప్రయోజనాలతో రూపకల్పన చేయబడింది. మైంత్రాపై 7.5%, ఫ్లిప్‌కార్ట్, షాప్సీ, క్లియర్‌ట్రిప్‌పై 5% క్యాష్‌బ్యాక్ లభిస్తుంది.ఈ క్రెడిట్ కార్డు ద్వారా ఫుడ్ డెలివరీ, ప్రయాణం, ఆరోగ్య సేవలు, వినోద రంగాల్లో (ఉదా: జొమాటో, ఉబెర్, నెట్‌మెడ్స్, పీవీఆర్) 4% క్యాష్‌బ్యాక్, ఇతర అన్ని లావాదేవీలపై 1% అపరిమిత క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ₹3,50,000 వార్షిక ఖర్చుతో రిన్యూవల్ ఫీజు మాఫీ, ₹500 జాయినింగ్ ఫీజుతో పాటు ₹1,250 విలువైన వెల్కమ్ బెనిఫిట్స్ లభ్యమవుతాయి.వినియోగదారులు ఫ్లిప్‌కార్ట్ యాప్ ద్వారా సులభంగా డిజిటల్‌గా అప్లై చేసుకోవచ్చు. కార్డు మాస్టర్‌కార్డ్ మరియు వీసా ప్లాట్‌ఫామ్స్‌పై అందుబాటులో ఉంది. ప్రారంభ ఆఫర్‌గా, ప్రతిరోజు 10 సామ్‌సంగ్ గెలాక్సీ స్మార్ట్‌వాచ్లు మరియు 100 అమ్మేజ్ పవర్ బ్యాంకులు గెలిచే అవకాశముంది.

## లెక్సస్ ఇండియా స్మార్ట్ ఓనర్‌షిప్ ప్లాన్ ప్రారంభించింది

### లెక్సరీ కార్లు ఇప్పుడు సులభమైన ఈఎంఐలతో అందుబాటులో



లెక్సస్ ఇండియా స్మార్ట్ ఓనర్‌షిప్ ప్లాన్‌ను ప్రకటించింది, ఇది లెక్సస్ కార్లను మరింత అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా రూపకల్పన చేయబడింది. దీని ద్వారా, కారును స్వంతం చేసుకోవాలనుకునే వారు దీర్ఘకాలిక ఆర్థిక భారం లేకుండా తక్కువ ఈఎంఐలతో లెక్సస్ కార్లను పొందవచ్చు. ఈ ప్లాన్ 'లెక్సస్ ప్రామిస్' పథకంలో భాగంగా అమలవుతోంది.

ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా, గ్యారంటీడ్ ఫ్యూచర్ వాల్యూ (జిఎఫ్‌వి) ద్వారా భవిష్యత్తులో రీసేల్ విలువ ముందుగానే తెలియజేయబడుతుంది. ముగింపులో, వినియోగదారులు కారును తిరిగి ఇవ్వొచ్చు, ఉన్నదే ఉంచుకోవచ్చు లేక కొత్త లెక్సస్‌కి అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు ఎంపిక చేసుకోవచ్చు. ఈ పథకం ఇవన్, ఎన్ఎక్స్, ఆర్ఎక్స్ మోడళ్లపై అందుబాటులో ఉంది.లెక్సస్ ఇండియా తన వినియోగదారులకు 8 సంవత్సరాల లేదా 1,60,000 కిలోమీటర్ల వారంటీని అందిస్తోంది. అదనంగా, 3, 5, లేదా 8 సంవత్సరాల లెక్సస్ లగ్జరీ కేర్ సర్వీస్ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. ఇవి కార్ ఓనర్‌షిప్ అనుభవాన్ని మరింత సౌకర్యవంతంగా, నమ్మకంగా మార్చేలా రూపొందించబడ్డాయి.

## మారుతి సుజుకీ ట్రూ వాల్యూ 60 లక్షల అమ్మకాలు

### ఉన్నతమైన విశ్వసనీయతతో ప్రీ-ఓన్డ్ కార్లలో నంబర్ వన్

మారుతి సుజుకీ ట్రూ వాల్యూ (ఎంఎస్‌టీవీ) 60 లక్షల ప్రీ-ఓన్డ్ కార్ల అమ్మకాలు పూర్తి చేసుకొని కీలక మైలురాయిని సాధించింది. 2001లో ప్రారంభమైన ఈ సేవ, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4.92 లక్షలకుపైగా కార్లను విక్రయించింది. యువ వినియోగదారుల్లో ఎక్కువ ఆదరణ ఉన్న ఎంఎస్‌టీవీ ద్వారా 85% కొనుగోలు చేసే వారు మొదటిసారిగా కార్ కొనుగోలు చేసే వాళ్లే కావడం గమనార్హం.ప్రతి ట్రూ వాల్యూ సర్టిఫైడ్ కార్ 376 పాయింట్ల క్వాలిటీ చెక్‌కు లోనవుతుంది. మారుతి జెన్యూయిన్ భాగాలతో రీఫర్బిష్ చేసి, వాహన చరిత్ర మరియు పత్రాల పరిశీలన తర్వాతే అమ్మకానికి ఉంచుతారు.అలాగే, మారుతి స్మార్ట్ ఫైనాన్స్ ద్వారా సులభమైన లోన్ ఎంపికలు లభించడంతో ప్రీ-ఓన్డ్ కార్లు మరింత అందుబాటులోకి వచ్చాయి.





## యూనిలాబ్ ఈఆర్పీ మోడర్నైజేషన్‌కు టీసీఎస్ భాగస్వామ్యం

### ఎస్‌ఎపి రైజ్ తో క్లౌడ్ ఆధారిత డిజిటల్ మార్పు ప్రారంభం

యూనిలాబ్-టీసీఎస్ భాగస్వామ్యం: క్లౌడ్ ఆధారిత డిజిటల్ మార్పు ఫిలిప్పీన్స్‌కి చెందిన ప్రముఖ ఔషధ సంస్థ యూనిలాబ్, తన కోర్ వ్యాపార వ్యవస్థలను ఆధునీకరించేందుకు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ను ఎంపిక చేసుకుంది. ఈ భాగస్వామ్యం కింద టీసీఎస్, యూనిలాబ్‌ను లెగసీ ఈఆర్పీ వ్యవస్థల నుండి ఎస్‌ఎపిఎస్/4హానా (రైజ్ తో ఎస్‌ఏపి అన్ ఎడిట్స్)ఆధారిత ఆధునిక క్లౌడ్ డిజిటల్ కోర్‌కు మారుస్తుంది. ఈ మార్పు సంస్థకు గణనీయమైన డేటా ఎనలిటిక్స్ సామర్థ్యాలను, మెరుగైన నిర్ణయాలు తీసుకునే శక్తిని, మరియు సరఫరా శృంఖలలో స్థిరత్వాన్ని అందించనుంది.

**ఫిలిప్పీన్స్‌లో టీసీఎస్ వృద్ధి ఆరోగ్య రంగానికి తోడ్పాటు**

ఈ ప్రాజెక్టును టీసీఎస్ పూర్తి స్థాయిలో అమలు చేస్తుంది ఒ వ్యూహం రూపకల్పన నుండి డేటా మైగ్రేషన్, టెస్టింగ్, మార్పు నిర్వహణ వరకు అన్ని దశల్లో నిపుణతను అందిస్తుంది. టీసీఎస్ తన ఆరోగ్య మరియు జీవ శాస్త్ర రంగాల్లో 25 ఏళ్ల అనుభవంతో, ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంస్థలకు మార్పులను విజయవంతంగా అందించింది. ఫిలిప్పీన్స్‌లో 2008 నుండి కార్యకలాపాలు సాగిస్తున్న టీసీఎస్, అనేక రంగాల్లో స్థానిక కంపెనీల డిజిటల్ మార్పులను ముందుకు నడిపిస్తోంది.

## మయన్మార్‌లో చిక్కుకున్న 37 మంది భారత్‌కు రాక

### విదేశాంగ శాఖ చర్యతో మోసపూరిత కేంద్రాలనుంచి విముక్తి



2025 ఆగస్టు 27న, ఆకర్షణీయ ఉద్యోగాల వాగ్దానాలతో మయన్మార్‌కు తరలించి సైబర్ నేరాలకు బలిఅయిన 37 మంది భారతీయులు ప్రభుత్వ రక్షించి స్వదేశానికి తీసుకువచ్చింది. భారత విదేశాంగ శాఖ, మయన్మార్‌లో భారత రాయబార కార్యాలయం, స్థానిక అధికారులతో కలిసి ఈ రక్షణ చర్య చేపట్టారు. థాయిలాండ్‌లోని భారత రాయబార కార్యాలయం సహకారంతో వారి తిరిగిరాక సాధ్యమైంది.ఈ 37 మంది ఆగస్టు 26న థాయిలాండ్‌లోని మే సాట్ మార్గంగా భారత్‌కు చేరుకున్నారు. జూలై 2022 నుండి ఇప్పటివరకు ఇలాంటిదే గల మోసాల్లో చిక్కిన మొత్తం 1,295 మంది భారతీయులు విముక్తులయ్యారని విదేశాంగ శాఖ వెల్లడించింది.

**దౌత్య కార్యాలయాలు హెచ్చరికగా పేర్కొన్నది:** విదేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లేముందు ఆఫర్లను ధృవీకరించుకోవాలి.థాయిలాండ్‌లో పని చేయాలంటే వీసా, వర్క్ పర్మిట్ తప్పనిసరి.టూరిస్ట్ వీసాతో వెళ్లి ఉద్యోగంలో చేరడం చట్ట విరుద్ధం.ఇలాంటి మోసాలను నివారించేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారు.

## ఇన్ఫినిక్స్ హాట్ 60ఐ 5జి భారత్‌లో విడుదల

### ₹9,299 ధరతో 5జి, భారీ బ్యాటరీ, శక్తివంతమైన ఫీచర్లు

ఇన్ఫినిక్స్ సంస్థ తన తాజా స్మార్ట్‌ఫోన్ హాట్ 60ఐ 5జిను ₹9,299 మార్కెట్లో విడుదల చేసింది. ఈ ఫోన్ అందరికి 5జి కనెక్టివిటీని అందించడంతో పాటు, 6000ఎంఏహెచ్ బ్యాటరీ, 8జిబి ర్యామ్ (4జిబి ఇంటర్నల్ ఒ 4జిబి వర్చువల్), మరియు 128జిబి నిల్వ సామర్థ్యంతో మార్కెట్లో ఉన్న ఇతర ఫోన్లతో పోటీ పడుతోంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6400 ప్రాసెసర్ ఆధారంగా పనిచేసే ఈ ఫోన్‌లో అల్ట్రా లింక్ అనే ప్రత్యేక సాంకేతికత ఉంది, ఇది నెట్‌వర్క్ లేకపోయినా పక్క ఫోన్లకు కాల్ చేయగలుగుతుంది. ఫోన్ ఆండ్రాయిడ్ 15 ఆధారిత ఎక్స్ఓఎస్ 15పై పనిచేస్తోంది.ఈ డివైస్‌కి 50ఎంపీ కెమెరా, 6.75 అంగుళాల హెచ్‌డీ+ స్క్రీన్, 120హెర్ట్జ్ రిఫ్రెష్ రేట్, ఐపీ64 డస్ట్-వాటర్ రెసిస్టెన్స్, మరియు ఏఐ ఆధారిత సదుపాయాలు ఉన్నాయి. ముఖ్యంగా ఏఐ కాల్ అనువాదం, ఏఐ రాత సహాయం, ఏఐ వాల్‌పేపర్ తరం, వాయిస్ అసిస్టెంట్ వంటి ఫీచర్లు ఈ ధర వద్ద అందుబాటులో ఉండటం విశేషం. ఫోన్ షాడో బ్లూ, మాన్సూన్ గ్రీన్, ప్లం రెడ్, మరియు స్లీక్ బ్లాక్ రంగులలో లభించనుంది. ఫ్లిప్‌కార్ట్‌తో పాటు సమీప రిటైల్ స్టోర్లలో ఈ ఫోన్‌ను కొనుగోలు చేయవచ్చు.





## వివో ఇమాజిన్ అవార్డ్స్ మూడో ఎడిషన్ ప్రారంభం

### ఫోటోగ్రఫీ ప్రతిభను గుర్తించి ₹5 లక్షల బహుమతి





గ్లోబల్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ వివో, స్మార్ట్‌ఫోన్ ఫోటోగ్రఫీకి నూతన దిశ చూపిస్తూ, ఇమాజిన్ అవార్డ్స్ మూడో ఎడిషన్‌ను ప్రకటించింది. ఆగస్టు 22 నుండి నవంబర్ 30, 2025 వరకు ఎంట్రీలు స్వీకరించబడతాయి. పోటీకి ప్రకృతి, నైట్ %ఆ% లైట్, ఆర్కిటెక్చర్, మోషన్, పోర్ట్రెట్, స్ట్రీట్ %ఆ% కల్చర్ అనే 6 విభాగాలు ఉన్నాయి. గ్రాండ్ జ్యూరీ విజేతకు ₹5,00,000 నగదు బహుమతిగా లభిస్తుంది. ప్రతి కేటగిరీ విజేతకు వివో ఎక్స్200 ఫ్రోఫోన్ అందుతుంది. ప్రముఖ దర్శకులు జోయా అఖ్తర్ మహోరి జ్యూరీ చైర్‌గా కొనసాగనున్నారు.ఈ అవార్డుల లక్ష్యం ఒ సాధారణ ప్రజల నుంచి ప్రతిభావంతులైన ఫోటోగ్రాఫర్లను వెలికితీయడం. ముందటి ఎడిషన్‌లో 17,000 పైగా ఎంట్రీలు వచ్చాయి. విజేతలు మెంటార్‌షిప్ సెషన్లు, మాస్టర్‌క్లాస్‌ల ద్వారా ప్రోత్సాహం పొందారు. ఈ కార్యక్రమం 'హ్యూమన్-సెంట్రిక్ టెక్నాలజీ' తత్వానికి అనుగుణంగా, అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తూ కలవడిగా ప్లాట్‌ఫామ్ ముందడుగు వేస్తోంది. పాల్గొనదలచిన వారు %www.vivoimagine.com%వెబ్‌సైట్ ద్వారా తమ ఫోటోలు అప్లోడ్ చేయాలి.

## అమెజాన్ ఫ్రెష్ లో భారతీయ రుచుల ఉత్సవం ప్రారంభం

### ప్రాంతీయ వంటకాలు ఇప్పుడు 2 గంటల్లో ఇంటికే డెలివరీ

దేశవ్యాప్తంగా జరుపుకునే ఓణం, వినాయక చవితి, నవరాత్రి, దీపావళి వంటి పండుగల సందర్భంగా, అమెజాన్ ఫ్రెష్ తన ప్రత్యేక "లోకల్ డిలైట్స్ స్టోర్" ద్వారా భారతీయ సాంప్రదాయ వంటకాల రుచులను ఇంటికే తీసుకువస్తోంది. దేశంలోని 170ం నగరాల్లో 2 గంటల్లో డెలివరీతో, ఫిల్టర్ కాఫీ, మురుక్కు, మామిడి ఆవకాయ, మక్కాకొన్న పిండి వంటి రుచులు వినియోగదారులకందుబాటులో ఉంటాయి. ప్రైమ్ సభ్యులకు వేగవంతమైన డెలివరీ, అమెజాన్ పే తో అదనపు రాయితీలు లభిస్తాయి.ఈ స్టోర్‌లో దశాబ్దాల పాటు సంప్రదాయాన్ని ప్రతిబింబించే 10 ప్రాంతీయ వస్తువులు ఉన్నాయి %-% వాటిలో టాటా డిగ్రీ కాఫీ, సోయా మసాలా బియ్యం, గోంగూర పచ్చడి, ఇడియప్పం పిండి, పంజాబీ లస్సీ, గణేష్ పాపడ్, మక్కకొన్న పిండి, గుజరాతీ ఠేపల వంటి ఉత్పత్తులు ప్రధానంగా ఉన్నాయి. ఈ ఉత్సవ కాలంలో, కుటుంబ సభ్యులతో పంచుకునే భోజనాలను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు, ఇది వినియోగదారులకు ఒక అద్భుతమైన అవకాశం.



## మహారాష్ట్రలో సీఆర్ఐ సోలార్ పంపుల భారీ ప్రాజెక్టు

### ₹320 కోట్ల విలువైన సౌర నీటిపంపుల ఏర్పాటు ఆదేశం



మహారాష్ట్రలో వ్యవసాయ రంగానికి శాశ్వత నీటి పరిష్కారాన్ని అందించేందుకు, సీఆర్ఐ పంప్స్ ను మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎం.ఎస్.ఇ.డి.సి.ఎల్.) ఎంపిక చేసింది. "మాగెల్ త్యాలా సౌర్ కృషి పంప్" పథకం కింద, సీఆర్ఐకు ₹320 కోట్ల విలువైన ఆర్డరును ఇచ్చింది. ఇందులో భాగంగా 3 హెచ్‌పి, 5 హెచ్‌పి, 7.5 హెచ్‌పి సామర్థ్యాలతో కూడిన 10,714 ఆఫ్-గ్రిడ్ డీసీ సోలార్ వాటర్ పంపింగ్ సిస్టమ్స్ సరఫరా, డిజైన్, ఇన్‌స్టలేషన్, కమిషనింగ్ చేయనున్నారు. ప్రతి యూనిట్ ఐఓటీ ఆధారిత రిమోట్ మానిటరింగ్ వ్యవస్థతో వస్తూ, 5 సంవత్సరాల వారంటీ కలిగి ఉంటుంది.

ఈ ప్రాజెక్టు వల్ల గ్రామీణ ప్రాంతాలలో నీటి అందుబాటును మెరుగుపరచడమే కాకుండా, సంప్రదాయ ఇంధన వినియోగాన్ని తగ్గించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించనుంది. సీఆర్ఐ గ్రూప్ చైర్మన్ జి. సౌందరరాజన్ ఈ ఎంఎస్ఇడిసిఎల్ తో వ్యాపార విజయం కంటే రైతులకు సుస్థిర నీటి పరిష్కారాలను అందించే దిశలో అడుగుగా అభివర్ణించారు. రాష్ట్రానికి సమృద్ధిగల నీటిపారుదల సౌకర్యం కల్పించేందుకు, సీఆర్ఐ సోలార్ తన నైపుణ్యాన్ని ఉపయోగించి, నిర్ణీత గడువులో ప్రాజెక్టు ప్రారంభించనుంది.

## సిగరెట్ స్మగ్లింగ్ కేంద్రాలుగా మారిన ఐదు రాష్ట్రాలు: డీఆర్ఐ

### ఉన్నత పన్నులతో స్మగ్లింగ్ పెరుగుతున్నట్లు నిపుణుల హెచ్చరిక



సిగరెట్ స్మగ్లింగ్ దేశవ్యాప్తంగా పెరుగుతున్న నేపథ్యంలో, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) నివేదిక ప్రకారం, ఈశాన్య రాష్ట్రాలు, మహారాష్ట్ర, గోవా, తమిళనాడు మరియు పశ్చిమ బెంగాల్ ప్రధాన కేంద్రాలుగా మారాయి. ఈ ప్రాంతాల ద్వారా సముద్ర మార్గం మరియు పొరుగు దేశాల సరిహద్దులు ఉపయోగించుకుని సిగరెట్లు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో స్మగ్లింగ్ అయిన సిగరెట్ల విలువ ₹600 కోట్లకు పైగా ఉందని అంచనా. స్మగ్లింగ్‌ను నిరోధించేందుకు ప్రభుత్వ యంత్రాంగం తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ, ఉన్నత పన్నుల విధానం వల్ల ఈ అక్రమ దందా మరింత ఉత్సాహంగా కొనసాగుతోంది.

# ప్రపంచం మెచ్చేలా మేక్ ఇన్ ఇండియా

●ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన అందిస్తున్న ప్రతిఫలాలు ● మహిళలు, యువత గౌరవాన్ని రెట్టింపు చేసిందని ప్రధాని ప్రశంసలు
● జన్ ధన్ యోజన 11 సంవత్సరాల వేడుకలు ● తన హర్షాతిరేకాలను ఎక్స్ లో పోస్టు చేసిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన 11వ వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు, . ఇది భారతదేశం అంతటా ఆర్థిక చేరికను పునర్నిర్మించిన పరివర్తనాత్మక చొరవ. పిఎం డిఎంవై గౌరవాన్ని పెంచిందని మరియు చివరి మైలు ఆర్థిక చేరికను సాధించడం ద్వారా ప్రజలు తమ స్వంత విధిని వ్రాసుకునే శక్తిని ఇచ్చిందని మోదీ ధృవీకరించారు.ఆయన అన్ని లబ్ధిదారులను అభినందించారు మరియు ఈ పథకం విజయవంతానికి దోహదపడిన వారిని ప్రశంసించారు. ఆర్థిక చేరికను పెంపొందించడంలో మరియు లక్షలాది మందికి, ముఖ్యంగా మహిళలు, యువత మరియు అణగారిన వర్గాలకు గౌరవాన్ని పునరుద్ధరించడంలో జన్ ధన్ యోజన కీలకంగా ఉందని మోదీ హైలైట్ చేశారు.2014లో ఎన్ డిఏ ప్రభుత్వం హయాంలో ఈ పథకం ప్రారంభమైనప్పటి నుండి దశాబ్దం పూర్తయిన సందర్భంగా ప్రధాన మంత్రి ఈ విషయాన్ని గుర్తించారు. ఈ పథకం లక్షలాది మంది భారతీయులను అధికారిక ఆర్థిక వ్యవస్థలో అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మైలురాయిని గుర్తుచేసుకుంటూ, మోడీ ఎక్స్ లో ఇలా పంచుకున్నారు, "ఈ రోజు, మనం ఒక చిరస్మరణీయ సందర్భాన్ని గుర్తుచేసుకుంటున్నాము అన్ని లబ్ధిదారులకు అభినందనలు మరియు ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి పనిచేసిన వారందరికీ అభినందనలు. జన్ ధన్ యోజన ఆర్థిక చేరికను పెంచడంలో మరియు కోట్లాది మందికి, ముఖ్యంగా మహిళలు, యువత మరియు అణగారిన వర్గాలకు గౌరవం ఇవ్వడంలో అత్యంత ముఖ్యమైనది.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఈ పథకాన్ని ప్రశంసించారు, మోడీ భావాలను ప్రతిధ్వనిస్తూ: "ఈ రోజు, మనం ఒక చిరస్మరణీయ సందర్భాన్ని గుర్తుచేసుకుంటున్నాము – . అన్ని లబ్ధిదారులకు అభినందనలు మరియు ఈ పథకాన్ని 11 ఏళ్లు విజయవంతం చేయడానికి పనిచేసిన వారందరికీ అభినందనలు." అన్నారు జన్ ధన్ యోజన ప్రాథమిక పొదుపు మరియు డిపాజిట్ ఖాతాలు, చెల్లింపులు, క్రెడిట్, బీమా మరియు పెన్షన్ పథకాల ద్వారా లక్షలాది మందికి ఆర్థిక సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ పథకం యొక్క




ప్రయోజనాలలో కనీస బ్యాలెన్స్ అవసరం లేదు, డిపాజిట్లపై వడ్డీ మరియు ప్రమాద బీమా కవరేజ్తో కూడిన రూపే డెబిట్ కార్డ్ ఉన్నాయి. అదనంగా, పిఎం జెడివై ఖాతాలు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ మరియు ఇతర ప్రభుత్వ పథకాలకు అర్హులు. , మోడీ "ఆర్థిక సమ్మిళిత దశాబ్దం – ప్రధానమంత్రి జన్ ధన్ యోజన" అనే పోస్ట్లో ఈ చొరవ యొక్క ప్రాముఖ్యతను మరింత వివరించారు. "జన్ ధన్ యోజన అనేది గౌరవం, సాధికారత మరియు అవకాశాల గురించి. ఈరోజు, మనం 11 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నా ంఅని ఆయన రాశారు.

# ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు ఊరుకోరు

● వారందరికీ తోడుగా నేనుంటా ● బిహార్లో ఒక్క ఓటును కూడా దొంగిలించనివ్వం ● లోక్సభ ఎన్నికలు, హరియాణా ఎన్నికల్లో కూడా ఓట్ల చోరీ ●కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడింది ●సీతామఢీలో జరిగిన ఓటర్ అధికార్ యాత్రలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



పట్నా : బీజేపీ, ఎన్నికల సంఘం ఓట్లను దొంగిలిస్తే బిహార్ ప్రజలు ఊరుకోరని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. బిహార్ ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది పేదల పేర్లు తొలగించారని పేర్కొన్నారు. ఓట్ల చోరీ జరిగిందని నిరూపించేందుకు భవిష్యత్లో మరిన్ని ఆధారాలు చూపిస్తానని చెప్పారు. గురువారం బిహార్లోని సీతామఢీలో నిర్వహించిన ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'బిహార్లో ఓట్ల దొంగిలించడాని ప్రయత్నిస్తున్నారని మాకు తెలుసు. బిహార్ ప్రజలు తెలివైనవారు. అలాగే జాగ్రత్తగా కూడా ఉన్నారు. బీజేపీ, ఎన్నికల కమిషన్ బిహార్లో ఒక్క ఓటును కూడా దొంగిలించనివ్వరని తెలుసుకోవాలి. మేం ఇక్కడ ఓటర్ అధికార్ యాత్రలో ప్రారంభించాం. బీజేపీ, ఈసీ కలిసి మీ గొంతును అణచివేయాలని అనుకుంటున్నారు. అందుకే పేదల ఓట్లను దొంగిలిస్తున్నారు. మీకు తోడుగా నేను నిలబడతా. వారు మీ హక్కులను ఎప్పటికీ అణచివేయలేరు. ఇది కేవలం ఓటు హక్కు గురించి కాదు. ఎందుకంటే ఓటు పోతే భారత్లోని పేద ప్రజలకు ఏం మిగలదు. ఓటుతో మొదలై తర్వాత రేషన్ కార్డ్, భూమి అలా ప్రతిదీ పోతుంది' అని రాహుల్ గాంధీ తెలిపారు.ఈ యాత్రలో బిహార్ ప్రజలు మాకు తోడుగా ఉన్నారని రాహుల్ గాంధీ అన్నారు.' 'ఈ యాత్రలో చిన్న పిల్లలు కూడా వస్తున్నారు. వారు నా చెవిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓట్లను దొంగలించారని చెబుతున్నారు. కర్ణాటకలో బీజేపీ ఓట్లను దొంగిలించిందని మేం రుజువు చేసి నిరూపించాం. దీనికి ముందు, బీజేపీ, ఎన్నికల సంఘం కలిసి ఓట్లను దొంగిలిస్తున్నాయని నేను ఎప్పుడూ చెప్పలేదు. ఇప్పటివరకు, నేను కర్ణాటకకు మాత్రమే రుజువు ఇచ్చా. రాబోయే కాలంలో, లోక్సభ ఎన్నికలు, హరియాణా ఎన్నికల్లో కూడా ఓట్ల చోరీ జరిగిందిని ఆధారాలు ఇస్తా. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఓట్లను దొంగిలించడం ద్వారా ఎన్నికల్లో గెలుస్తాయని మేం నిరూపిస్తా' అని రాహుల్ గాంధీ అన్నారు.అంతకుముందు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ ఆరోపించారు. ప్రధానమంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని విమర్శించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని అన్నారు.ప్రజాస్వామ్యానికి జన్మస్థలం బిహార్ అని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ అన్నారు. బీజేపీ, దాని అనుబంధ సంస్థ ఎన్నికల కమిషన్ కలిసి ఈ భూమి నుంచి ప్రజాస్వామ్యాన్ని అంతం చేయాలని అనుకుంటున్నాయి. వారు మీ ఓటు హక్కును మాత్రమే కాదు మీ ఉనికిని కూడా అంతం చేయాలనుకుంటున్నారు. ప్రధాని మోదీ ప్రజాస్వామ్యాన్ని అంతం చేసి రాచరిక ప్రభుత్వాన్ని స్థాపించాలనుకుంటున్నారు' అని తేజస్వీ యాదవ్ విమర్శిస్తున్నారు.బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్నికల సంఘం తీరును తప్పుబడుతూ రాహుల్ గాంధీ ఓటర్ అధికార్ యాత్రను చేపట్టారు. ఈనెల 17న ప్రారంభమైంది. మొత్తం 16 రోజుల పాటు 1,300కి.మీ మేర సాగనుంది. వచ్చే నెల 1న పట్నాలో నిర్వహించే భారీ సభతో ముగుస్తుంది.

# భారత్‌పై ట్రంప్ సుంకాల ప్రభావం స్వల్పమే

● కానీ తర్వాత మాత్రం పెను సవాల్' ● ఇతర దేశాల వస్తు,సేవలతో భారతీయ ఉత్పత్తులు పోటీపడటం కష్టతరం
● ట్రంప్ సుంకాల ప్రభావంపై నివేదికను విడుదల చేసిన ఆర్థిక వ్యవహారాల విభాగం

న్యూఢిల్లీ : భారత్ ఎగుమతులపై అమెరికా విధించిన 50 శాతం అదనపు సుంకాల తక్షణ ప్రభావమేదీ పెద్దగా కనిపించకపోవచ్చని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే దాని తదుపరి దశల ప్రభావాల ఫలితంగా భారత ఆర్థిక వ్యవస్థ పెను సవాళ్లను ఎదుర్కోవాల్సి రావచ్చని తెలిపింది. ఆయా సవాళ్లకు పరిష్కారాలను వెతికే దిశగా భారత్ తప్పకుండా అడుగులు వేయాల్సి ఉంటుందని పేర్కొంది. ఈమేరకు వివరాలతో కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని ఆర్థిక వ్యవహారాల విభాగం ఒక నివేదికను విడుదల చేసింది.

**భారత పంపిణీ వ్యవస్థలపై ప్రభావం :** 'అమెరికా సుంకాల బాదుడు వల్ల భారత వస్తు, సేవల ఎగుమతి విభాగాలకు చెందిన పంపిణీ వ్యవస్థలు ఎక్కువగా ప్రభావితం కావచ్చు. పర్యవసానంగా ప్రపంచ దేశాల మార్కెట్లలో వస్తు,సేవల ధరలను మరింతగా పెంచి విక్రయించాల్సిన పరిస్థితిని భారత ఎగుమతిదారులు ఎదుర్కోవచ్చు. దీనివల్ల ఆయా మార్కెట్లలో ఇతర దేశాల వస్తు,సేవలతో భారతీయ ఉత్పత్తులు పోటీపడటం కష్టతరంగా మారొచ్చు. ఈ సవాళ్ళు, ప్రతికూలతల%జఖు%ను ధీటుగా ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం వైవిధ్యభరిత వాణిజ్య వ్యూహంతో క్రియాశీలంగా ముందుకు సాగుతోంది. ఎగుమతుల కోసం కొత్త మార్కెట్లను భారత్ అన్వేషిస్తోంది. అయితే ఈ ప్రయత్నాలు ఫలించడానికి కొంత సమయం పడుతుంది. అమెరికాకు చేసే ఎగుమతుల్లో ఏర్పడిన భారీ నష్టాన్ని భారత్ వెంటనే పూర్తి స్థాయిలో కవర్ చేసుకోలేకపోవచ్చు' అని భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల విభాగం నివేదికలో ప్రస్తావించారు.

**భారత్లో వినియోగాన్ని పెంచే దిశగా కసరత్తు :** 'చాలావరకు ప్రపంచదేశాల ఆర్థిక వ్యవస్థలు ప్రస్తుతం డౌన్సైడ్ రిస్కును ఎదుర్కొంటున్నాయి. అవి ఆశించిన రీతిలో ఆర్థిక వృద్ధిరేటును సాధించలేకపోతున్నాయి. ఫలితంగా రాబోయే కొంతకాలం పాటు అంతర్జాతీయ మార్కెట్లో సరుకుల ధరలు అదుపులోనే ఉండొచ్చు. దీనివల్ల భారత్పై అమెరికా సుంకాల ప్రభావం పాక్షికంగా తగ్గుతుంది. ఎగుమతి విభాగంలో దేశానికి ఏర్పడే నష్టాన్ని కవర్ చేసుకునేందుకు, భారత్లో వస్తు,సేవల వినియోగాన్ని పెంచే దిశగా కేంద్ర సర్కారు కసరత్తు చేయనుంది. స్టార్టప్లు, పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించనుంది. కొత్త ఎగుమతి మార్కెట్లను వెతకడంపైనా ప్రభుత్వం ఫోకస్ పెట్టనుంది. భవిష్యత్తులోనూ ఇలాంటి సవాళ్లు ఎదురైనా తట్టుకునేలా సంస్కరణలు చేస్తూ ముందుకు సాగనుంది' అని భారత ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల విభాగం విశ్లేషించింది.

**భారత్కు క్రెడిట్ రేటింగ్ పెరగడం సానుకూల అంశం :** 'ఇటీవలే భారత ఆర్థిక వ్యవస్థకు క్రెడిట్ రేటింగ్ను మరింతగా పెంచారు. ఇది చాలా సానుకూల అంశం. దీనివల్ల భారత్లోని కంపెనీలకు తక్కువ వడ్డీకే పెద్ద మొత్తంలో విదేశీ పెట్టుబడులు లభిస్తాయి. దీనివల్ల భారత్లో వివిధ రంగాల కంపెనీల కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయి. ఫలితంగా ద్రవ్యోల్బణ ఒత్తిడులు తొలగిపోతాయి. కంపెనీలకు లభించే భారీ పెట్టుబడుల వల్ల వస్తు,సేవల తయారీ/ఉత్పత్తి వ్యయాలు తగ్గిపోతాయి. ఈ అంశం భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి కూడా దోహదం చేస్తుంది' అని నివేదికలో కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం పేర్కొంది.



**సుంకాలను ఎదుర్కొనేందుకు భారత్ ఏం చేస్తోంది?**

అమెరికా సుంకాలను ఎదుర్కొనే క్రమంలో కేంద్రంలోని మోదీ సర్కారు ఇటీవలే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలో తదుపరి తరం సంస్కరణలు చేయడానికి ప్రత్యేక టాస్కోఫోర్సును ఆయన ఏర్పాటు చేశారు. స్టార్టప్లు, సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈలు) ఏర్పాటు నిబంధనలను సరళతరం చేయడం, అవి చెల్లించాల్సిన ఫీజులను తగ్గించడం, స్టార్టప్లకు అనుకూల వాతావరణాన్ని కల్పించడం అనే అంశాలపై ఈ టాస్కోఫోర్స్ కసరత్తు చేయనుంది.తదుపరితరం వస్తుసేవల పన్ను (జీఎస్టీ) సంస్కరణలకు కూడా మోదీ సర్కారు సమాయత్తం అవుతోంది. ఇందులో భాగంగా నిత్యావసరాలపై జీఎస్టీని గణనీయంగా తగ్గించబోతున్నారు. ఆగస్టు 15న ఎర్రకోట వేదికగా చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఈవిషయాన్ని ప్రధాని మోదీ వెల్లడించారు.ఇటీవలే యూకే, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ లతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. ఈ ఒప్పందాన్ని కుదుర్చుకునే అంశంపై యూరోపియన్ యూనియన్, న్యూజిలాండ్, చిలీ, పెరూలతోనూ భారత్ ప్రస్తుతం చర్చలు జరుపుతోంది.

# విదేశీ విద్యార్థుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు



● చదువు కోసంఅమెరికాలో నాలుగేళ్లకు మించి ఉండొద్దు ● వీసాల జారీకి 'సోషల్ మీడియా వెట్టింగ్'ను కఠినంగా అమలు ● ఎక్స్ఛేంజ్ విజిటర్లకు 'డ్యూరేషన్ ఆఫ్‌స్టే' వెసులుబాటు ●పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాల మంజూరు కు ప్రతిపాదనలె

వాషింగ్టన్: అమెరికాలో చదువుల కోసం ప్రయత్నిస్తున్న, అగ్రరాజ్యంలో ఉంటున్న విదేశీ విద్యార్థులపై మరో పిడుగు పడింది. ఇప్పటికే వీసాల జారీకి 'సోషల్ మీడియా వెట్టింగ్'ను కఠినంగా అమలుచేస్తోన్న అగ్రరాజ్యం.. తాజాగా మరో మార్పు తీసుకొచ్చేందుకు సిద్ధమైంది. విద్యార్థులు , ఎక్స్ఛేంజ్ విజిటర్లు, మీడియా ప్రతినిధులకు జారీ చేసే వీసాలకు పరిమిత కాల గడువు విధిస్తూ ప్రతిపాదనలను ఆవిష్కరించింది. అంటే.. ఇకపై విదేశీ విద్యార్థులు నాలుగేళ్లకు మించి అమెరికాలో ఉండకుండా వీసా నిబంధనల్లో మార్పులు చేయనుంది.ప్రస్తుతం ఎఫ్–1 వీసాలపై అమెరికా లో ఉన్న అంతర్జాతీయ విద్యార్థులు, జే–1 వీసాలపై వచ్చిన ఎక్స్ఛేంజ్ విజిటర్లకు 'డ్యూరేషన్ ఆఫ్ స్టే' వెసులుబాటు ఉంది. అంటే.. వారు ఎంతకాలం చదవాలనుకుంటే లేదా ఇంటర్న్ ప్రోగ్రామ్లో పాల్గొనాలనుకుంటే.. అంతకాలం అగ్రరాజ్యంలో ఉండొచ్చు. ఎక్స్ఛేంజ్ విజిటర్గా వచ్చే విద్యార్థులు, ప్రొఫెసర్లు, స్కాలర్లు, స్పెషలిస్టు, ట్రైనీలు, ఇంటర్న్లు, ఫిజీషియన్లకు కూడా ఈ సదుపాయం వర్తిస్తుంది. అయితే, ఈ ఫ్లెక్సిబుల్ స్టూడెంట్ వీసా సిస్టమ్లో మార్పులు తీసుకొచ్చేందుకు ఇప్పుడు డిపార్ట్మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం సిద్ధమైంది. ఈ వీసాలకు కూడా గడువు విధించేలా 'పరిమిత కాల నివాస అనుమతి'తో కూడిన వీసాలను మంజూరుచేయాలని ప్రతిపాదించింది.

**మా విద్యార్థులపై వేధింపులు ఆపండిఆ– అమెరికాకు చైనాఆ విజ్ఞప్తి :** "విదేశీ విద్యార్థులు, ఇతర వీసాదారులు అమెరికాలో నిరవధికంగా నివసించేలా చాలాకాలంగా అమెరికాలోని గత ప్రభుత్వాలు అనుమతి కల్పించాయి. దీని వల్ల భద్రతాపరమైన ఇబ్బందులతో పాటు అమెరికన్లకు ప్రయోజనాలపై దెబ్బ పడింది. దీనికి ముగింపు పలికేలా కొత్త నిబంధనలను ప్రతిపాదించాం. కొన్ని రకాల వీసాదారుల నివాస అనుమతులపై పరిమితి తీసుకొస్తున్నాం. దీనివల్ల ఫెడరల్ ప్రభుత్వంపై భారం తగ్గనుంది" అని హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తమ నోటీసుల్లో పేర్కొంది.

**ప్రతిపాదనల్లో సూచించిన మార్పులు ఇవే :** ఎఫ్, జే వీసా పొందిన విదేశీ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు అమెరికాలో చదువుకునేందుకు గరిష్ఠ కాల పరిమితి నాలుగేళ్లుగా నిర్ణయించారు.గ్రాడ్యుయేట్ స్థాయి ఎఫ్–1 విద్యార్థులు కోర్సు మధ్యలో ప్రోగ్రామ్లు మార్చుకుంటే ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.ఎఫ్–1 విద్యార్థులు చదువు పూర్తి చేసుకున్న తర్వాత మరో వీసా కోసం ప్రయత్నించాలనుకుంటే.. ఆ గ్రేస్ పీరియడ్ను 60 రోజుల నుంచి 30 రోజులకు కుదించారు.విదేశీ మీడియా సంస్థల ప్రతినిధులు తీసుకునే ఐ–వీసాదారులు 240 రోజుల వరకు అమెరికాలో ఉండొచ్చు. ఆ తర్వాత మరో 240 రోజుల వరకు తమ నివాస అనుమతిని పొడిగించుకునే వెసులుబాటు కల్పిస్తున్నారు.దేశ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా చైనీస్ మీడియా ప్రతినిధులు అదనపు ఆంక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుంది.అయితే, విదేశీ విద్యార్థులు గడువు తీరిన తర్వాత వీసా పొడిగింపునకు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలా, లేదా అనేదానిపై ప్రస్తుతానికి స్పష్టత లేదు. ఈ ప్రతిపాదనలను గురువారం (అమెరికా కాలమానం ప్రకారం) ఫెడరల్ రిజిస్ట్రీలో పబ్లిష్ చేయనున్నారు. ఆ తర్వాత ప్రతిపాదనలపై 30 లేదా 60 రోజుల వరకు ప్రజాభిప్రాయాలు స్వీకరించి తుది నిర్ణయం తీసుకుంటారు. ప్రజల నుంచి ఎలాంటి అభిప్రాయాలు తీసుకోకుండానే తక్షణమే అమల్లోకి వచ్చేలా దీనిపై మధ్యంతర ఉత్తర్వులు కూడా జారీ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈ మార్పులు అమల్లోకి వస్తే భారతీయ విద్యార్థులపై అధిక ప్రభావం పడే అవకాశం ఉంది. ప్రస్తుతం 3.3 లక్షల మందికి పైగా భారతీయులు అమెరికా వర్సిటీల్లో చదువుకుంటున్నారు.

# బంగాలీ భాష లేకపోతే జాతీయ గీతం ఏ భాషలో రాసేవారు

● నేను బతికున్నంత వరకు ప్రజల ఓటు హక్కును హరించనివ్వను ● ఈసీ తమ అధికారులను భయపెడుతోందని ఆరోపణ
● కోల్కతాలో టీఎంసీ విద్యార్థి విభాగం చేపట్టిన ర్యాలీలో ప్రసంగించిన మమతా బెనర్జీ

కోల్ కొత్తా: బిహార్లో మొదలైన ఓటర్ల పునఃసమీక్ష వివాదం ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు వ్యాపిస్తున్నట్లు కనిపిస్తోంది. తాను బతికున్నంత వరకు ప్రజల ఓటు హక్కును హరించనివ్వను అని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నొక్కిచెప్పారు. ఈసీ తమ అధికారులను బయపెడుతోందన్నారు. ఈసీ పరిధి కాలం కేవలం మూడు నెలలు మాత్రమేనని గుర్తుచేశారు. ఓటర్ల జాబితా నుంచి ఓటర్లును తొలగించాలనే లక్ష్యంతో బీజేపీ సర్వేలు నిర్వహిస్తోందని ఆరోపించారు. ఇందుకు ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 500 పైగా బృందాలు బంగాల్లో మోహరించిందని మమతా పేర్కొన్నారు. ఈ మేరకు తృణమూల్ విద్యార్థి పరిషత్ (టీఎంసీపీ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మమతా బెనర్జీ కీలక ప్రసంగం చేశారు.

**'ఓటరు లిస్టులో మీ పేర్లు ఉన్నాయా? లేక తొలగించారా?'**

అనేది మీరు తనిఖీ చేసుకోవాలి. మీకు ఆధార్ కార్డులు ఉన్నాయా అనేది నిర్ధారించుకోవాలి' అని మమతా ర్యాలీలో అన్నారు. ఎన్నికల సంఘం తమ రాష్ట్ర ప్రభుత్వ అధికారులను భయపెడుతోందని అన్నారు. వారి అధికార పరిధి (ఎన్నికల సమయంలో) కేవలం మూడు నెలలు మాత్రమేనని, ఏడాది పొడవునా కాదని గుర్తుచేశారు.బీజేపీని విమర్శిస్తూ, వారి పూర్వీకులు జైలు నుంచి బయటపడటానికి హామీ ఇచ్చిన 'బ్రిటీష్ ఏజెంట్లు' అని మమతా అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బంగాలీలు పోషించిన పాత్రను ప్రజలు మర్చిపోయేలా చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. బంగాలీ భాష లేకపోతే జాతీయ గీతం ఏ భాషలో రాసేవారని, బంగాలీల చారిత్రక పాత్రను ప్రజలు మరచిపోవాలని వారు కోరుకుంటున్నారని అన్నారు. ఈ భాషాపరమైన ఉగ్రవాదాన్ని మేం సహించం అని ఉద్ఘాటించారు.

ప్రజల కోసం తన ప్రభుత్వం అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని మమతా పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు సహాయం అందించడం కోసం 'లక్ష్మీర్ భండార్' పథకాన్ని తీసుకొచ్చామని, దాంతో ఎంతోమంది మహిళలకు సాధికారత కల్పిస్తున్నామని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి పేరుతో అవినీతికి పాల్పడిందని, ప్రజల్ని దోచుకుంటుందని ఆరోపించారు. మరోపక్క సీపీఐ(ఎం) నేతృత్వంలోని వామపక్షాలను కూడా ఆమె తీవ్రంగా విమర్శించారు. తనను ఎదుర్కోవడానికి బీజేపీతో చేతులు కలుపుతున్నారని ఆరోపించారు. 'నేతాజీ సుభాష్ చంద్రబోస్ బ్రిటీష్ వారికి భయపడి దేశం విడిచి పారిపోయారని కేరళలోని సీపీఐ(ఎం) ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీన్ని మేం ఖండిస్తున్నాం' అని మమతా అన్నారు. టీఎంసీపీ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో తృణమూల్ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాట్లాడారు. యువకులు తమ గొంతులను వినిపించడానికి టీఎంసీపీ ఒక వేదికగా నిలిచిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.




'కోల్కతాలోని ఆర్జీ కర్ హాస్పిటల్లో 2024 ఆగస్టులో మహిళా వైద్యురాలిపై జరిగిన అత్యాచార ఘటన తర్వాత, బంగాల్ అసెంబ్లీ ఆమోదించిన 'అపరాజిత' బిల్లుకు భారత రాష్ట్రపతి ఇంకా ఆమోదం తెలుపలేదు. మాత్రమేనని, ఏడాది పొడవునా కాదని గుర్తుచేశారు.బీజేపీని విమర్శిస్తూ, వారి పూర్వీకులు జైలు నుంచి బయటపడటానికి హామీ ఇచ్చిన 'బ్రిటీష్ ఏజెంట్లు' అని మమతా అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బంగాలీలు పోషించిన పాత్రను ప్రజలు మర్చిపోయేలా చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. బంగాలీ భాష లేకపోతే జాతీయ గీతం ఏ భాషలో రాసేవారని, బంగాలీల చారిత్రక పాత్రను ప్రజలు మరచిపోవాలని వారు కోరుకుంటున్నారని అన్నారు.బంగాల్ యువత దీనికి వ్యతిరేకంగా నిరసన తెలపకూడదా? మోదీ ప్రభుత్వంపై బెంగాల్ పౌరులు పోరాడకూడదా?' అని ఆయన అన్నారు.

# రాహుల్ క్షమాపణ లు చెప్పాల్సిందే

## ప్రధాని మోడీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలకు బీజేపీ డిమాండ్



పట్నా : బిహార్లో ఓటర్ అధికార్ యాత్ర సందర్భంగా ఇండియా కూటమి నేతలు చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. యాత్ర సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆయన తల్లిని లక్ష్యంగా చేసుకుని అసభ్యకరమైన పదజాలం వాడినట్లు బీజేపీ ఆరోపించింది. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తోంది.రాహుల్ గాంధీ చేపట్టిన ఈ యాత్ర అవమానం, ద్వేషం, అసభ్యత అన్ని పరిమితులను దాటిందని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఆరోపించారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దివంగత తల్లిపై అసభ్య పదజాలం వాడటం అత్యంత సిగ్గుచేటు, ఖండించదగినది. ఈ మాటాలు రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్, అలాగే మొత్తం ఇండియా కూటమికి ప్రధాని మోదీపై ఉన్న ద్వేషానికి నిదర్శనం. బిహార్లో పాటు దేశవ్యాప్తంగా తల్లిని దేవతలతో సమానంగా భావించే ప్రతి భారతీయుడిని అవమానించడమే అవుతుంది. వ్యక్తిగత కోపం, ద్వేషంతో ప్రధాని మోదీ తల్లిపై ఇలాంటి భాష వాడటం ఈ నేతల నీచమైన మనస్తత్వం, తీవ్ర నిరాశకు నిదర్శనం. ప్రజల నుంచి నిరంతర ఆశీర్వాదం, మద్దతు లభించకపోవడం వల్ల కలిగే నిరాశ ఆ నాయకుల ప్రవర్తనలో స్పష్టంగా కనిపిస్తోంది. బిహార్ ప్రజలు అన్ని గమనిస్తున్నారు. దీనికి తమ ఓటు శక్తితో సమాధానం చెబుతారు' అని ప్రధాన్ ఎక్స్లో పోస్ట్ చేశారు.

**'బిహార్ ప్రజలు ఎప్పటికీ క్షమించరు' :** రాహుల్ గాంధీ మీరు వేదికపై నుంచి ప్రధాని మోదీపై ఉపయోగించిన భాష, చేసిన వ్యాఖ్యలు పూర్తిగా సహించలేనివని బీజేపీ అధికార ప్రతినిధి నీరజ్ కుమార్ అన్నారు. దీనికి మీరు దేశానికి క్షమాపణ చెప్పాలి. అలాగే బిహార్ ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు. ఒక పేదవాడి కుమారుడు, ఓబీసీ వర్గానికి చెందిన వ్యక్తి ప్రధాన మంత్రి అయ్యారు. ఈ వాస్తవాన్ని మీరు సహించలేకపోతున్నారు. ఇలాంటి అసూయతో మీరు మీకే నష్టం చేసుకుంటారు' అని అన్నారు.

**'ఆ వ్యాఖ్యలు దేశానికే సిగ్గుచేటు' :** దీనికి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ బాధ్యులని సీనియర్ బీజేపీ నేత లోక్సభ్ సభ్యుడు రవి శంకర్ ప్రసాద్ అన్నారు. ఇది కేవలం ప్రధానమంత్రికే కాకుండా భారతీయ సంస్కృతి, విలువలకు కూడా సిగ్గుచేటు అని ఎక్స్లో పోస్ట్ చేశారు. మోదీ తల్లి ఆయనకు దేశభక్తి, సేవాస్ఫూర్తి విలువలను నేర్పించారు. అదే ఆయనను దేశ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయడంలో మార్గనిర్దేశం చేశాయి. రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలకు బిహార్ ప్రజలు కచ్చితంగా సమాధానం ఇస్తారు' అని అన్నారు.

**అసలేం జరిగిదంటే :** దర్భంగా జిల్లాలో జరిగిన యాత్ర సందర్భంగా చేసిన వ్యాఖ్యల వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో మోదీపై అసభ్య పదజాలం ఉపయోగించినట్లు బీజేపీ ఆరోపిస్తోంది. అయితే ఆ వ్యాఖ్యలు చేసిన సమయంలో ఆ వేదికపై రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, తేజస్వీ యాదవ్ పోస్టర్లు ఉన్నప్పటికీ, వారు ఆ సమయంలో వేదికపై లేరు. కానీ ఆ సమయంలోనే స్థానిక కాంగ్రెస్ నాయకుడు నౌషాద్ పేరును కార్యకర్తలు నినాదాలు చేశారు.అయితే దీనిపై ఓ వార్త సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తను ముజఫర్పూర్ ర్యాలీకి రాహుల్ గాంధీతో కలిసి 15–20 నిమిషాల ముందే వెళ్లిపోయానని నౌషాద్ తెలిపారు. 'నేను దిల్లీ ఎన్నికల్లో రెండుసార్లు పోటీ చేశా. 20 ఏళ్లుగా పార్టీ కార్యకర్తగా ఉన్నాను. మేం అలాంటి పని చేయం. అయినప్పటికీ ఈ కార్యక్రమం మేమే నిర్వహించినందున నేను క్షమాపణ చెబుతున్నా' అని నౌషాద్ తెలిపారు.

# కీవ్‌పై బాంబుల వర్షం

## 598 డ్రోన్లతో విరుచుకుపడిన రష్యా



కీవ్: ఉక్రెయిన్పై రష్యా దాడులు ఆగడం లేదు. ఆ రెండు దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిర్చేందుకు ఓ వైపు అమెరికా ప్రయత్నం చేస్తున్నప్పటికీ.. ఫలితం పెద్దగా కనిపించడం లేదు. ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరంపై గురువారం రష్యా డ్రోన్లతో విరుచుకుపడింది. ఏకంగా 598 డ్రోన్లు, 31 తేలికపాటి క్షిపణులను ప్రయోగించినట్లు ఉక్రెయిన్ ఎయిర్ఫోర్స్ వర్గాలు వెల్లడించాయి. ఈ దాడుల్లో 12 మంది ప్రాణాలు కోల్పోగా.. 48 మందికి గాయాలైనట్లు ఉక్రెయిన్ పేర్కొంది. మృతుల్లో 2, 14, 17 ఏళ్ల వయసున్న ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.మూడేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్–రష్యా యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇరు దేశాల అధ్యక్షులతోనూ మంతనాలు సాగిస్తున్నారు. ఇరుదేశాల మధ్య శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడుతున్న క్రమంలో ఇటీవల రష్యా చేపట్టిన అతిపెద్ద దాడి ఇదే. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశమున్నట్లు ఉక్రెయిన్ వర్గాలు తెలిపాయి. తాజా ఘటనను ఆ దేశ అధ్యక్షుడు జెలెన్స్కీ తీవ్రంగా ఖండించారు. చర్చలకు రాకుండా రష్యా బాలిస్టిక్ క్షిపణులను వినియోగిస్తోందని మండిపడ్డారు. " శాంతిని కోరుకునే యావత్ ప్రపంచం తాజా ఘటనపై స్పందించాలి. గతంలో చాలా మంది శాంతి మంత్రం జపించారు. ఇప్పుడు మాత్రం మిన్నకుండిపోతున్నారు." అంటూ ఎక్స్లో పోస్టు పెట్టారు.

**భారత్ అందుకు సరే అంటే.. రేపటినుంచే 25 శాతం సుంకాలు: అమెరికా**

కీవ్ నగరంలోని దాదాపు 20 ప్రాంతాల్లో డ్రోన్ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. సుమారు 100 భవనాలు పూర్తిగా లేదా పాక్షికంగా దెబ్బతిన్నట్లు సమాచారం. మరోవైపు 563 డ్రోన్లను, 26 క్షిపణులను విజయవంతంగా నేల కూల్చినట్లు ఉక్రెయిన్ ఎయిర్ఫోర్స్ వెల్లడించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల పెంపు సహా, మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటారని ఉక్రెయిన్ భావిస్తోంది. ఇదే విషయాన్ని జెలెన్స్కీ కూడా ప్రస్తావించారు. 'యుద్ధాన్ని ముగించేందుకు ఇచ్చిన అన్ని గడువులను రష్యా ఇప్పటికే అతిక్రమించింది. ఇరుదేశాల మధ్య శాంతి కుదిర్చేందుకు చేసిన దౌత్య ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి' అని అన్నారు. జెలెన్స్కీతో ప్రత్యక్షంగా శాంతి చర్చలు జరిపేందుకు అమెరికా చేసిన ప్రతిపాదనను పుతిన్ తిరస్కరించడంపై ఇటీవల ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ప్రత్యక్ష చర్చలకు షెడ్యూల్ ఖరారు కాకపోతే రెండు వారాల్లో నిర్ణయం తీసుకుంటానని గత శు క్రవారం ట్రంప్ వ్యాఖ్యానించారు.మరోవైపు గురువారం రాత్రి ఉక్రెయిన్కు చెందిన 102 డ్రోన్లను నేల కూల్చినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. రష్యాలోని నైరుతి భాగమే లక్ష్యంగా ఉక్రెయిన్ డ్రోన్ దాడులకు దిగుతున్నట్లు పేర్కొంది. క్రాస్నోడార్ ప్రాంతంలోని అఫిప్స్కి చమురుశుద్ధి కర్మాగారంపై డ్రోన్ దాడి కారణంగా మంటలు చెలరేగినట్లు స్థానిక అధికారులు తెలిపారు. సమర రీజియన్లోని మరో చమురు శు ద్ధి కేంద్రం పైనా ఉక్రెయిన్ డ్రోన్తో దాడి చేసినట్లు తెలుస్తోంది. రష్యా ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు.. చమురుశుద్ధి కేంద్రాలనే ఉక్రెయిన్ ప్రధానంగా ఎంచుకుంటోంది.

# వాణిజ్యం ఇప్పుడో ఆయుధం

## టారిఫ్లపై రఘురాం రాజన్ కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : భారత్పై అమెరికా విధించిన అదనపు టారిఫ్లు కేవలం ట్రేడ్ టూల్ మాత్రమే కాదని రిజర్వ్ బ్యాంక్ ఇండియా మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. రాజకీయ, ఆర్థిక శక్తిగా ఎదిగేందుకే ట్రంప్ ఈ సుంకాల భారం మోపుతున్నారని అభిప్రాయపడ్డారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన టారిఫ్ల అంశంపై స్పందించారు."టారిఫ్ల భారం భారత్కు ఓ మేలుకొలుపు లాంటిది. ఏ దేశంపైనా విస్తృతంగా ఆధారపడకూడదు. యూఎస్తో వాణిజ్యం కొనసాగిస్తూనే ఐరోపా, ఆఫ్రికా వంటి దేశాలపైనా దృష్టి సారించాలి. ఈ రోజుల్లో వాణిజ్యం, పెట్టుబడులు, ఆర్థిక అవసరాలు యుద్ధానికి ఆయుధాలుగా మారుతున్నాయి. వీటిపట్ల న్యూదిల్లీ జాగ్రత్తగా వ్యవహరించాలి. వృద్ధికి ఊతమిచ్చే, యువతకు ఉపాధి కల్పించే సంస్కరణలను తీసుకురావాలి" అని సూచించారు.



పిరికి మాటలు మాట్లాడవద్దు, వినవద్దు. ఎందుకంటే....... అవి జీవిత గమనానికి ఆటంకాలు అవుతాయి.
- సర్దార్ వల్లభాయ్ పటేల్



మన శక్తిని తెలియజేసేది .... మన సామర్థ్యం. మనము ఏం చేయగలమో తెలిపేది. ఆత్మవిశ్వాసం. మనమేంటో నిర్ణయించేది........ మన వ్యక్తిత్వం.
- డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం



సమయానికి కొలమానం సంవత్సరాలు గడిచిపోవడం కాదు. కానీ ఆ కాలంలో మనం ఏం చేశాం, ఎలా ఉన్నాం, ఏం సాధించామన్నదే ముఖ్యం. - రవీంద్రనాథ్ ఠాగూర్



# జనసేన పార్టీ కార్యాలయం ముందు ఆమరణ దీక్ష చేస్తా

● సుగాలి ప్రీతి తల్లి పార్వతి హెచ్చరిక ● కేసు రీఓపెన్ చేసి సిఐడి కి అప్పగిస్తాం : హెూం మంత్రి అనిత



ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : జనసేన పార్టీ కార్యాలయం ముందు ఆమరణ దీక్ష చేస్తానని సుగాలి ప్రీతి తల్లి పార్వతి ప్రకటించారు. విజయవాడలో గురువారం. ఆమె మీడియాతో మాట్లాడారు. న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన పవన్ కళ్యాణ్ గాలికొదిలేశారని అన్నారు మొదటి సంతకం సుగాలి ప్రీతి ఫైల్పై చేస్తామని పవన్ చెప్పారన్నారు. 14 నెలలైనా ఒక్క మాట కూడా మాట్లాడలేదని. ఆమె వాపోయారు. నా కూతురికి న్యాయం చేయలేకపోతున్నారని విమర్శించారు. - జనసేన కార్యాలయం వద్ద ఆమరణ నిరాహార దీక్ష చేస్తానన్నారు. ఏపీ హెూంమంత్రికి శ్రీకాంత్ పెరోల్పై ఉన్న శ్రద్ధ మా విషయంలో లేదా అని ఆమె ప్రశ్నించారు. గిరిజనులు ఓట్ల కోసమే పనికొస్తారా అని ప్రశ్నించారు. సుగాలి ప్రీతికి జరిగిన అన్యాయంపై డిజిటల్ క్యాంపెయిన్ చేస్తానన్నారు. ఇప్పటికైనా సుగాలి ప్రీతి మృతిపై సీబీఐ విచారణ చేయించాలని డిమాండ్ చేశారు.కర్నూలు జిల్లాలో 2017లో సుగాలి ప్రీతి అనే విద్యార్థి అనుమానాస్పదంగా చనిపోయింది. ఆమె కట్టమంచి రామలింగారెడ్డి రెసిడెన్షియల్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్నారు. 2017 ఆగస్టు 18న రాత్రి ఆమె ఉరి వేసుకున్న స్థితిలో కనిపించారు. సుగాలి ప్రీతిని అత్యాచారం చేసి హత్య చేసినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. స్కూల్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, కుమారులు హర్షవర్ధన్ రెడ్డి, దివాకర్ రెడ్డి మీద ఆరోపణలు చేశారు. విచారణను పోలీసులు, స్కూల్ మేనేజ్మెంట్పై ఒత్తిడి చేసి కేసు దాచిపెట్టారని సుగాలి ప్రీతి ఆరోపిస్తున్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పవన్ కళ్యాణ్ కేసును ప్రధానంగా చేసుకుని 2020లో కర్నూలులో ర్యాలీ చేశారు. "మా ప్రభుత్వం వస్తే మొదటి కేసు ఇదే" అని హామీ ఇచ్చారు. 2024 ఎన్నికల సమయంలో కూడా గుర్తు చేశారు. 2020 ఫిబ్రవరిలో అప్పటి సీఎం వైఎస్ జగన్ ప్రీతి కుటుంబాన్ని కలిసి ఓదార్చారు. సీబీఐకి అప్పగించేందుకు జీవో 37 జారీ చేశారు. కానీ సీబీఐ "జీవో చెల్లదు, లెటర్ రాలేదు" అని చెప్పింది. 2020 డిసెంబర్లో కుటుంబం ఢిల్లీ వెళ్లి తిరిగి వచ్చింది. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2025 ఫిబ్రవరిలో సీబీఐ హైకోర్టుకు "వనరులు లేవు, కేసు తీసుకోలేకపోతున్నాము" అని తెలిపింది. తొలి సంతకం తన కుమార్తె కేసే అని చెప్పి.. 14 నెలలు అవుతున్నా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించడం లేదన్నారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నా కుమార్తెకు న్యాయం చేస్తానని మాటిచ్చి, డిప్యూటీ సీఎం అయ్యాక పట్టించుకోవడం లేదని ప్రీతి తల్లి అన్నారు.

**కేసు రీఓపెన్ చేస్తాం**

ఇటీవల హెూంమంత్రి అనితను పార్వతి తల్లి కలిసింది ప్రీతి కేసును" సీఐడీకి , అప్పగిస్తామని తనని కలిసిన ప్రీతి తల్లి పార్వతికి హెూంమంత్రి అనిత చెప్పారు.రీ-ఓపెన్ చేస్తాము" అని చెప్పారు. కానీ ఇంకా జీవో రాలేదు. కేసు ఇప్పుడు స్థానిక పోలీసుల వద్దే ఉంది. నిందితులు బెయిల్పై బయట ఉన్నారు. ప్రీతి కుటుంబం సీబీఐ విచారణ, నిందితులకు కఠిన శిక్ష పడాలని కోరుతోంది.

# పదవికి వన్నెతెస్తా



● సామాన్యుడు నుంచి సంస్థకు చైర్మన్ గా నియామకం కార్యకర్తకు గుర్తింపు ● సిఎం ఆశయాల మేరకు శక్తి వంచన లేకుండా పనిచేస్తా ● ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు
● ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రులు గొట్టిపాటి, వాసంశెట్టి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సామాన్యుడుగా ఉన్న నన్ను ముఖ్యమంత్రి ఎన్నో పదవులు ఇచ్చి ప్రోత్సహించారని ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ గా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) గురువారం తాడేపల్లిలోని శ్రీనివాస కన్వెన్షన్ లో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ గా నన్నునియామకం చేయడం సంతోషంగా ఉందని, అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. నా సాయశక్తులా ఆ పదవికి వన్నె తెస్తానన్నారు. కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం నా శక్తి వంచన లేకుండా పనిచేసి వారికి న్యాయం చేస్తానన్నారు. నాకు పదవి రావడంలో నాకు అండగా ఉన్న నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. తాడేపల్లిగూడెం కు చెందిన ప్రతి ఒక్కరూ నా వెంటే నిలవటం నేను ఎప్పటికీ మరువలేనన్నారు. నాకోసం తాడేపల్లిగూడెం నుంచి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. గత 5 సంవత్సరాలు తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశామన్నారు. నేను చేసిన అన్ని పోరాటాల్లో నియోజకవర్గానికి చెందిన ప్రజలు నావెంటే నిలిచి నాతో కలిసి వచ్చారన్నారు.. ముందుగా స్టేజీ పై ఉన్న స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహానికి నాయకులు పుష్పాంజలి ఘటించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత 5 సంవత్సరాల్లో ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి వల వల మల్లిఖార్జునరావు అన్నారు. కూటమి పొత్తులో భాగంగా మల్లిఖార్జునరావు కు ఎమ్మెల్యే టికెట్ రాలేదని, దాని పర్యవసానంగానే ఇప్పుడు చైర్మన్ పదవి వచ్చిందన్నారు. కూటమి సభ్యుల్లో ఏమైనా సమస్యలు ఉంటే అందరూ కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకోవాలన్నారు. నా దృష్టికి వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్ భవన మరియు నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ గా వలవల మల్లిఖార్జునరావు ఇంకా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుంటారని ఆశిస్తున్నానన్నారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ కార్మిక శాఖలో 3 బోర్డులు ఉంటాయన్నారు. కార్మిక సమస్యలు మీద ఆ బోర్డుకు ఉన్న ప్రాముఖ్యత పై ఆలోచించి వలవల మల్లిఖార్జునరావుకు చైర్మన్ పదవిని అందించారన్నారు. గత ప్రభుత్వంలో ఈ బోర్డును విచ్ఛిన్నం చేశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరైన సంస్థకు చైర్మన్ గా మల్లిఖార్జునరావును నియమించారన్నారు. గత 5 సంవత్సరాలు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లను రద్దు చేసినా ఈయన ఎంతో మంది సహకారంతో నిర్వహించారన్నారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ ఒక మంచి నాయకుడుకి ఒక మంచి పదవి ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు అందించటం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా ఆ పిలుపును అందుకుని మల్లిఖార్జునరావు పనిచేశారన్నారు.మాజీ మంత్రి, శాసనసభ్యులు పితాని సత్యన్నారాయణ మాట్లాడుతూ కార్మికులకు సమస్యలు మీద పోరాటం చేయడంలో ఆయనకు ఆయనే చాటి అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, శాసనసభ్యులు మద్దిపాటి వెంకట్రాజు, బడేటి రాధ (చంటి), ఆప్కో చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఎపి టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామి, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక



● శుక్రవారం ఉదయానికి వరద తగ్గే అవకాశాలు ● 4.05 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో
● పల్లపు ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తలు ● అందుబాటులో ఇసుక బస్తాలు, సర్వే బాధులు

ఏపీ, స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను ప్రభుత్వం జారీ చేసింది. పెరుగుతున్న కృష్ణానది వరద ప్రవాహానికి తోడు మున్నేరు, వైరా ఉప నదుల నుంచి వచ్చే నీటి ప్రవాహం గంటకో విధంగా పెరుగుతుండటంతో బ్యారేజి వద్ద నీటిమట్టం పెరుగుతోంది. గురువారం సాయంత్రానికి 72 క్రస్ట్ గేట్ల నుంచి 4.05 లక్షల క్యూసెక్కులు నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.ప్రస్తుతం వ్యవసాయానికి సాగునీటి అవసరం పెద్దగా అవసరం లేకపోవడంతో కృష్ణా, గుంటూరు ఛానల్స్ నుంచి 12 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తూ, మిగిలిన నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. నదీ పరీవాహక ప్రాంతాల్లోని పల్లపు ప్రాంతాలకు చెందిన కాల్వలకు రెండు వేల క్యూసెక్కుల నీటినే విడుదల చేస్తున్నారు. ఈ కారణంగానే ఇప్పటి వరకు పల్లపు ప్రాంతాలు ముంపునకు గురికాలేదు. గరువారం నదీ పరివాహక ప్రాంతాల్లో ఎక్కడా వర్షపాతం నమోదు కాకపోవడంతో శుక్రవారం ఉదయానికి వరద తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు.గతంలో ప్రకాశం బ్యారేజి వద్ద 11.15 వద్ద లక్షల క్యూసెక్కుల నీటి ఫ్లో రాగా అంతే మొత్తం నీటిని ప్రభుత్వం విడుదల చేసింది. మునుపెన్నడూ లేని రీతిలో 2010లో బ్యారేజి వద్ద గరిష్టంగా వరద ప్రవాహం కొనసాగింది. ఆ సమయంలో బ్యారేజికి ప్రమాదం వాటిల్లే పరిస్థితుల నెలకొన్నాయి. అప్పటి ప్రభుత్వం గంటకోసారి నీటి ప్రవాహాన్ని పరిశీలించి సముద్రంలోకి విడుదల చేయడంతో ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోలేదు. ఆ తరువాత దిగువ అప్రాన్, ఎగువ అప్రాన్లను జలవనరుల శాఖ పటిష్టం చేసింది.అదే విధంగా మొత్తం 72 గేట్లను పూర్తిగా మార్చివేసి కొత్త గేట్లను ఏర్పాటు చేసింది. దీని వలన ప్రస్తుతం ఎటువంటి ప్రమాదం చోటుచేసుకునే అవకాశాలు లేవని అదికారులు చెబుతున్నారు. ముందు జాగ్రత్తగా కృష్ణానది కుడి, ఎడమ కరకట్టల పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ, బలహీనంగా ఉన్న ప్రాంతాలకు ఇసుక బస్తాలు. సర్వే బాదులు ముందస్తుగా అందుబాటులో ఉంచారు.

# 63 మంది ప్రభుత్వ వైద్యులకు ప్రొఫెసర్లుగా పదోన్నతి

● నిబంధనల్ని సడలించి పదోన్నతి కల్పించిన ప్రభుత్వం ● 9 మంది డీడీలకు జేడీలుగా పదోన్నతి
● మంత్రి జోక్యంతో 20 ఏళ్ల తర్వాత ప్రమోషన్ ● పోస్టింగ్‌లను ఆమోదించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : ప్రభుత్వ వైద్య కళాశాల్లో ప్రొఫెసర్ల కొరతను అధిగమించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలతో 63 మందికి పదోన్నతి లభించింది. జాతీయ వైద్య సంఘం(ఎన్ఎంసి) నియమాల మేరకు వివిధ కళాశాలల్లో ప్రొఫెసర్ల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం నియమాలను సడలించింది. నిబంధనల మేరకు అసోసియేట్ ప్రొఫెసర్ గా మూడేళ్లు పనిచేసిన వారు ప్రొఫెసర్ పదోన్నతికి అర్హులు. దీనిని సడలింపు చేస్తూ...ఒక ఏడాది అనుభవమున్న అసోసియేట్ ప్రొఫెసర్లను ప్రొఫెసర్లుగా నియమించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు 11 క్లినికల్ విభాగాలు, 2 నాన్ క్లినికల్ విభాగాల్లో 63 మందిని డిపిసి(డిపార్టమెంటల్ ప్రమోషన్ కమిటీ) పదోన్నతికి సిఫారసు చేసింది. ఈవిధంగా పదోన్నతి పొందిన ప్రొఫెసర్లకు పోస్టింగులిస్తూ వైద్యారోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ నేడు ఆదేశాలు జారీ చేశారు. పదోన్నతి పొందిన వారిలో అప్తమాలజీ విభాగంలో 11 మంది, డెర్మటాలజీలో 9, ఇఎన్టి మరియు ఆర్థోపెడిక్స్లో ఏడుగురు చొప్పున, ఎనస్థీషియా మరియు పిడియాట్రిక్స్లో ఐదుగురు చొప్పున, సైక్రియాట్రీలో నలుగురు, జనరల్ సర్జరీలో ముగ్గురు, జనరల్ మెడిసిన్లో ఇద్దరు, రేడియాలజీలో ఇద్దరు, గైనకాలజీలో ఒకరు పదోన్నతి పొందారు. నాన్ క్లినికల్ సబ్జెక్టులకు సంబంధించిన ఫోరెన్సిక్ మెడిసిన్లో ఐదుగురు, కమ్యూనిటీ మెడిసిన్ లో ఇద్దరు ప్రొఫెసర్లుగా పదోన్నతి పొందారు.

**లక్ష్యానికి చేరువగా...**

ఎన్ఎంసి నిబంధనల మేరకు మొత్తం 74 మందిని ప్రొఫెసర్లుగా ప్రమోట్ చేసేందుకుగాను నిబంధనల్ని సడలించడానికి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఈ లక్ష్యానికి చేరువగా పదోన్నతికి 63 మంది అంగీకరించడం హర్షదాయకమని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. పదోన్నతికి అంగీకరించిన వీరిలో 35 మంది కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లోనూ, 38 మంది పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేయడానికి అంగీకరించగా....ఆమేరకు మంత్రి వారికి పోస్టింగులిచ్చారు.

**20 ఏళ్లకు ప్రమోషన్**

వైద్యారోగ్య శాఖలో దీర్ఘకాలం పదోన్నతికి నోచుకోని డెప్యూటీ డైరెక్టర్లకు ఎట్టకేలకు ప్రమోషన్ లభించింది. సర్వీసు నియమాల ప్రకారం రెండేళ్లు డీడీగా పనిచేసిన వారు జాయింట్ డైరెక్టర్గా పదోన్నతికి అర్హులు. అయినా, డిపిహెచ్ పరిధిలో పనిచేస్తున్న ఐదుగురు డెప్యూటీ డైరెక్టర్లు 18 నుండి 20 సంవత్సరాలుగా పదోన్నతి కోసం ఎదురు చూస్తున్నారు. మరో ఇద్దరు 11 సంవత్సరాలకు పైగా నిరీక్షిస్తున్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ జోక్యంతో వారికి ప్రమోషన్ లభించగా ఆ ఏడుగురికి నేడు మంత్రి పోస్టింగులిచ్చారు. పదోన్నతి పొందిన వీరు ప్రస్తుత స్థానాల్లోనే జేడీలుగా కొనసాగుతారు.మందుల నియంత్రణ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు డెప్యూటీ డైరెక్టర్లకు పదోన్నతిపై జాయింట్ డైరెక్టర్లుగా మంత్రి పోస్టింగులిచ్చారు. రాజాభానును హెడ్ క్వార్టర్స్లోనూ, పాండురంగ ప్రసాద్ను విశాఖపట్నంలోనూ పోస్ట్ చేశారు.

# రెరా కొరడా లైసెన్స్ లేని రియల్ ఎస్టేట్ ఏజెంట్లపై కేసులు,శిక్షలు

● రెరాలో వెంచర్ల నమోదు తప్పనిసరి ● రెరాలో 248 ఏజెంట్లే నమోదు చేసుకున్నారు
● ప్రమోటర్లకూ నోటీసులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రెరారియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అండ్ డెవలప్మెంట్ యాక్టునిర్ణయాత్మక చర్యలు తీసుకోనున్నది. ఈ రంగంలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తుంది. నమోదు లేని రియల్ ఎస్టేట్ ఏజెంట్లతో వ్యవహరించరాదని ప్రజలను హెచ్చరించడంతో పాటు, అటువంటి ఏజెంట్లు 30 రోజుల్లోపుగా నమోదు చేసుకోవాలని, లేదంటేరియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అండ్ డెవలప్మెంట్ యాక్టుప్రకారం కఠిన శిక్షలు తప్పవని అథారిటీ స్పష్టం చేసింది.

చట్టం ఉద్దేశ్యం

**2016లో అమలులోకి వచ్చిన ఈ చట్టం ప్రధానంగా:**

1. గృహ కొనుగోలుదారుల ప్రయోజనాలను రక్షించడం,
2. న్యాయమైన వ్యాపార పద్ధతులు, బాధ్యతాయుత వ్యవస్థను నెలకొల్పడం,
3. ప్రాజెక్టులు, ఏజెంట్లను తప్పనిసరిగా నమోదు చేయించడం,
4. ఆస్తి లావాదేవీల్లో విశ్వాసం, పారదర్శకతను పెంపొందించడం లక్ష్యంగా రూపొందించబడింది.

చట్టంలోని 9వ సెక్షన్ ప్రకారం ఏజెంట్ల నమోదు తప్పనిసరి. దీని వల్ల కేవలం ధృవీకరించబడిన ఏజెంట్లు మాత్రమే మార్కెట్లో కార్యకలాపాలు నిర్వహిస్తారు. ఇది వినియోగదారుల ప్రయోజనాలను కాపాడి, నమ్మకమైన వాతావరణాన్ని ఏర్పరుస్తుంది.

-"రియల్ ఎస్టేట్ రంగం నమ్మకంపై ఆధారపడి ఉంటుంది. గృహ కొనుగోలు దారులు, పెట్టుబడిదారుల నిర్ణయాలపై రియల్ ఎస్టేట్ ఏజెంట్లు ముఖ్యమైన ప్రభావం చూపుతారు. ఇప్పటికీ అనేక ఏజెంట్లు నమోదు లేకుండా వ్యవహరిస్తుండటంచట్టానికి విరుద్ధం. ఇది అసలు సహించబడదు. వినియోగదారులు ఇలాంటి ఏజెంట్లకు బలికావద్దు. నమోదు చేయించుకోవడం ఏజెంట్లకు ఒక ఎంపిక కాదుఅది చట్టం."

**నిబంధనల ఉల్లంఘనపై పరిశీలన ఏజెంట్లు :**

అవగాహన కార్యక్రమాలు, పునరావృత సూచనలు చేసినప్పటికీ చాలామంది ఏజెంట్లు నమోదు లేకుండా కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఇది చట్టపరమైన లక్ష్యాలను దెబ్బతీస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా కేవలం 248 ఏజెంట్లేరెరాలో నమోదు చేసుకోగా, వేలాది మంది ఇప్పటికీ నమోదు లేకుండా పనిచేస్తున్నట్లు అంచనా.

**ప్రొమోటర్లు :** 682 ప్రాజెక్టుల దరఖాస్తులు సమాచారం లోపాల కారణంగా పెండింగ్లో ఉన్నాయి. చాలామంది అవసరమైన వివరాలు సమర్పించకపోవడంతో ఆలస్యం ఏర్పడింది., ఆలస్యం చేస్తున్న దరఖాస్తుదారులకు 30 రోజుల్లో లోపాలను సరిచేయాలని నోటీసులు జారీ చేశారు.ప్రాముఖ్యమైన పరిపాలనా సంస్కరణగా, పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై త్వరితగతిన నిర్ణయం తీసుకునేందుకు అథారిటీ సభ్యులకు విచారణ నిర్వహించి తుది నిర్ణయం తీసుకునే అధికారం ఇవ్వబడింది. ఈ చర్య వల్లసంస్థ సమర్థత, బాధ్యతమరింత బలోపేతం అవుతుందని అధికారులు తెలిపారు.ప్రజలకు హెచ్చరిక గృహ కొనుగోలుదారులు, పెట్టుబడిదారులునమోదు లేని రియల్ ఎస్టేట్ ఏజెంట్లతో వ్యవహరించరాదనిరెరా మరోసారి హెచ్చరించింది.

1. నమోదు అయిన ఏజెంట్ల జాబితావెబ్సైట్లో (www.rera.ap.gov.in) అందుబాటులో ఉంది.
2. నమోదు లేని ఏజెంట్ల ద్వారా జరిగే లావాదేవీలు సురక్షితం కావు. అటువంటి వారి వద్ద ఆస్తుల కొనుగోళ్లు నిషేధం
3. కొనుగోలుదారులకు చట్టం నుంచి రక్షణ ఉల్లంఘనకు శిక్షలు నమోదు లేకుండా కార్యకలాపాలు కొనసాగించే ఏజెంట్లు 30 రోజుల్లో నమోదు చేసుకోవాలి. లేకపోతే:
4. భారీ జరిమానాలు,
5. వ్యాపార కార్యకలాపాలపై నిషేధం,
6. చట్టపరమైన చర్యలు తప్పవు.

అధికారిక పోర్టల్ (www.rera.ap.gov.in) ద్వారా ఆన్లైన్లో సులభంగా నమోదు చేసుకునే విధానం అందుబాటులో ఉంది. అవసరమైన అప్లికేషన్, పత్రాలు, ఫీజు సమర్పించాలి. సందేహాల కోసం హెల్ప్డెస్క్ నంబర్6304906011 (ప్రతిరోజు ఉదయం 10:00 - సాయంత్రం 5:30) అందుబాటులో ఉంటుంది.

**పరిశ్రమ సంఘాలకు పిలుపు :** రెరా, ప్రముఖ పరిశ్రమ సంఘాలు (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్) క్రెడాయ్ (కన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా) ను ముందుకు వచ్చి తమ సభ్యులందరూ తప్పనిసరిగా నమోదు చేయించేలా కృషి చేయాలని కోరింది.

**ఈ సందర్భంగా రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ఇలా పేర్కొన్నారు:**"నియంత్రణ చర్యల్లో భాగస్వామ్య బాధ్యతను నిర్వర్తించాల్సిన సమయం ఇది. సభ్యులను చైతన్యపరచి, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, ఒక్క ఏజెంట్ కూడా నమోదు వెలుపల ఉండకుండా చర్యలు తీసుకోవాలి. వారి సహకారం పారదర్శక, ప్రొఫెషనల్ మార్కెట్ ఏర్పాటుకు ఎంతో దోహదం చేస్తుంది."

**పారదర్శక రియల్ ఎస్టేట్ మార్కెట్ వైపు :** పునరుద్ఘాటించింది: ఏజెంట్లు, ప్రాజెక్టులు నమోదు చేయించుకోవడం కేవలం చట్టపరమైన అవసరం మాత్రమే కాదుఇదిగృహ కొనుగోలుదారుల రక్షణకు అత్యంత కీలకమైన చర్య. చట్టానికి లోబడి వ్యవహరించడం వలన వినియోగదారులు, డెవలపర్లు, పెట్టుబడిదారులందరికీ ఆరోగ్యకరమైన, పారదర్శక, విశ్వసనీయ రియల్ ఎస్టేట్ వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు.

## ఏడి/పిడి డిప్యూటీ సూపరెండెంట్ పదోన్నతులు భర్తీ చేయాలి

ఆర్టీసీ యం.డి కి విజ్ఞప్తి చేసిన ఇ.యు



విజయవాడః ఏపియస్ ఆర్టీసీ 2020 న ప్రభుత్వంలో విలీనం అయినప్పటికీ గత ఆరేళ్లుగా ఆగిపోయిన ఉద్యోగుల పదోన్నతులు పై యం.డి.ద్వారక తిరుమలరావు చేసిన కృషి మేరకు ముఖ్యమంత్రి అనుమతులు ఇవ్వడంతో అన్నికేటగిరిల ఉద్యోగులలో సుమారు మూడువేల మందికి పదోన్నతులు రానున్నాయి. అయితే ఎన్నో ఏళ్లుగా రిక్వెస్ట్ బదిలీలకు ధరఖాస్తు చేసుకున్నవారికి ఈ పదోన్నతులు కల్పించే సమయంలో రిక్వెస్ట్ బదిలీలకు అవకాశం కల్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ గురువారం ఏపిపిటిడి కమిషనర్ యం.డి గారికి లేఖ ఇచ్చామని ఏపిపిటిడి (ఆర్టీసి)ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య విజ్ఞప్తి చేసారు.అలాగే ఈ పదోన్నతులలో దశాబ్దాలుగా వున్న ఆనవాయితీ ప్రకారం పర్సనల్ అకౌంట్స్ విభాగాలలో సీనియర్ అసిస్టెంటు నుండి డిప్యూటీ సూపరింటెండెంట్ పదోన్నతులలో మాత్రం వున్న ఖాళీలన్నిటినీ అనుభవం కలిగిన ప్రమోషన్ కోటా సిబ్బంది ఉంటారన్న భావనతో పదోన్నతులు ఇచ్చేవారు, ప్రస్తుతం గౌః ముఖ్యమంత్రి గారి అనుమతి మేరకు ఆర్టీసీలో ఉన్న పద్ధతుల్లోనే పదోన్నతులకు అనుమతులు ఇచ్చినందున పాత పద్ధతుల్లోనే ఏడి/పిడి విభాగాల్లో డిప్యూటీ సూపరింటెండెంట్ పదోన్నతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ లేఖ ఇచ్చామని ఇ.యు నాయకులు పలిశెట్టి దామోదరరావు, జి.వి.నరసయ్య తెలిపారు.

## ఉపాధి హామీ పథకంలో పెద్ద ఎత్తున అవినీతి

● రికవరీకి ఆదేశాలు జారీ చేసిన అధికారులు
● 17 గ్రామాల్లో అవినీతి జరిగినట్లు గుర్తించిన తనిఖీ బృందం



ఏపీ స్టేట్ బ్యూరో, రెస్పాండెంట్ : గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం పెదనందిపాడు మండలంలో 17 గ్రామాల్లో గతేడాది ఉపాధి హామీ పథకం పనులు రూ.4.4 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం జరిగింది. సామాజిక పింపింఛన్లు పలు అభివృద్ధి పనులు పై తనిఖీలు చేపట్టారు దీనిపై ఐదు రోజులుగా సోషల్ ఆడిట్ బృందం సర్వే నిర్వహించారు ఈ సర్వేలో రూ.4,91,251 లు అవినీతి జరిగినట్లు తేల్చారు ,పనులు చేయకుండా చేసినట్లు హాజరు వేయటం కాలవలు పూడిక తీయకుండా తీశానని తనిఖీ బృందం నివేదిక సమర్పించారు దీనిపై ఉన్నతాధికారులు ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు అలా చేసిన వారిపై రికవరీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అలా రికవరీ కానీ పక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని అధికారులు తెలిపారు.

## కొత్త బస్సుల కోసం ఎదురుచూపులు..!

● కిటకిటలాడుతున్న ఉచిత బస్సులు..!
● 1100 ఎలక్ట్రికల్ బస్సులు వస్తాయి అంటున్న ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : ఉచిత బస్సు ప్రయాణం వల్ల పలు జిల్లాల్లో ప్రయాణం చేసి మగవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్సు ఎక్కటానికి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ డిపోలకు వచ్చి బస్సు ఎక్కాలంటే మగవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఏ బస్సు చూసినా మహిళలతో కిటకిటలాడుతున్నాయి. అయితే ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఉచిత పసుపు ప్రయాణం పై మహిళలకు హామీ ఇవ్వడం ఒక మంచి నిర్ణయమే.. అయితే ఆర్టీసీ బస్సులను కూడా పెంచాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉంది. ఎన్నికల హామీ మేరకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని ఆగస్టు 15న ప్రభుత్వం ప్రారంభించింది.ఇప్పటివరకూ ఈ పథకం సాఫీగానే సాగిపోతోంది. పలు బస్సుల్లో మహిళలతో రద్దీగా ఉండి కొన్ని ముఖ్యమైన బస్టాండ్లలో మహిళలు కొట్టుకోవడం గత నాలుగు రోజులు నుండి పరిపాటిగా మారింది. అయితే పెద్దగా సమస్యలేవీ లేవు. దీంతో ఉచిత బస్సుకు ఆదరణ అంతకంతకూ పెరుగుతోంది. దీంతో పాటే మరో డిమాండ్ కూడా తెరపైకి వస్తోంది.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుండటంతో రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఈ పథకం సక్సెస్ ఫుల్ గా కొనసాగుతోంది. దీంతో మహిళలు పెద్ద ఎత్తున బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. వీరి సంఖ్య అంతకంతకూ పెరుగుతూ పోతుండటంతో ఆర్టీసీ అంచనాలు కూడా తప్పే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటివరకూ ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతంగా ఉండగా.. ఇప్పుడు ఉచిత పథకంతో పలు డిపోల పరిధిలో తిరిగే బస్సుల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోంది. అలాగే 13 జిల్లాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయని అధికారులు చెప్తున్నారు. ప్రతి బస్సులో 45 మంది నుంచి 50 మంది సీట్లలో కూర్చుంటే మరో 30 నుండి 40 మంది బస్సులో స్టాండింగ్ ప్రయాణం చేస్తున్నాను. దీంతో ప్రతి బస్సు కిక్కిరిసి నడుస్తోంది.మరోవైపు ఉచిత బస్సు పథకం ప్రారంభానికి ముందు 40 శాతం మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తే, 60 శాతం మంది పురుషులు ప్రయాణించే వారు. ఇప్పుడు 65 శాతం మేర మహిళలు ప్రయాణిస్తుంటే.. 35 శాతం మేర పురుషులు ప్రయాణిస్తున్నారని అధికారులు చెప్తున్నారు. దీంతో పురుషులు, బాలురు, వృద్ధులు బస్సులు ఎక్కే పరిస్థితి ఉండటం లేదు. దీంతో వారు ఇప్పుడు అదనపు సర్వీసులు నడపాలని అధికారులపై ఒత్తిడి పెంచుతున్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణం విషయంలోనూ అధికారుల అంచనాలు దాటిపోతున్నాయి. దీంతో కొత్త బస్సుల కోసం ప్రభుత్వం ముందున్న ప్రతిపాదన తక్షణం అమలు చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే 1100 కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్ని కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఇవి ఇంకా ఆర్టీసీకి అందాల్సి ఉంది. ఆలోపు పురుషుల నుంచి పెరుగుతున్న ఒత్తిడిని తట్టుకోవడం పలు చోట్ల అధికారులకు ఇబ్బందిగా మారుతోంది. ప్రభుత్వం ముందుగా ప్రకటించినట్లు కొత్త బస్సులు కొనుగోలు చేస్తే కష్టాలు తీరుతాయని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు.



## మన గౌరవం, మన పోరాటం:

# తెలుగు భాష

## గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి

## తెలుగు భాష దినోత్సవం

**తెలుగు భాష మన అమ్మ భాష. మన ఆత్మగౌరవానికి ప్రతీక, మన సంస్కృతి, సాంప్రదాయాలకు అవిభాజ్య భాగం. "దేశానికి విలువ కల్పించేది భాష, భాషకే శాసనం చూపేది మన చరిత్ర" అని చెప్పాలి. తెలుగు, భారతదేశంలోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న గొప్ప ప్రాచీన భాషలలో ఒకటి అన్న విషయం ఇటీవల పరిశోధనలలో బయటికి వస్తున్నది అన్న విషయం మనకు తెలుసు. అయినప్పటికీ మన తల్లిభాష అయిన తెలుగు భాష ఈ రోజు ఎదుర్కొంటున్న పరిస్థితులు, స్థితిగతులు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆగస్టు 29న జరుపుకునే తెలుగు భాష దినోత్సవం కేవలం ఒక ఉత్సవంగా కాకుండా, మన భాషను కాపాడుకోవడం కోసం ప్రతి తెలుగువారు తీసుకోవాల్సిన గురుతర బాధ్యతను గుర్తు చేస్తోంది.**

భాష సులభంగా వాడుకలోకి రావాలని, విద్యార్థి తల్లి భాషలోనే విజ్ఞానం గ్రహించాలని గిడుగు రామ్మూర్తి పంతులు గారు సాధారణ తెలుగు అవసరాన్ని వివరించారు. ఆయన "గ్రాంథికం కంటే జీవితానికి దగ్గరగా ఉంటే భాషే ఉపయోగపడుతుంది" అని అవగాహన కలిగించారు. కాబట్టి ఆయన జయంతిని తెలుగు భాష దినోత్సవంగా జరుపుకోవడం ఆయనను మనం గుర్తు చేసుకోవడం మాత్రమే కాదు తగిన విధంగా మన తెలుగు భాషను, వాడుక భాషను నిత్య జీవితంలో, అధికారిక కార్యక్రమాల్లో, ఉత్తర ప్రత్యుత్తరాలలో, అధికారిక కార్యకలాపాలలో ముఖ్యంగా విద్యారంగంలో అంత ప్రాధాన్యతను ఇచ్చి ఉపయోగిస్తున్నాము అన్నది. కానీ, ఆయన కలలు కన్న స్థితిని నేటి విద్యా వ్యవస్థ ఎంతవరకు నెరవేర్చిందని వెనక్కి తిరిగి చూసుకుంటే ఆవేదన కలుగుతుంది.



**విద్యారంగంలో తెలుగు హీనస్థితి:**

ఇంగ్లీష్ మాధ్యమ మోజు: గత దశాబ్దంలో ఆంగ్ల మాధ్యమ పాఠశాలల పెరుగుదలతో తల్లిదండ్రులు తెలుగు పట్ల నిర్లక్ష్యం కనబరుస్తున్నారు. "ఇంగ్లీష్ నేర్చుకుంటేనే భవిష్యత్తు వెలిగి పోతుంది" అనే భ్రాంతి వాస్తవంగానే విద్యార్థుల్లో తెలుగు పట్ల ఆసక్తిని తగ్గిస్తోంది. ఈ విషయంలో కొంత వివరణ అవసరం. తెలుగు మాధ్యమం లో చదువుకున్నా కూడా ఇంగ్లీషు ఒక సబ్జెక్టుగా తప్పనిసరిగా ఉంటుంది. ఇటీవల చాలామంది చదువుకున్న వారు కూడా, వివిధ రంగాల్లో ఉన్నవారు, రాజకీయాలలో అధికారంలో ఉన్నవారు ఇంగ్లీష్ మీడియం లో చదువుకుంటే ఇంగ్లీషు భాష వస్తుందనే భ్రమలతో మాట్లాడుతున్నారు. పాఠశాల స్థాయిలో ఇంగ్లీష్ మీడియం అంటే సైన్సు, లెక్కలు, సోషల్ సైన్సెస్ ఇంగ్లీషులో చదివి ఇంగ్లీషు లో పరీక్షలు రాయడం. ఇంగ్లీషు భాషగా రావడానికి సైన్సు, లెక్కలు, సోషల్ ఇంగ్లీషులో చదివి ఇంగ్లీషులో పరీక్షలు వ్రాయాల్సిన అవసరం లేదు కదా! తెలుగు మీడియంలో చదివినా, ఇంగ్లీష్ మీడియం లో చదివినా ఇంగ్లీషు భాషగా నేర్చుకుంటేనే ఇంగ్లీష్ భాష వస్తుంది. అలాంటప్పుడు సైన్సు, లెక్కలు, సోషల్ అర్థం కాని ఇంగ్లీష్ భాషలో చదవడం, పరీక్షలు రాయడం ఎందుకో అర్థం కావడం లేదు. ఈ రకంగా చేయడం వలన మన పిల్లలకు అటు ఇంగ్లీషు భాషలోనూ ఇటు తెలుగు భాషలోనూ సొంతంగా చదవగలిగే, రాయగలిగే పరిజ్ఞానం లేకుండా పోతోంది. సైన్సు లెక్కలు సోషల్ పరాయి భాష అయిన ఇంగ్లీషులో చదివి సొంతంగా రాయలేకపోతున్నారు. అందు వలన బట్టీ చదువులకే ప్రాధాన్యత ఇవ్వడం వలన పిల్లలలో సృజనాత్మక్ త లోపిస్తున్నది.

ఇంగ్లీష్ నేర్చుకోవడంలో ఎవరికి అభ్యంతరం లేదు. ఇంగ్లీషు భాషను బాగా నేర్పడానికి ప్రాథమిక పాఠశాలలో కూడా ప్రభుత్వం ప్రాథమిక స్థాయిలో ఇంగ్లీష్ చక్కగా నేర్పగలిగే శిక్షణ పొందిన ఉపా ధ్యాయులను నియమించవచ్చు. అలా చేయకుండా సైన్సు లెక్కలు సోషల్ వంటి సబ్జెక్టులను ఇంగ్లీషులో చదివి ఇంగ్లీషులో పరీక్షలు రాయమనడం (ఇంగ్లీష్ మీడియం) ఆశాస్త్రీయమైనది.

**ఇంగ్లీష్ మీడియంలో చదివితే ఉద్యోగాలు వస్తాయని అపోహ:**

గత 30 సంవత్సరాలుగా ఇంగ్లీష్ మీడియం లో చదివిన విద్యార్థులకు మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాయి? ఉన్న ఉద్యోగాలకి ఎసరు పెడుతూ, ఉద్యోగాలన్నీ కాంట్రాక్ట్ బేస్డ్, ఔట్సోర్సింగ్, గెస్ట్ ఫ్యాకల్టీ, మినిమం టైం స్కేల్, పేర్లతో మార్పు చేసిన తర్వాత ఇంక ప్రభుత్వం ఏ ఉద్యోగాలు ఇస్తుంది. ఒకవేళ తెలివిగల పిల్లలు, సృజనాత్మకత కలిగిన పిల్లలు ఈ ఉద్యోగాలు చేయరు. సరే ఇక ప్రైవేట్ రంగం గురించి చూద్దాం. ప్రైవేటు రంగంలో ఉద్యోగం చేయటానికి చిన్నప్పటినుండి ఇంగ్లీష్ మీడియం లో చదివిన ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు కూడా కమ్యూనికేషన్ స్కిల్స్ లేవు అంటూ ప్రైవేట్ కంపెనీలు ఉద్యోగంలో ఇవ్వటం లేదు కదా! కారణం వాళ్ళు ఇంగ్లీషు భాష మీద శ్రద్ధ పెట్టకపోవడం. ఇంగ్లీషులో మాట్లాడటానికి రాయటానికి అవసరమైన నైపుణ్యం సంపాదించలేకపోవటం. వారికి ఇంగ్లీష్ మీడియం (సైన్సు, లెక్కలు, సోషలు ఇంగ్లీషులో చదవడం రాయడం) ఏ విధంగా సహాయ పడదు.

**పాఠ్యపుస్తకాల లోటు:**

ఉన్నత విద్యలో మంచి నాణ్యత గల తెలుగు పాఠ్యపుస్తకాలు లేవు. విజ్ఞాన సాంకేతిక రంగాల్లో తెలుగులో పాఠ్యపుస్తకాలు రావడం తక్కువ. పూర్వం తెలుగు అకాడమీ బాగా కృషిచేసి డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయి విద్యార్థులకు మంచి పాఠ్యపుస్తకాలు, రిఫరెన్స్ పుస్తకాలు కూడా ప్రచురించేది. ఇప్పుడంతా ఇంగ్లీష్ మీడియం లోకి వెళ్ళిన తర్వాత తెలుగు అకాడమీ ప్రాధాన్యత తగ్గిపోయింది. ఇక పాఠశాల విద్యలో ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను యధాతథంగా తీసుకుని తెలుగు ఇంగ్లీషు భాషల్లో ముద్రించి పాఠశాలకు అందజేస్తున్నారు. దీనివలన మన స్థానిక భాషలు, సంస్కృతి, చరిత్ర, స్థానిక కళలు, స్థానిక భాషా సాంస్కృతిక నేపథ్యం క్రమంగా తగ్గిపోతున్నది. ఉపాధ్యాయ శిక్షణలో వెనుకబాటు: తెలుగు బోధించే ఉపాధ్యాయులకు ఆధునిక పద్ధతులు నేర్పే శిక్షణలు తక్కువ. ఫలితంగా తెలుగు ఒక నిరుత్సాహకరమైన "విషయం"గా విద్యార్థులకు అనిపిస్తోంది. ఉపాధ్యాయులు ప్రభుత్వ పథకాలను అమలు జరిపే ఉద్యోగులుగా ఉండే పరిస్థితి ఉన్నది తప్ప, విద్యార్థులలో సృజనాత్మక శక్తిని అభివృద్ధి చేయడం, భాషా సాంస్కృతిక విషయాల పట్ల ఆసక్తిని పెంచే కార్యక్రమాలను నిర్వహించడానికి పాఠశాలల్లో అవకాశం లేదు. ఆ వాతావ రణం కూడా పాఠశాలలో ప్రస్తుతం లేదు. ఎంతసేపూ సిలబస్ పూర్తి చేయడం, ఫోటో లు అప్లోడ్ చేయడం, వివిధ యాప్ లలో ప్రతిరోజు సమాచారం నింపడం, బోధనకు సంబంధం లేని ఇతర కార్యక్రమాలు ఎక్కువవుతున్నాయి.

**సబ్జెక్టుగా మాత్రమే పరిమితం:**

ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో తప్ప, ఉన్నత విద్యా దశల్లో తెలుగు ప్రాధాన్యం దాదాపు లేకుండా పోతోంది. ఇది చాలా భయంకర పరిణామం. ముఖ్యంగా ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు భాషా సాంస్కృతిక వాతావరణం అసలు లేదు. ప్రాథమిక స్థాయి నుంచి డిగ్రీ స్థాయి వరకు విద్యార్థులకు నిర్వహించే వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, ఏక పాత్రలు, నాటకాల పోటీలు మొత్తంగా తగ్గిపోయాయి అని చెప్పవచ్చు. రాబోయే తరాలకు తెలుగు భాషా ప్రక్రియలు కానీ, తెలుగు భాషా సాంస్కృతిక ప్రక్రియలు అయిన, పాటలు, గేయాలు, నాటికలు, నాటకాలు, రూపకాలు, ఏకపాత్రలు, జానపద కళలు అంటే ఏమిటో తెలియని పరిస్థితి వస్తున్నది.

**అధికార భాష అమలు – మాటలకే పరిమితమా?**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాష తెలుగే అయినప్పటికీ, వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంది. ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలు, ముఖ్యమైన పత్రాలు ఇంకా ఎక్కువగా ఇంగ్లీషులోనే జారీ అవుతున్నాయి. న్యాయ వ్యవస్థలో, వివిధ ప్రవేశపరీక్షల్లో, నియామకాలలో తెలుగు ఉపయోగం తగ్గిపోయింది. సామాన్య ప్రజలు అర్థం చేసుకునే భాష తెలుగు అయినప్పటికీ, ప్రభుత్వ పరిపాలనలో రెండో స్థానంలో నిలవడమే తెలుగు ప్రస్తుత నిజస్థితి. పేరుకే అధికార భాషా సంఘం ఉన్నది. అధికార భాషా సంఘం సూచనలు చేయగలదు తప్ప, తెలుగు భాషను అధికార భాషగా అమలు చేయించలేకపోతున్నది.

**సోషల్ మీడియా – టెక్నాలజీ లో తెలుగు**

ఈనాడు తెలుగు సోషల్ మీడియా, యూట్యూబ్, డిజిటల్ ప్లాట్ఫారమ్లలో విస్తృతంగా వినబడుతున్నా, సాధారణంగా ఏకీకృత నాణ్యతా ప్రమాణం లేకుండా వాడుకలో ఉంది. పదాల కలయిక, అక్షరదోషాలు, ఆంగ్ల పదాల మితిమీరిన వాడుక తెలుగు భాషకు కళంకం తెస్తున్నాయి. ప్రస్తుత దుస్థితి ఏమిటంటే ఆకాశవాణిలో (ఆల్ ఇండియా రేడియో) కూడా తెలుగు మాట్లాడే అనౌన్సర్స్, వార్తలు చదివే వాళ్ళు తెలుగు పదాలకు అవసరమైన దగ్గర ఒత్తులు లేకుండా, అనవసరమైన దగ్గర ఒత్తులు పెడుతూ, తెలుగు చదవలేని, మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితి రెండు రోజులు ఎవరైనా రేడియో వింటే అర్థం అవుతుంది. అంటే అక్కడ కూడా భాష నాణ్యత లేని పరిస్థితి. అయితే ఆనందకర విషయం ఏంటంటే, కొంతమంది యువత డిజిటల్ తెలుగు రక్షణకోసం అనువాదాలు, అప్లికేషన్లు అభివృద్ధి చేస్తున్నారు. ఇది ఒక ఆశాజనక సంకేతం.



**ముగింపు**

తెలుగు భాషకి చారిత్రక వారసత్వం ఉంది. నేటికీ 8.5 కోట్లమందికి పైగా మాట్లాడే సజీవ భాషగా తెలుగు తన ప్రాధాన్యతను సంతరించుకుని ఉన్నప్పటికీ, దీన్ని కాపాడుకోవడానికి కేవలం భాషా దినోత్సవం జరపడం సరిపోదు. మనం మన గృహాల్లో, పాఠశాలల్లో, కార్యాలయాల్లో తెలుగు వాడిని పెంచకపోతే, భవిష్యత్తు తరాలు భాషను కోల్పోవడం ఖాయం. ఇది ఉన్నపాళంగా జరగకపోయినా, క్రమక్రమంగా జరుగుతుంది. భాషను కాపాడుకోవడం అంటే మన మూలాలను, మన గౌరవాన్ని, మన చరిత్రను, మన కళలను, మన సంస్కృతిని, మన ఉనికినీ కాపాడుకోవడమే. గిడుగు రామ్మూర్తి పంతులు గారి స్వప్నాన్ని నెరవేర్చేలా – భాష సాధారణ జీవితం లోనికి, విజ్ఞాన సాధన లోనికి ప్రవేశించి, శాశ్వతంగా నిలవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. దీనికోసం వివాదాలు కానీ భాషా ద్వేషాలు కానీ అవసరం లేదు. మన ప్రాంతంలో మన భాష లేకుం డా, మన భాషా సాంస్కృతిక వాతావరణం లేకుండా చేసి కృత్రిమ భాషా వాతావరణం కలిగిస్తున్న అన్ని ప్రయత్నాలను మనం అడ్డుకుని తీరాల్సిందే. గిడుగు రామ్మూర్తి పంతులుగారు అలా పోరాటం చేసి తెలుగు వాడుక భాషను, ప్రజల భాషను పత్రికల్లోకి, పాఠ్య పుస్తకాల్లోకి తీసుకురావడానికి కారణమయ్యారు. ఆ భాషా సాంస్కృతిక పోరాట వారసత్వాన్ని మనం కొనసాగించాలి కదా! ప్రసిద్ధ రచయిత గుగీవాథియాంగో మాటల్లో "ప్రతి భాషకు రెండు పార్శ్వాలుంటాయి. మానవుడు తన జీవన పోరాట క్రమంలో తన మనుగడ కోసం చేసే పోరాటంలో, ఒకరితో ఒకరు భావాలు పంచుకోవడానికి భాష వహించే పాత్ర మొదటిది. యుగయుగాల చరిత్రను, సంస్కృతిని ఆ భాష మన ముందు నిలపడం రెండోది. ఈ రెండూ విడదీయలేనివి. అవి ఒక గతి తార్కిక ఐక్యతను కలిగినట్టివి."

**–చావలి శ్రీనివాస్ 9550461169**

### తెలుగు భాష రక్షణ - మనందరి బాధ్యత

**ప్రాథమిక విద్య తెలుగు మాధ్యమంలో తప్పనిసరి –** కనీసం 5వ తరగతి వరకు తల్లి భాషలోనే గట్టి పునాది ఏర్పడాలి.

**రెండు మాధ్యమాల విధానం –** తెలుగు, ఇంగ్లీష్ రెండింటికీ స్థానం కల్పించడం ప్రస్తుత అవసరం.

**ప్రభుత్వ పత్రాలకు ద్విభాషా విధానం –** అన్ని నోటీసులు, ఉత్తర్వులు తెలుగు లో తప్పనిసరిగా ఇవ్వాలి.

**ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు –** ప్రాధాన్యత పెంచాల్సిన అవసరం ఉన్నది.

**అనువాదాల ప్రోత్సాహం –** ఆధునిక విజ్ఞానం, సైన్స్, టెక్నాలజీ పుస్తకాలను తెలుగులోకి అనువదించే ప్రత్యేక విభాగాలు ఏర్పాటు కావాలి.

**సాంస్కృతిక ఉత్సవాలు –** పాఠశాలలు, కళాశాలలో తెలుగు వారోత్సవాలు నిర్వహించి, విద్యార్థులకు భాషపై గౌరవం, భాషా సాంస్కృతిక కళా రంగాల లో అవకాశాలు కల్పించాలి.




### గిడుగుతోనే ఆగి పోరాదు



గిడుగుతోనే ఆగిపోరాదు –
మన తెలుగుఉద్యమం
ముగిసిపోలేదు!!
భాషాభిషక్కుల – గోటు
బేషజాలను –
నిచ్చినిలదీసి వాదించి
మనగిడుగు!
పిడుగులే కురిపించె –
అడుగడుగు!ఎ
గురజాడ చెలిమితో వెలుగు జాడగ
నిల్చి,
జాతి జనులకు దారి చూపాడు! మన గిడుగు
–తెలుగు వెలుగును జగతి నింపాడు!!
తెలుగులో గ్రాంధికమే పనికిరాదంటే గిడుగు
నేటి ఆంగ్లీకరణ సంగతేమంటాడో!!
తెలుగులో "అమ్మంటే" నేరమంటారే అక్కటా!
పసివాళ్ళ నాలుకలవాత వెడతారే!!
భావదాస్యం వెచ్చుమీరేను!!
భాషా–బానిసత్వం
హద్దుమీలేను!!
తెలుగులో చదివితే
సిగ్గుచేటంట!!
తెలుగులో పాలనే ఎగ్గు ఎగ్గంట!!
ఆంగ్లాధిపత్యాన్ని రుద్దారు నేడు–
భాషా ప్రజాతంత్ర విలువల్ని మట్టారు!!
చేవ చాటగా పోరు నడపాలి!
తెలుగు వాడిని పదును పెట్టాలి!
వాడుకను గిడుగు దీక్షను మరల పూనాలి!
మనవెలుగు తెలుగును తూర్పు కెత్తాలి!!

**– ప్రజా సాహితి నాగరాజు,ద**
**7893697469**

# జాతీయ క్రీడా దినోత్సవాన వైజాగ్‌లో కబడ్డీ పండగ

- నేటి నుంచి ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్
- ఆరంభ మ్యాచ్‌లో తమిళ్ తలైవాస్ తో తెలుగు టైటాన్స్‌ఢీ



కోట్లాది మంది కబడ్డీ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. ఈసారి వినూత్న మార్పులతో సరికొత్త ఉత్సాహం, ఉత్కంఠ భరితమైన పోరాటాలతో కనువిందు చేయబోతున్న ఈ సీజన్‌కు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సాగర తీర నగరం వైజాగ్‌లో అట్టహాసంగా తెరలేవనుంది. ఏడేళ్ల తర్వాత వైజాగ్‌కు తిరిగి వస్తున్న ఈ లీగ్ జాతీయ క్రీడా దినోత్సవం రోజున ప్రారంభం కానుండటం మరో విశేషం. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు, ఫేవరెట్ అయిన తెలుగు టైటాన్స్. తమిళ్ తలైవాస్‌తో తలపడనుంది. అదే రోజు జరిగే రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణెరి పల్టాన్ జట్లు పోటీపడనున్నాయి. ఈ మ్యాచ్‌లు వైజాగ్‌లోని విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్‌లో జరగనున్నాయి. కొత్త సీజన్ కు శ్రీకారం చుడుతూ గురువారం వరుణ్ బీచ్‌లోని నోవాటెల్‌లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం క్రీడాకారులు, నిర్వాహకుల ఉత్సాహంతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి మషాల్ స్పోర్ట్స్ బిజినెస్ హెడ్, ప్రో కబడ్డీ లీగ్ ఛైర్మన్ అనుపమ్ గోస్వామి, తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్, తమిళ్ తలైవాస్ కెప్టెన్ పవన్ సెహ్రావత్ సహా మొత్తం 12 జట్ల కెప్టెన్లు హాజరయ్యారు. అనుపమ్ గోస్వామి మాట్లాడుతూ, 'మరో సీజన్‌తో తిరిగి రావడం మాకు చాలా ఆనందంగా ఉంది. అభిమానులను ఆటకు మరింత చేరువ చేసేలా రూపొందించిన సరికొత్త ఫార్మాట్‌తో లో పోటీ తీవ్రత మరింత అధికం కానుంది. సుదీర్ఘ విరామం తర్వాత అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వైజాగ్‌కు లీగ్ తిరిగి రావడం సంతోషంగా ఉంది. శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా లీగ్ దిగ్గజ క్రీడాకారులను గౌరవిస్తుంది' అని పేర్కొన్నారు. తెలుగు టైటాన్స్ కెప్టెన్ విజయ్ మాలిక్ మాట్లాడుతూ 'ఈ సీజన్ అత్యంత పోటీగా ఉంటుంది. ప్రతి జట్టు పటిష్టంగా ఉంది, ఏ మ్యాచ్ సులువు కాదు. ప్రతి విజయాన్ని కష్టపడి సాధించాల్సిందే' అని పేర్కొన్నాడు. తమిళ్ తలైవాస్ కెప్టెన్ పవన్ సెహ్రావత్ మాట్లాడుతూ, 'ఆతిథ్య జట్టుతో పోరుతో కొత్త సీజన్‌ను ప్రారంభించడం మాకు మరింత స్ఫూర్తినిస్తుంది. ప్రేక్షకుల మద్దతు వారికి ఉన్నా, మేము అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం' అని ధీమా వ్యక్తం చేశాడు.

**సాయుధ దళాలకు వందనం :** కొత్త సీజన్ ప్రారంభానికి ముందు పీకేఎల్ నిర్వాహకులు భారత సాయుధ 12 మంది కెప్టెన్లు 1971 ఇండో–పాక్ యుద్ధ వీరగాథకు సాక్ష్యంగా నిలిచిన ఐఎన్ఎస్ కుర్సురా సబ్‌మెరైన్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ తరపున పీకేఎల్‌లో ఆడుతున్న దేవాంక్ (ఇండియన్ ఆర్మీ, బెంగాల్ వారియర్జ్), నవీన్ (ఇండియన్ ఎయిర్ ఫోర్స్, హర్యానా స్టీలర్స్), భరత్ (ఇండియన్ నేవీ, తెలుగు టైటాన్స్) వంటి క్రీడాకారులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాగా, ప్రో కబడ్డీ లీగ్ కొత్త సీజన్ ప్రారంభానికి ముందు, అభిమానులలో ఉత్సాహాన్ని నింపేందుకు ఒక సరదా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 12 మంది పీకేఎల్ కెప్టెన్లు ప్రముఖ క్రియేటర్లతో కలిసి సరదా ఆటలు, ఛాలెంజ్‌లలో పాల్గొన్నారు. వీరు మ్యాట్ మావెరిక్స్, రైడ్ మాస్టర్స్ అనే రెండు జట్లుగా విడిపోయారు. ఈ స్నేహపూర్వక పోటీ 12వ సీజన్‌కు ముందు ప్రేక్షకులకు మంచి వినోదాన్ని అందించింది. పీకేఎల్ 12వ సీజన్ లో భాగంగా వైజాగ్‌లో ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 11 వరకు తొలి అంచె మ్యాచ్‌లు జరగనున్నాయి. ఆ తర్వాత జైపూర్ (సెప్టెంబర్ 12 నుంచి సెప్టెంబర్ 28 వరకు), చెన్నై (సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ 10 వరకు), న్యూఢిల్లీ ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. డిస్నీప్లస్ హాట్‌స్టార్ యాప్‌లో లైవ్ స్ట్రీమ్ చూడొచ్చు. ఈ సీజన్ టిక్కెట్లు అధికారిక ప్లాట్‌ఫారమ్ 'జొమాటో డిస్ట్రిక్ట్'లో అందుబాటులో ఉన్నాయి.

# వాణిజ్య భాగస్వామి ఎంపికకు పారదర్శక టెండర్స్‌పై ఒప్పందం



డిసెంబర్లో ఇండియన్ సూపర్ లీగ్ను నిర్వహించడానికి వాణిజ్య భాగస్వామిని ఎంపిక చేయడానికి "పారదర్శక టెండర్" ప్రక్రియకు మరియు అంగీకరించడంతో భారత ఫుట్బాల్లో ప్రతిష్టంభన ఒక తీర్మానానికి దారితీయవచ్చు అని గురువారం సుప్రీంకోర్టుకు సమర్పించిన ప్రతిపాదనలో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు మునుపటి ఆదేశాల ప్రకారం సోమవారం ఈ అంశంపై ఆల్ ఇండియా ఫుట్బాల్ ఫెడరేషన్ మరియు ఫుట్బాల్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ లిమిటెడ్ చర్చలు జరిపిన తర్వాత ఈ తీర్మానాన్ని సుప్రీంకోర్టుకు సమర్పించారు. రాజ్యాంగానికి సంబంధించిన కేసును కూడా సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. విస్తృత ప్రజా ప్రయోజనం కోసం మరియు భారతదేశంలో ఆటను ప్రోత్సహించడం కోసం తాము "ఏకాభిప్రాయ తీర్మానానికి" వచ్చామని మరియు తెలిపాయి."ప్రపంచ ఉత్తమ పద్ధతులకు అనుగుణంగా ను నిర్వహించడానికి వాణిజ్య భాగస్వామిని ఎంపిక చేయడానికి బహిరంగ, పోటీ మరియు పారదర్శక టెండర్ (లేదా సమానమైన ప్రక్రియ)ను నిర్వహిస్తుందని అంగీకరించింది" అని కోర్టు ముందు సమర్పించిన తీర్మానంలో పేర్కొంది."ఇటువంటి ప్రక్రియ జాతీయ క్రీడా అభివృద్ధి కోడ్ 2011, జాతీయ క్రీడా పాలన చట్టం 2025, రాజ్యాంగం మరియు వర్తించే /ఆసియన్ ఫుట్బాల్ కాన్ఫెడరేషన్ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతుంది."ఈ ప్రక్రియను 'బిగ్ ఫోర్'లో ఒకటి లేదా సమాన హోదా కలిగిన సంస్థ వంటి ప్రసిద్ధి చెందిన స్వతంత్ర ప్రొఫెషనల్ సంస్థ నిర్వహించవచ్చు." మరియు ఈ ప్రక్రియను అక్టోబర్ 15, 2025 నాటికి ముగించాలని అంగీకరించాయి, తద్వారా క్లబ్లు, ప్రసారకులు, స్పాన్సర్లు మరియు ఇతర వాటాదారులకు ఖచ్చితత్వాన్ని అందిస్తాయి. సమ్మతికి లోబడి, కొత్త లీగ్ సీజన్ ఆ తర్వాత డిసెంబర్లో ప్రారంభమవుతుంది.ప్రపంచ ఫుట్బాల్ పాలక సంస్థ మరియు ఆసియా ఫుట్బాల్ కాన్ఫెడరేషన్ భారతదేశంపై అంతర్జాతీయ నిషేధాన్ని బెదిరించిన రెండు రోజుల తర్వాత రెండు పార్టీల మధ్య ఒప్పందం కుదిరింది, అక్టోబర్ 30 నాటికి కొత్త రాజ్యాంగాన్ని ఆమోదించి ఆమోదించాలని లేదా సస్పెన్షన్కు గురయ్యే ప్రమాదం ఉందని కి కఠినమైన అల్టిమేటం జారీ చేసింది.సస్పెన్షన్ అంటే జాతీయ జట్లు మరియు క్లబ్లు అన్ని అంతర్జాతీయ పోటీల నుండి నిషేధించబడతాయని అర్థం. మరియు కళ్యాణ్కు ఆదేశాలు జారీ చేశాయి. సవరించిన రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ %బాజ% నుండి "ఖచ్చితమైన ఆదేశం" పొందేందుకు, మరియు యొక్క తప్పనిసరి చట్టాలకు అనుగుణంగా, మరియు అక్టోబర్ 30 గడువుకు ముందు తదుపరి జనరల్ బాడీ సమావేశంలో దానిని ఆమోదించడానికి చౌబే నేతృత్వంలోని .టెండర్ నిర్వహణ కోసం చీూజ జారీ చేయనుంది2010లో సంతకం చేయబడిన 15 సంవత్సరాల మాస్టర్ రైట్స్ అగ్రిమెంట్ ప్రకారం యొక్క ప్రస్తుత వాణిజ్య భాగస్వామి. ప్రకారం, 2014 నుండి ని నిర్వహిస్తోంది.డిసెంబర్ 8న గడువు ముగిసే %వీ=ూా%ని పునరుద్ధరించకపోవడం వలన జూన్ 11న తీసుకున్న నిర్ణయంలో ని నిలిపివేసింది. దీని వలన కనీసం మూడు క్లబ్లు తమ మొదటి జట్ల కార్యకలాపాలను నిలిపివేయవలసి వచ్చింది లేదా జీతాలను ఆలస్యం చేయాల్సి వచ్చింది మరియు 11 క్లబ్లు "అస్తిత్వ సంక్షోభం" మరియు "మూసివేత అవకాశం" గురించి హెచ్చరించవలసి వచ్చింది. పూర్తిగా తగ్గిపోయింది".ఆగస్టు 22న, సీజన్ సకాలంలో ప్రారంభమయ్యేలా మధ్యంతర చర్యలను రూపొందించడానికి మరియు చర్చలు జరపడానికి సుప్రీంకోర్టు అనుమతించింది.గురువారం కి సమర్పించిన తీర్మానంలో, ఇలా అంగీకరించింది: "డిసెంబర్ 08, 2010 నాటి ప్రకారం దాని ఒప్పంద హక్కు ఆఫ్ ఫస్ట్ నెగోషియేషన్ మరియు మ్యాచ్ హక్కును వదులుకోండి." ఇది "ఓపెన్, కాంపిటీటివ్ మరియు పారదర్శక టెండర్ (లేదా సమానమైన ప్రక్రియ) నిర్వహణ కోసం కి నిరభ్యంతర ధృవీకరణ పత్రాన్ని కూడా జారీ చేస్తుంది." ఉనికిలో ఉన్నప్పుడు ఏదైనా కొత్త హక్కుదారుడు (ఏదైనా ఉంటే)ి సంబంధించి హక్కులను వినియోగించుకోవడానికి అభ్యంతరం చెప్పకూడదని కూడా ధృవీకరించింది.ప్రస్తుత %వీ=ూా% కింద, ఏటా రూ. 50 కోట్లు చెల్లిస్తుంది మరియు ఆగస్టు 18, 2025న జూలై–సెప్టెంబర్ త్రైమాసిక హక్కుల రుసుము రూ. 12.5 కోట్లను సక్రమంగా చెల్లించినట్లు ధృవీకరించింది రూ. 12.5 కోట్ల హక్కుల రుసుము యొక్క తుది దశను ముందస్తుగా చెల్లించడానికి కూడా అంగీకరించింది. (అక్టోబర్%–%డిసెంబర్ 2025), అవసరమైతే."ఈ సహకార చట్రం భారత ఫుట్బాల్ పరిణామంలో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుంది ఎందుకంటే ఇది ఫుట్బాల్ పర్యావరణ వ్యవస్థకు ఎటువంటి అంతరాయం కలగకుండా, అన్ని వాటాదారులకు స్పష్టత ఇవ్వబడుతుందని మరియు క్రీడ యొక్క పాలన జాతీయ మరియు అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతుందని నిర్ధారిస్తుంది" అని రెండు పార్టీలు సమర్పించాయి.

**సూపర్ కప్ ద్వారా సీజన్‌ా ప్రారంభం :** దేశంలో ఫుట్బాల్ క్యాలెండర్ సకాలంలో ప్రారంభమయ్యేలా చూసుకోవడానికి మరియు పోటీ కొనసాగింపును కొనసాగించడానికి, మరియు %ఖీూఃూ 2025–%26 సీజన్ సూపర్ కప్ లేదా జాతీయ సమాఖ్య నియంత్రణలో నేరుగా జరిగే మరొక దేశీయ పోటీతో, తగినంత ప్రీ–సీజన్ కాలం తర్వాత ప్రారంభం కావచ్చని అంగీకరించాయి."సూపర్ కప్, బహుళ స్థాయిలలోని క్లబ్లకు తెరిచిన దేశీయ టోర్నమెంట్ కావడం వలన లీగ్ సీజన్ ప్రారంభం వరకు ఆటగాళ్ళు మరియు క్లబ్లు పోటీతత్వంతో నిమగ్నమై ఉంటారని నిర్ధారిస్తుంది" అని తీర్మానం పేర్కొంది.

# ఓపెన్‌లో టౌన్సెండ్పై ఒస్టాపెంకో జాత్యహంకార వివాదం



యూఎస్ ఓపెన్–2025లో జాత్యహంకార వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. అమెరికా క్రీడాకారిణి టేలర్ టౌన్సెండ్, లాట్వియన్ టెన్నిస్ స్టార్ జెలెనా ఒస్టాపెంకో మధ్య తీవ్రమైన వాగ్వాదం చోటు చేసుకుంది. యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్లో ఆగస్టు 27(బుధవారం) టౌన్సెండ్, ఒస్టాపెంకో తలపడ్డారు. ఈ రెండో రౌండ్ మ్యాచ్లో 25వ సీడ్ ఒస్టాపెంకోను 7–5, 6–1 తేడాతో టౌన్సెండ్ ఓడించింది.

అయితే 2017 ఫ్రెంచ్ ఓపెన్ ఛాంపియన్ అయిన ఒస్టాపెంకో.. టౌన్సెండ్ చేతిలో ఓటమిని జీర్ణించుకోలేకపోయింది.

దీంతో మ్యాచ్ ముగిసినంతరం హ్యాండ్ షేక్ చేసే సమయంలో టౌన్సెండ్పై వేలు చూపిస్తూ ఒస్టాపెంకో జాత్యహంకర వ్యాఖ్యలు చేసింది. నీకు ఒక స్థాయి లేదు, సరైన చదువు లేదని తనను దూషించినట్లు టౌన్సెండ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది.

**హద్దులు మీరిన జెలెనా..**

"ఒక పోటీలో ఓడిపోయినప్పుడు సహజంగా ఎవరైనా నిరాశ చెందుతారు. కానీ ఆ సమయంలో కొంత మంది తమ హద్దులు మీరి ప్రవర్తిస్తారు. ఇప్పుడు ఒస్టాపెంకో నాతో అలానే ప్రవర్తించింది. నాకు ఒక క్లాస్ లేదు, చదువు లేదని నన్ను విమర్శించింది.యూఎస్ వెలుపుల ఏమి జరుగుతుందో వెళ్లి చూడమని నన్ను హెచ్చరించింది" అని మ్యాచ్ అనంతరం ఆన్–కోర్ట్ ఇంటర్వ్యూలో టౌన్సెండ్ పేర్కొంది. దీంతో జెలెనాపై విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో తనపై వస్తున్న విమర్శలకు సోషల్ మీడియా వేదికగా ఒస్టాపెంకో కౌంటరిచ్చింది.

**అందరిని గౌరవిస్తా..**

"నా జీవితంలో నేను ఎప్పుడూ జాత్యహంకార వ్యాఖ్యలు చేయలేదు. అన్ని దేశాల ప్రజలను నేను గౌరవిస్తాను. నాకు మీరు ఎక్కడి నుంచి వచ్చారన్నది ముఖ్యం కాదు. పోటీలో గెలవడమే నా లక్ష్యం అని ఒస్టాపెంకో ఇన్స్టాగ్రామ్ ఖాతాలో రాసుకొచ్చింది. అయితే ఒస్టాపెంకో కోపం వెనక ఓ కారణముందంట. టెన్నిస్ మ్యాచ్ నియమాలకు విరుద్ధంగా టౌన్సెండ్ ప్రవర్తించినట్లు ఒస్టాపెంకో ఆరోపించింది.

"మ్యాచ్ ప్రారంభంలో అందరు ఆటగాళ్లు బేస్లైన్లోనే వార్మప్ ప్రారంభించాలి. కానీ టౌన్సెండ్ మాత్రం బెస్లైన్లో కాకుండా బయటకు వచ్చి వెంటనే వార్మప్ ప్రారంభించింది. టౌన్సెండ్ అలా చేయడం సరి కాదు. ఆమె టెన్నిస్ మ్యాచ్ నియమాలకు విరుద్ధంగా వెళ్లింది. కనీసం నెట్కార్డ్ విన్నర్కు సారీ కూడా చెప్పలేదని ఒస్టాపెంకో తన పోస్టో పేర్కొంది.

# దులిప్ ట్రోఫీ: డానిష్ మలేవర్ 198 పరుగులతో సెంట్రల్ జోన్ భారీ స్కోరు

భారత దేశీ క్రికెట్ నూతన సీజన్కు గురువారం తెరలేచింది. డొమెస్టిక్ సీజన్ 2025–26లో భాగంగా దులిప్ ట్రోఫీ టోర్నమెంట్ బెంగళూరు వేదికగా మొదలైంది. ఈ రెడ్బాల్ టోర్నీ తొలి క్వార్టర్ ఫైనల్లో భాగంగా నార్త్ జోన్– ఈస్ట్ జోన్ తలపడుతుండగా.. రెండో క్వార్టర్స్ మ్యాచ్లో సెంట్రల్ జోన్– నార్త్ ఈస్ట్ జోన్తో పోటీపడుతోంది.

**సెంట్రల్ జోన్‌ా భారీ స్కోరు :** అయితే, వర్షం కారణంగా కాస్త ముందుగానే తొలిరోజు ఆట ముగిసింది. తొలి క్వార్టర్ ఫైనల్లో నార్త్ జోన్ 75.2 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికిపూర్తయ్యేసరికి 219 బంతులు ఎదుర్కొన్న ఈ స్పిన్ బౌలింగ్ ఆల్రౌండర్.. ఏకంగా 35 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 198 పరుగులు సాధించాడు. డబుల్ సెంచరీకి రెండు పరుగుల దూరంలో నిలిచాడు. అతడికి తోడుగా కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా విధ్వంసకర శతకం (96 బంతుల్లో 125)తో దుమ్మురేపాడు.ఇక యశ్ రాథోడ్ 32 పరుగులతో.. మాలేవర్తో కలిసి అజేయంగా నిలిచాడు. ఫలితంగా గురువారం నాటి ఆట ముగిసే సరికి 77 ఓవర్లలో కేవలం రెండు వికెట్ల నష్టానికి సెంట్రల్ జోన్ 432 పరుగులు చేసింది. నార్త్ ఈస్ట్ జోన్ బౌలర్లలో ఆకాశ్ చౌదరి, 308 పరుగులు చేసింది. ఇక రెండో క్వార్టర్ ఫైనల్లో టాస్ గెలిచిన నార్త్ ఈస్ట్ జోన్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. సెంట్రల్ జోన్ భారీ స్కోరు సాధించింది.

**డానిష్ మలేవర్ అద్భుత ఇన్నింగ్స్ :** ఓపెనర్లలో ఆయుశ్ పాండే విఫలమైనా.. వికెట్ కీపర్ బ్యాటర్ ఆర్యన్ జుయాల్ అర్ధ శతకంతో మెరిశాడు. వంద బంతులు ఎదుర్కొన్న అతడు 60 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద రిటైర్డ్ హర్ట్గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో జట్టును నిలబెట్టే బాధ్యత తీసుకున్న వన్డౌన్ బ్యాటర్ డానిష్ మలేవర్ (%ఋఅఅంష్ట్ర మీఙ్రీవఋతీ%) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు.

35 ఫోర్లు, ఒక సిక్సర్.. 198 పరుగులు

తొలిరోజు ఆట పూర్తయ్యేసరికి 219 బంతులు ఎదుర్కొన్న ఈ స్పిన్ బౌలింగ్ ఆల్రౌండర్.. ఏకంగా 35 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 198 పరుగులు సాధించాడు. డబుల్ సెంచరీకి రెండు పరుగుల దూరంలో నిలిచాడు. అతడికి తోడుగా కెప్టెన్ రజత్ పాటిదార్ కూడా విధ్వంసకర శతకం (96 బంతుల్లో 125)తో దుమ్మురేపాడు.ఇక యశ్ రాథోడ్ 32 పరుగులతో.. మాలేవర్తో కలిసి అజేయంగా నిలిచాడు. ఫలితంగా గురువారం నాటి ఆట ముగిసే సరికి 77 ఓవర్లలో కేవలం రెండు వికెట్ల నష్టానికి సెంట్రల్ జోన్ 432 పరుగులు చేసింది. నార్త్ ఈస్ట్ జోన్ బౌలర్లలో ఆకాశ్ చౌదరి, ఫిరోయిజమ్ జాటిన్ చెరో వికెట్ దక్కించుకున్నారు.



**దూసుకువచ్చిన నయా బుల్లెట్.. డానిష్ మలేవర్**

దేశీ క్రికెట్లో ఛతేశ్వర్ పుజారా పరుగుల వరద పారించాడు. ఫస్ట్క్లాస్ క్రికెట్లో ఈ సౌరాష్ట్ర బ్యాటర్ రికార్డు స్థాయిలో 66 శతకాల సాయంతో 21,301 పరుగులు సాధించాడు. ఇటీవలే పుజారా అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి వైదొలిగాడు.అయితే, ప్రస్తుతం చాలా మంది యువ క్రికెటర్లు ఫస్ట్క్లాస్ క్రికెట్లో తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారు. కానీ.. అందరికీ టీమిండియా తలుపులు తట్టే అవకాశం రాకపోవచ్చు. కానీ విదర్భకు చెందిన డానిష్ మలేవర్ మాత్రం ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాడు.

# ఒకే ఒక్క బంతికి 15 పరుగులు, మరోసారి 22 పరుగులు





సాధారణంగా క్రికెట్ లో ఎప్పుడు ఏ ఆటగాడు విజృంభిస్తాడో ఊహించడం ఇప్పుడు కష్టంగా మారింది. ముఖ్యంగా ఎప్పుడూ ఏ బ్యాట్స్ మెన్ రెచ్చి పోతున్నాడో తెలియడం లేదు. ఈ మధ్య కాలంలో కేవలం ఒకే ఒక్క ఒక్క బంతికి 13, 15, 22 పరుగులు కూడా చేశారు. అలా చేయడానికి బౌలర్లు కూడా ఒక కారణం అనే చెప్పవచ్చు. ఈ మధ్య కాలంలో నోబాల్స్, వైడ్, నోబాల్స్ వేయడంతో ఒక్క బంతికే ఎక్స్ ట్రా పరుగుతు తెగ వచ్చేస్తున్నాయి. సెయింట్ లూసియా కింగ్స్ వర్సెస్ గయానా అమెజాన్ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఇదిలా ఉంటే.. అంతకంటే ముందు 2024 లో థామస్ ఒక్క బంతికే 15 పరుగులు సమర్పించుకున్నాడు. ప్రస్తుతం కరేబియన్ ప్రీమియర్ లీగ్ లో సెయింట్ లూసియా టీమ్ బౌలర్ థామస్ నోబాల్స్ వేయడంతో గయానా అమెజాన్ వారియర్స్ బ్యాటర్ షెఫర్డ్ సిక్స్ లుగా మలిచాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కి ప్రాతినిధ్యం వహించాడు. ఐపీఎల్ 2025లో ఆర్సీబీ తొలి టైటిల్ ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఎస్ ఎల్ కె కి ప్రాతినిధ్యం వహిస్తున్న ఒషానే థామస్ ఇన్నింగ్స్ 15వ ఓవర్ లో తన లయను పూర్తిగా కోల్పోయాడు. క్రికెట్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఓవర్లలో ఒక్క బంతిని డెలివరీ చేయడానికి ఏకంగా 22 పరుగులు సమర్పించుకున్నాడు. వెస్టిండీస్ ఆల్ రౌండర్ షెఫర్డ్ కరేబియన్ ప్రీమియర్ లీగ్ లో అద్భుతమైన ప్రదర్శన చేసాడు. గయానా అమెజాన్ వారియర్స్ జట్టు తరపున సత్తా చాటాడు. సెయింట్ లూసియా జట్టుతో జరిగిన మ్యాచ్ లో ఈ భారీ హిట్టర్ ఒక్క బంతికే 22 పరుగులు చేయడం విశేషం. వాస్తవానికి 15వ ఓవర్ లో థామస్ వేసిన మూడో బంతి నోబాల్ అయింది. ఈ బంతికి షెఫర్డ్ పరుగులు చేయలేదు. ఆ తరువాత ఫ్రీ హిట్ వైడ్ గా వెళ్లింది. తరువాత వేసిన ఫ్రీ హిట్ ను కూడా భారీ సిక్స్ గా మలిచాడు. దరిద్రం ఏంటంటే..? అది కూడా నో బాలే కావడం గమనార్హం.

**చరిత్రలో నిలిచిన థామస్–షెఫర్డ్ :** ఇక ఆ తరువాత బంతిని కూడా బౌండరీ బయటికి తరలించాడు. కానీ అక్కడ దురదృష్టం మరోసారి బౌలర్ ని వెంటాడింది. అది కూడా నోబాల్ కావడంతో మూడో ఫ్రీ హిట్ ను షెఫర్డ్ ఉపయోగించుకొని సునాయసంగా సిక్స్ కొట్టాడు. దీంతో ఒక్క లీగల్ డెలివరీకి మొత్తం 22 పరుగులు వచ్చాయి. ఇక ఆ ఓవర్ ముగిసే సమయానికి థామస్ 33 పరుగులను సమర్పించుకున్నాడు. ఇఫ్తికర్ అహ్మద్ చివరి బంతికి సిక్సర్ కూడా కొట్టాడు. టీ–20 చరిత్రలో ఒకే డెలివరీలో 20కి పైగా పరుగులు ఇచ్చిన బౌలర్ గా థామస్.. ఒక లీగల్ బాల్ లో మూడు సిక్సర్లు కొట్టిన తొలి బ్యాటర్ గా షెఫర్డ్ రికార్డుల్లోకి ఎక్కాడు. ఈ మ్యాచ్ లో షెఫర్డ్ 34 బంతుల్లో 73 పరుగులు చేయడంతో గయానా అమెజాన్ వారియర్స్ 202 పరుగులు చేసింది. అనంతరం 203 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన లూసియా కింగ్స్ జట్టు 18.5 ఓవర్లలోనే ఛేదించింది. అఖీమ్ అగస్టీ 35 బంతుల్లో 75 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కించుకున్నాడు. థామస్ వేసిన బంతి చరిత్రలో మిగిలిపోయేలా చేసింది.

# నేను ఎందుకు రిటైర్ కావాలి.. మీరు ఎవరు చెప్పడానికి?

**రిటైర్మెంట్ ప్రచారంపై ఘాటుగా స్పందించిన మహ్మద్ షమీ**



టెస్టు క్రికెట్కు ఇప్పటికే ముగ్గురు సీనియర్ క్రికెటర్లు గుడ్ బై చెప్పేశారు. ఆ తర్వాత లిస్టో మహ్మద్ షమీ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. రెండేళ్ల క్రితం చివరి టెస్టు మ్యాచ్ ఆడిన షమీ.. అప్పటి నుంచి తుది జట్టులో స్థానం దక్కించుకోలేకపోయాడు. ఈ ఏడాది న్యూజిలాండ్తో వన్డే, ఇంగ్లాండ్పై టీ20 మ్యాచ్ ఆడిన షమీ.. గాయాలతో ఇబ్బంది పడుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 టోర్నీలో ఆడటమే తన లక్ష్యం అని పేర్కొన్నాడ. ఈ క్రమంలో తన రిటైర్మెంట్పై వస్తోన్న వార్తలను కొట్టిపడేశాడు. నా రిటైర్మెంట్ ఎవరి చేతుల్లోనూ లేదన్నారు.. ఆటపై విసుగు వచ్చేవరకూ ఆడుతానని షమీ క్లారిటీ ఇచ్చారు.అయితే, ఎవరికైనా సమస్య ఉంటే.. నేను రిటైర్మెంట్ తీసుకుంటే వారి జీవితాలు బాగుపడతాయని నాతోటి చెప్పండి.. అప్పుడు ఆలోచిద్దాం అని మహ్మద్ షమీ ప్రశ్నించారు. ఇక, ఇప్పట్లో నేను ఆటకు వీడ్కోలు పలకాలని కోరుకొనేంతగా ఎవరికైనా ఇబ్బంది ఉందా.. ఆట ఆడాలని ఇంట్రెస్ట్ పోతుందో.. అప్పుడు వదిలేస్తానన్నారు. అంతేకానీ, మీరు నిర్ణయం తీసుకోవద్దు అని చురకలు అంటించాడు. నన్ను ఒకవేళ అంతర్జాతీయ క్రికెట్కు సెలక్ట్ చేయకపోతే.. దేశవాళీలో ఆడతా.. ఎక్కడైనా ఆడేందుకు రెడీగా ఉన్నాను.. మీకు బోర్ కొట్టినప్పుడల్లా నా రిటైర్మెంట్ గురించి ఆలోచించండి అని షమీ కామెంట్స్ చేశాడు.ఇక, గత రెండు నెలల్లో నా ఫిట్నెస్ చాలా మెరుగుపర్చుకున్నాను.. నా నైపుణ్యాలకూ మరింత పదును పెట్టా.. బరువును కూడా అదుపులోకి తెచ్చుకున్నాను అని షమీ తెలిపారు. సుదీర్ఘంగా బౌలింగ్ వేయడం పైనే ప్రధానంగా దృష్టి పెట్టాను.. ఒక్కసారి రిథమ్ను అందుకొంటే చాలు.. బ్యాటింగ్, ఫీల్డింగ్ విషయంలోనూ కఠినంగా ప్రాక్టీస్ చేస్తున్నాను అని వెల్లడించారు.

# ఏపీ క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం తీపికబురు

- రూ.4.9 కోట్ల క్రీడా ప్రోత్సాహకాలు విడుదల
- 43 మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి
- సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన శాప్ ఛైర్మన్ రవినాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి గత వైసీపీ ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 4.9కోట్ల క్రీడా ప్రోత్సాహకాలను కూటమి ప్రభుత్వం విడుదల చేసి ఏపీలోని క్రీడాకారులకు తీపికబురు చెప్పిందని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా రూ.4కోట్ల 9లక్షల 2వేలు బకాయిలను విడుదల చేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. దీనివల్ల ఏపీలో 43మంది అంతర్జాతీయ క్రీడాకారులకు లబ్ధి చేకూరిందని, తద్వారా వారు క్రీడల్లో మరింత రాణిచ్చేందుకు ఈ ప్రోత్సాహకాలు ఉపయోగపడతాయని వివరించారు. క్రీడలు, క్రీడాకారుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడాకారులందరూ సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాప్రోత్సాహకాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డికి క్రీడాకారుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లబ్ధి పొందిన క్రీడాకారులు.కిదాంబి శ్రీకాంత్, సాత్విక్ సాయిరాజ్, ధీరజ్ బొమ్మదేవర, షేక్ జాఫ్రిన్, షేక్ సాథియా ఆల్మాస్, ఎ.అజయ్ కుమార్ రెడ్డి, డి.గ్రీష్మ, ఎం.సాహితి వర్షిని, ఏ శివనాగిరెడ్డి, రాయుడు అరుణ్ కుమార్, ఎ.సాయిసంహితి, కె.మోహన్ కిరణ్ కుమార్, కె.నారాయణ, కె.సంధ్య, ఎమ్.సత్యవతి, వి.రావణి, డి.వెంకటేశ్వర్, రియాజ్ సాబూ, గంపా ఆదిత్య వరుణ్, వి.మౌనిక, నాగ జ్ఞానదివ్య, మొదలగు వారు ఉన్నారు.

suryachitramagazine@gmail.com

విజయవాడ
శుక్రవారం
29 ఆగస్ట్ 2025



# సూర్య సినిమా

## విజయ్ మిల్టన్ రాజ్ తరుణ్ టైటిల్ లాంచ్



రాజ్ తరుణ్ విజయ్ మిల్టన్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ సినిమా టైటిల్ రేపు విడుదల కానుంది . తమిళ సినీ తారలు మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, విజయ్ ఆంటోని, ఆర్యతో పాటు తెలుగు యంగ్ హీరో మాస్ క దాస్ విశ్వక్ సేన్ చేతుల మీదుగా ఈ చిత్రం టైటిల్ విడుదల కానుంది. ఈ టైటిల్ లాంచ్ వినాయక చవితి సందర్భంగా రేపు ఉదయం 11:11 గంటలకు జరగనుంది. విజయ్ మిల్టన్ దర్శకత్వంలో, రాజ్ తరుణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సీనియర్ నటి అభిరామి కీలక పాత్రలో నటిస్తున్నారని సమాచారం. ప్రొడక్షన్ నెం. 5గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకులను అలరించనుంది.

ఇప్పటికే ఈ కాంబినేషన్‌పై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇంకా టైటిల్ అనౌన్స్‌మెంట్‌పై కూడా ప్రేక్షకులు, సినీ వర్గాలు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

## ‘ద్రౌపతి -2’ ఫస్ట్ లుక్



నేతాజీ ప్రొడక్షన్స్ తరపున చోళ చక్రవర్తి, జి.ఎం.ఫిల్మ్ కార్పొరేషన్ సంయుక్తంగా రూపొందిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం ‘ద్రౌపతి -2’. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇది వరకు పళయ వన్నారపేట్టై, ద్రౌపతి, రుద్ర తాండవం, బకాసురన్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన మోహన్.జి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో సినిమా రూపొందుతోంది. ఈ చిత్రంలో రిచర్డ్ రిషి, రక్షణ ఇందుసుదన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. నట్టి నటరాజ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇంకా వై.జి.మహేంద్రన్, నాడోడిగల్ భరణి, శరవణ సుబ్బయ్య, వేల్ రామమూర్తి, సిరాజ్ జానీ, దినేష్ లాంబా, గణేష్ గౌరంగ్, దివి, దేవయాని శర్మ, అరుణోదయన్ తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మోహన్.జి, పద్మ చంద్రశేఖర్ డైలాగ్స్ రాస్తున్న ఈ చిత్రానికి జిబ్రాన్ మ్యూజిక్, ఫిలిప్ ఆర్.సుందర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ధనికా టోని కొరియోగ్రఫీ, యాక్షన్ సంతోష్, ఎడిటర్‌గా దేవరాజ్, ఆర్ట్ డైరెక్టర్‌గా కమలనాథన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇది 14వ శతాబ్దానికి చెందిన కథాంశంతో తెరకెక్కుతోంది. ఆ సమయంలోనే మొఘల్ చక్రవర్తులు తమిళనాడులోకి ప్రవేశించారు. రక్తంతో రాసిన చరిత్రాక ఘటనల ఆధారంగా సినిమా రూపొందుతోంది. దక్షిణ భారతదేశానికి చెందిన హొయసాల చక్రవర్తి మూడవ వీర వల్లలార్, సేంధమంగలాన్ని పాలించిన కడవరాయుల రాజులు, వీరత్వం, త్యాగం, రక్తంతో రాసిన చరిత్రకు నిదర్శనంగా నిలిచారు. ఈ సినిమా షూటింగ్‌లో 75శాతాన్ని ముంబైలో చేస్తున్నారు. మిగిలిన షూటింగ్‌ను సెంజి, తిరువణ్ణామలై, కేరళలలో చిత్రీకరించనున్నారు. ఈ చారిత్రక కథనం 2020లో విడుదలైన ద్రౌపతి సినిమా కథతో ఎలా అనుసంధానమవుతుందో అనే విషయం ప్రధానాంశంగా నిలుస్తోంది. ఇదే అనుసంధానం ద్వారా ఈ చిత్రం ద్రౌపతి సిరీస్‌లో రెండవ భాగంగా రూపొందుతోంది. ఈ సినిమాను ఈ ఏడాది చివరలో భారీ ఎత్తున విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నారు.

## “గప్ చుప్ గణేశా” ఫస్ట్ లుక్ ట్రైలర్

కేఎస్ ఫిలిం వర్క్స్ బ్యానర్ పై సూరి ఎస్ దర్శకత్వంలో కేఎస్ హేమ్రాజ్ నిర్మాతగా రోహన్, రిదా జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం “గప్ చుప్ గణేశా”. ఈ చిత్రానికి శ్రీ తరుణ్ సంగీతాన్ని అందించగా అంగత్ కుమార్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశారు. అంతేకాక ఈ చిత్రంలో అంబటి శ్రీనివాస్, గడ్డం




నవీన్, అశోక్ వర్ధన్, సోనాలి పాణిగ్రహి, కిషోర్ మారిశెట్టి తదితరులు కీలకపాత్రలో పోషించారు. వినాయక చవితి సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ గారు ఈ చిత్ర ఫస్ట్ లుక్ ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... “ఈ చిత్ర టైటిల్ గప్ చుప్ గణేశా చాలా బాగుంది. ప్రేక్షకులకు చాలా క్యాచీ టైటిల్ ను చిత్ర బృందం అందించారు. వినాయక చవితి పండుగ సందర్భంగా నా చేత ఫస్ట్ లుక్, ట్రైలర్ లాంచ్ చేయించిన ఈ చిత్ర బృందానికి ఆల్ ద బెస్ట్ తెలుపు తున్నాను. గతంలో కూడా కేఎస్ ఫిలిం వర్క్స్ బ్యానర్పై రిచ్చిగాడి పెళ్లి అనే చిత్రం హేమ్రాజ్ దర్శకత్వంలో విడుదలై మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు హేమ్రాజ్ ఈ చిత్రానికి నిర్మాతక వ్యవహరిస్తున్నారు. ఇటు వంటి చిన్న సినిమాలు మంచి విజయం సాధించాలని కోరుకుంటూ మరొకసారి ఈ చిత్ర బృందానికి ఆల్ ద బెస్ట్ తెలుపుతున్నాను” అన్నారు. చిత్ర నిర్మాత హేమ్రాజ్ మాట్లాడుతూ... “మా చిత్ర ఫస్ట్ లుక్, ట్రైలర్ లాంచ్ చేసిన ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఆయన ఎంతో బిజీగా ఉన్న మా కోసం ఆయన సమయాన్ని కేటాయించి మా చిత్రాన్ని సపోర్ట్ చేస్తూ ముందుకు వచ్చినందుకు థాంక్స్” అన్నారు.

## “లిటిల్ హార్ట్స్” నుంచి లిరికల్ సాంగ్

“90S మిడిల్ క్లాస్ బయోపిక్” ఫేమ్ మౌళి తనుజ్, “అంబాజీపేట మ్యారేజి బ్యాండు” మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ “లిటిల్ హార్ట్స్”. ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. “90S మిడిల్ క్లాస్ బయోపిక్” ఫేమ్ డైరెక్టర్ ఆదిత్య హాసన్ “లిటిల్ హార్ట్స్” మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాను నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ గా రిలీజ్ చేస్తున్నారు. “లిటిల్ హార్ట్స్” సినిమా సెప్టెంబర్ 5న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమా నుంచి ‘చదువూ లేదు’ లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. ఈ పాటను క్యాచీ ట్యూన్ తో సింజిత్ యెర్రమల్లి కంపోజ్ చేశారు. స్వరూప్ గోలి లిరిక్స్ అందించగా, ‘మల్లీశ్వరివే..’ సాంగ్ ఫేమ్ జెస్సీ గిఫ్ట్ పాడారు. ‘చదువూ లేదు’ పాట ఎలా ఉందో చూస్తే - ‘చదువూ లేదు సంధ్యా లేదు, అయినా సూడు సిగ్గే రాదు, పైకే లెవెలూ చూశావ బ్రదరూ, లేదే ఫియరూ, ఏంటీ తీరు, ఎంపీసీ రాదంటా, బైపీసీ భయమంటా, చాతేమీ కాదంటా అయ్యో శుంఠా..’ అంటూ సాగుతుందీ పాట. సగటు మేడిన్ తెలుగు స్టూడెంట్ ఎలా ఉంటాడో ఈ పాటలో చూపించారు.



ఇటీవలే రిలీజ్ చేసిన ఈ సినిమా టీజర్ కు హ్యూజ్ రెస్పాన్స్ వస్తోంది. థియేటర్స్ లోనూ ఇదే ఆదరణ దక్కుతుందని “లిటిల్ హార్ట్స్” టీమ్ నమ్మకంతో ఉంది.

# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ‘ఓజీ’ రెండవ గీతం



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం ‘ఓజీ’. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య, కళ్యాణ్ దాసరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఓజాస్ గంభీర అనే శక్తివంతమైన పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. సంగీత సంచలనం ఎస్. తమన్ సంగీతం అందిస్తున్న ‘ఓజీ’ చిత్రం నుంచి ఇటీవల విడుదలైన మొదటి గీతం ‘ఫైర్ స్టార్మ్’కి విశేష స్పందన లభించింది. సంగీత తుఫాను లాంటి ఈ పాట అభిమానుల రోమాలు నిక్కబొడుచుకునేలా చేసింది. తాజాగా ‘ఓజీ’ నుంచి రెండవ గీతం ‘సువ్వి సువ్వి’ విడుదలైంది. ‘ఫైర్ స్టార్మ్’కి పూర్తి భిన్నంగా హృదయాలను హత్తుకునేలా ‘సువ్వి సువ్వి’ గీతం సాగింది. విడుదలైన క్షణాల్లోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రోతల మనసులను గెలుచుకుంటోంది. తమన్ అద్భుతమైన సంగీత ప్రయాణంలో గొప్ప పాటలలో ఒకటిగా ప్రశంసలు అందుకుంటోంది. ‘సువ్వి సువ్వి’ అనే ఈ ప్రేమ గీతాన్ని తమన్ ఎంత అందంగా స్వరపరిచారో.. గాయని శృతి రంజని అంతే మధురంగా ఆలపించారు. ఇక కళ్యాణ్ చక్రవర్తి త్రిపురనేని సాహిత్యం ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొని వచ్చింది. తక్షణమే శ్రోతల హృదయాలను దోచేలా ఉన్న ఈ పాట ఒక ఆత్మీయమైన లోతును కలిగి ఉంది. ప్రేమ పాటలను స్వరపరచడంలో దిట్టగా తమన్ ఎందుకు రాజ్యమేలుతున్నారో ఈ గీతం మరోసారి రుజువు చేసింది. ‘సువ్వి సువ్వి’ పాటలో పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుళ్ మోహన్ జంట చూడ ముచ్చటగా ఉంది. ఈ జోడీ తెరపై సరికొత్తగా కనిపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ గంభీరాన్ని సమతుల్యం చేసేలా కన్మణిగా ప్రియాంక మోహన్ కనిపిస్తున్న తీరు ఆకట్టుకుంటోంది. ‘ఓజీ’ చిత్రానికి ప్రధాన ఆకర్షణలలో ఒకటిగా పవన్, ప్రియాంక జోడి నిలుస్తోంది. ఈ జంటను వెండితెరపై ఎప్పుడెప్పుడు చూస్తామా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ‘ఓజీ’ చిత్రంలో ఇమ్రాన్ హాష్మి, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఎస్వీ కృష్ణారెడ్డి 43వ సినిమా “వేదవ్యాస్” ప్రారంభం



తెలుగు చిత్ర పరిశ్రమలో హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్స్‌తో ఎన్నో ఘన విజయాలను అందించిన దిగ్దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి 43వ సినిమా “వేదవ్యాస్” హైదరాబాద్ అన్నపూర్ణ స్టూడియోస్‌లో ప్రముఖ నిర్మాత దిల్ రాజు, బ్లాక్ బస్టర్ డైరెక్టర్స్ వీవీ వినాయక్, అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని కె.అచ్చిరెడ్డి సమర్పణలో సాయిప్రగతి ఫిలింస్ బ్యానర్ పై ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ నేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో సౌత్ కొరియా నటి జున్ హ్యున్ జీ హీరోయిన్ గా పరిచయం చేస్తున్నారు ఎస్వీ కృష్ణారెడ్డి. చిత్ర ప్రారంభోత్సవం సందర్భంగా హీరోయిన్ జున్ హ్యున్ జీని ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు” హలో ... కంగ్రాట్యులేషన్స్ అండ్ వెల్కమ్ టు టాలీవుడ్” అంటూ బొకే అందించగా ఆమె “థాంక్యూ సర్ “ అనటాన్ని ముహూర్తపు షాటుగా చిత్రీకరించారు. కాగా ఈ ముహూర్తపు షాట్ కు దర్శకుడు వీవీ వినాయక్ క్లాప్ ఇవ్వగా మరో ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వం వహించగా ప్రముఖ నిర్మాత జెమినీ కిరణ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.. ఆద్యంతం వినూత్నంగా జరిగిన ఈ ప్రారంభోత్సవంలో ప్రముఖ నటులు మురళీ మోహన్, అలీ, జుబేదా అలీ, సాయికుమార్, కెమెరామెన్ శరత్ ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మ కడలి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ - ఎస్వీ కృష్ణారెడ్డి గారు, అచ్చిరెడ్డి గారి గురించి మనందరికీ తెలిసిందే. వారి సినిమాలు చూస్తూ పెరిగాం. ఆయన సినిమాలోని పాటలకు డ్యాన్సులు చేశాం. మేము ఇండస్ట్రీలోకి వచ్చి జర్నీ చేస్తున్నాం. కృష్ణారెడ్డి గారు తన 43వ సినిమా చేస్తుండటం, ఆ సినిమా ప్రారంభోత్సవానికి నేను గెస్ట్‌గా రావడం సంతోషంగా ఉంది. మీ “వేదవ్యాస్” సినిమా ఘన విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ చిత్రంతో సౌత్ కొరియా నుంచి టాలీవుడ్‌కు పరిచయం అవుతున్న హీరోయిన్ జున్ హ్యున్ జీకి కూడా ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు.

## ‘గాడ్స్ అండ్ సోల్జర్’ టైటిల్ టీజర్

‘గోలీసోడా’, గోలీసోడా-2 చిత్రాల దర్శకుడు,ప్రముఖ కెమెరామెన్ విజయ్ మిల్టన్ దర్శకత్వంలో గోలీసోడా ఫ్రాంచైజీ లో భాగంగా గోలీసోడాలోని స్పిరిట్‌ను.. ఆ లెగసీని కంటిన్యూ చేస్తూ ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో ద్వి భాషా చిత్రగా తెరకెక్కుతోన్న ఈ సినిమాలో రాజ్ తరుణ్ కథానాయకుడు. ఆయన చిత్రంతో తమిళంలోకి



ఎంట్రీ ఇస్తున్నారు. సునీల్, వేదన్, భారత్, అమ్ము అభిరామి, కిషోర్, జెఫ్రీరి, భరత్ శ్రీని, పాల డబ్బా, విజిత తదితరులు ఈ చిత్రంలో ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. రఫ్ నోట్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మాణంలో జరుపుకుంటోన్న ఈ చిత్రానికి వినాయక చవితి పర్వదినాన ‘గాడ్స్ అండ్ సోల్జర్’గా టైటిల్‌ని ఫిక్స్ చేసి ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్.. ప్రముఖ తమిళ కథానాయకులు విజయ్ సేతు పతి, విజయ్ ఆంటోని, ఆర్యలతో పాటు మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ తమ ఎక్స్ అకౌంట్ వేదికగా టైటిల్‌ను ట్విట్ చేసి శుభాకాంక్షలు అందజేశారు. దర్శకుడు విజయ్ మిల్టన్ మాట్లాడుతూ ‘‘ గోలీసోడాలోని రఫ్‌నెస్‌ను, న్యూ చాప్టర్‌లో ఈ సినిమాలో ఆడియన్స్ చూడబోతున్నారు. ఈ టైటిల్ టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ టీజర్‌తో మా సినిమాపై ఆడియన్స్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ పెరిగాయి. తప్పకుండా మా చిత్రం తెలుగు, తమిళ భాషల్లో అందరి అంచనాలను అందుకుంటుంది. ఈ సందర్భంగా మా టైటిల్ టీజర్‌ను తమ సోషల్ మీడియాలో షేర్ చేసి మమ్ములను సపోర్ట్ చేసిన అందరికి ధన్యవాదాలు’ అన్నారు.

## ‘కొత్త లోక 1: చంద్ర’ ట్రైలర్ విడుదల



భారతీయ సినిమాలో సూపర్ హీరో తరహా చిత్రాలు రావడమే తక్కువే. అలాంటిది భారతదేశపు మొట్టమొదటి మహిళా సూపర్ హీరో చిత్రంగా ‘కొత్త లోక 1: చంద్ర’ ప్రేక్షకుల ముందుకు వస్తోంది. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర తెలుగు ట్రైలర్ తాజాగా విడుదలైంది. విడుదలైన తక్షణమే సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రముఖ కథానాయకుడు దుల్కర్ సల్మాన్‌కి చెందిన వేఫేరర్ ఫిలిమ్స్ నిర్మాణ సంస్థ నిర్మించిన ‘కొత్త లోక 1: చంద్ర’ చిత్రానికి డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. భారతదేశపు మార్గదర్శక సూపర్ హీరోయిన్ చంద్రగా కళ్యాణి ప్రియదర్శన్ నటించిన ఈ చిత్రం భారతీయ సంస్కృతి, జానపదాలు మరియు పురాణాలలో పాతుకుపోయిన ఒక సాహసోపేతమైన కొత్త సినిమాటిక్ యూనివర్స్ యొక్క ప్రారంభాన్ని సూచిస్తుంది. పురాణాలను ఆధునిక యాక్షన్‌తో మిళితం చేసిన దృశ్యకావ్యంలా ఈ చిత్ర ట్రైలర్ ఉంది. ఉత్కంఠ భరితమైన యుద్ధభూమి దృశ్యాలతో ట్రైలర్ ప్రారంభమైన తీరు ఆకట్టుకుంది. మునుపెన్నడూ చూడని సరికొత్త అవతారంలో కళ్యాణి ప్రియదర్శన్ శక్తివంతంగా కనిపిస్తున్నారు. ఆమెతో పాటు, సన్నీగా నస్లెన్ కె. గఫూర్ మెప్పించారు. డొమినిక్ అరుణ్ రచయితగా వ్యవహరించిన ఈ చిత్రానికి శాంతి బాలచంద్రన్ అదనపు స్క్రీన్ ప్లే అందించారు. ట్రైలర్ లో అంతర్జాతీయ స్టంట్ నిపుణుడు యానిక్ బెన్ కొరియోగ్రఫీ, జేక్స్ బెజోయ్ సంగీతం, నిమిష్ రవి ఛాయాగ్రహణం ప్రధాన బలంగా నిలిచాయి. వెండితెరపై ఓ గొప్ప దృశ్యకావ్యాన్ని చూడబోతున్నామనే నమ్మకాన్ని ట్రైలర్ కలిగించింది.

## ‘మామన్’... స్ట్రీమింగ్



భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ అయిన జీ5 2025లో మరో సూపర్‌హిట్ ప్రీమియర్‌తో ఆడియెన్స్‌ని ఎప్పటికప్పుడు అలరిస్తూనే ఉంది. తాజాగా మరో విజయవంతమైన చిత్రం ‘మామన్’ను ప్రేక్షకులకు అందిస్తోంది. ఆగస్ట్ 8న తమిళంలో జీ5 ప్రేక్షకులకు అందిస్తోంది. ఇప్పుడీ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో ఆగస్ట్ 27 నుంచి జీ5లో స్ట్రీమింగ్ కానుంది. భావోద్వేగాలు కలగలిసిన కుటుంబ కథా చిత్రంగా ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఇప్పుడు జీ5లో స్ట్రీమింగ్ కానుండటంతో మరింత మంది ప్రేక్షకులకు రీచ్ అవుతుంది. ఇన్‌బా(సూరి) చెల్లెలు గిరిజ (శ్వాసిక)కకు పెళ్లై పదేళ్లైనా పిల్లలు పుట్టారు. గిరిజ మొక్కని దేవుడు లేడు. చివరకు ఆమె ఓ బాబుకి జన్మనిస్తుంది. లేక లేక పుట్టిన మేనల్లుడు నిలన్ (ప్రగీత్ శివన్) అంటే ఇన్‌బాకు అమితమైన ప్రేమ. తనను ప్రేమగా లడ్డు అని పిలుచుకుంటుంటాడు. ఇన్‌బా, రేఖను పెళ్లి చేసుకుంటాడు. లడ్డుకి మామ అంటే ఉండే ప్రేమతో అతనితోనే ఉంటాడు. ఇది రేఖకు నచ్చదు. దీంతో ఆమె ఎలాంటి నిర్ణయం తీసుకుంది. చివరకు లడ్డు వల్ల ఇన్‌బా, రేఖ విడిపోతారా? ఇన్‌బాపై నిలన్‌కు ఉన్న ప్రేమను రేఖ అర్థం చేసుకుంటుందా? అనే విషయాలను తెలుసుకోవాలంటే మాత్రం జీ5లో స్ట్రీమింగ్ అవుతోన్న ‘మామన్’ సినిమాను చూడాల్సిందే. జీ5 భారతదేశపు యంగస్ట్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్. మల్టీలింగ్వల్ స్టోరీటెల్లర్‌గా ప్రసిద్ధి పొందింది. మిలియన్ల కొద్దీ అభిమానులను సంపాదించుకుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044